
సాహితీ గత వారం పుస్తకాలపై విహంగం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 71 పేజీలు: 12 వెల: 8.00

సముద్ర తీరంలో 61 రోజులు చేపల వేట నిషేధం 2లో
ఐడియా ఇవ్వండి: రూ.25 కోట్లు పట్టుకెళ్లండి: నాసా 9లో

# సేవల్లో 100% నాణ్యత



## ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు

### వర్చువల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలుచేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా కీలకాదేశాలు జారీ చేసారు. ప్రతివారం నాలుగుశాఖల చొప్పున 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నా ఇంకా రెవెన్యూ, ఆర్థికంశాలు,రహదారులపైన వస్తున్న సమస్యలను గమనించాలన్నారు. ప్రతి పిర్యాదును నిశితంగా పరిశీలించాలన్నారు.రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని, ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి దేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల్లో భక్తులపట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని, స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవుని సేవలో పనిచేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని. వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రంహోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రంహోం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రంహోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వేచేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో >>2

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా



## ఇంటర్ ప్రథమ సంవత్సం 85% ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లాకు మొదటి స్థానం, 54% ఉత్తీర్ణతతో చిత్తూరుకు చివరి స్థానం

### ఇంటర్ ద్వితీయ సంవత్సరం 93%తో కృష్ణాజిల్లాకు ప్రథమ స్థానం, 73% ఉత్తీర్ణతతో ఆఖరి స్థానంలో అల్లూరి జిల్లా, మే 12న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు, ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. మార్చి ఒకటి నుంచి 19వ తేదీ వరకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 10,58,893 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 500,963 మంది, ఒకేషనల్ 44,581 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్ 4,71,021మంది, ఒకేషనల్ 44,581 మంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,535 పరీక్ష కేంద్రాలను ఇంటర్మీడియట్‌బోర్డు ఏర్పాటు చేసింది.ఇంటర్ తొలిఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. 82శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లాకు రెండో స్థానం, 81శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లాకు మూడోస్థానం, 54శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు ఆఖరిస్థానం దక్కాయి. ఇంటర్ రెండో ఏడాది ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 91 శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లాకు రెండోస్థానం, 89 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లాకు మూడోస్థానం, 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లాకు ఆఖరిస్థానంలో ఉన్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు.అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలి తాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉదయం 11 గంటలకు విడుదల చేసారు. వాట్సాప్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను ద్వారా తెలుసుకోవచ్చునని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. తొలిసారి వాట్సాప్ ద్వారా ఫలితాలు విద్యార్థులకు అందించే ఏర్పాట్లను ఇంటర్మీడియట్ బోర్డు చేసింది.ఇంటర్ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. లేదంటే వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్‌చేసి ఫలితాలు నిమిషాల్లోనే పీడీఎఫ్ రూపంలో ఫలితాలు వస్తున్నాయి.ఈ ఏడాది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 10,17,102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. గతంలో ఫలితాలను వెల్లడించేందుకు ప్రత్యేక కార్యక్రమం, హడావుడి చేయడం వల్ల కొన్నిసార్లు అనుకున్న సమయం కన్నా ఆలస్యంగా విడుదలైన సందర్భాలు >>2

# రూ.1510 కోట్ల జిఎస్టీ ఎగవేత

### ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ పి.ఆనంద్‌కుమార్

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో 2024-25లో రూ.1510 కోట్ల మేర సెంట్రల్ జీఎస్టీని ఎగవేసినట్లు గుర్తించామని గుంటూరు సెంట్రల్ జీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ పి.ఆనందకుమార్ తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన మీడియాకు విడుదల చేసింది.ఏపీలో సీజీఎస్టీని కట్టేవారు. 1.81 లక్షల మంది ఉండగా రాష్ట్ర జీఎస్టీ చెల్లింపుదారులు 2 లక్షల మందికిపైగా ఉన్నారని వివరించారు. నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కేంద్ర అంచనా ప్రకారం 30 శాతం మేర పన్ను ఎగవేతలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని అరికట్టేందుకు ఇన్వాయిస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలులోకి తెచ్చామన్నారు. సెంట్రల్ జీఎస్టీ ఆడిట్ ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికవరీ రూ.71కోట్లుకాగా 2024-25లో రూ.150 కోట్లకు పైగా వచ్చిందన్నారు. రెండు లక్షల యూనిట్లు ఉంటే , కేవలం 902 యూనిట్లలోనే ఆడిట్ జరిగిందని, ఇకపై ఏఐ ద్వారా యూనిట్లను గుర్తించి ఆడిట్ చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నా మన్నారు. గుంటూరు సీజీఎస్టీ ఆడిట్ కమి ష నరేట్ మా కార్యాలయం పేరు. >>2

# 3నెలల్లో నిర్ణయం తెలపాలి

## రాష్ట్రపతికి సుప్రీం ధర్మాసనం డెడ్‌లైన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి 3నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. బిల్లుల గడువును నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పునివ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదించకుండా నెలల తరబడి తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఏప్రిల్ 8న స్పష్టంచేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పులో కీలకమైన అంశాలను పొందుపరిచింది. 415 పేజీలున్న తీర్పు ప్రతిని శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆ తీర్పులో జస్టిస్ జేపీ పార్దివాలా, జస్టిస్ ఆర్‌జె మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక సూచనలు చేసింది. పరిశీలన కోసం గవర్నర్లు పంపిన బిల్లులపై 3 నెలల్లోపే రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఒక వేళ మూడు నెలల వ్యవధి దాటి ఏదైనా ఆలస్యం జరిగితే అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రాలకు తెలపాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. రాష్ట్రాలు సైతం గవర్నర్లు, రాష్ట్రపతికి సహకరించాలని, బిల్లులపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించింది.

రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా నిలిపి ఉంచితే వారి చర్యలపై న్యాయసమీక్షకు అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్లు తీసుకోవాల్సిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. మంత్రి మండలి సిఫార్సు లేకుండా బిల్లును గవర్నర్ ఆమోదించకుండా నిలిపేస్తే ఆ బిల్లును 3 నెలల్లోగా శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులకు ఆమోదం తెలపడానికి గవర్నర్లకు నిర్దిష్ట కాలపరిమితి లేదని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే స్పష్టమైన కాలపరిమితి లేదని రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడానికి కూడా వీలు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులకు, ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. సుప్రీం ఇచ్చిన ఈ తీర్పుపై నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న 10 చట్టాలను నోటిఫై చేసి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్‌ఎన్ రవికి పంపించింది. అయితే వాటిపై ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని ప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. అనంతరం ఇదే విషయంపై 2023లో సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలుచేసింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని సుప్రీంకు తమిళనాడు నివేదించింది. తిరిగి వచ్చిన బిల్లులను రెండోసారి ఆమోదించినా ఆయన తీరు మారలేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచనలన తీర్పు ఇచ్చింది.

**గవర్నర్ వద్దపెండింగ్ బిల్లులు చట్టాలుగా నోటిఫై..**
దేశ చరిత్రలో తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం 2లో

# బాధ్యతతో పనిచేస్తే పారిశుద్ధ్య సమస్యలుండవు

### మంత్రి పి.నారాయణ



**విజయవాడ.ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు,సిబ్బంది బాధ్యతగా వ్యవహరిస్తేనే పారిశుద్ధ్యలేమి అనే పరిస్థితి రాదని ఏపీ పురపాలక,పట్టణాభివృద్ధి శాఖమంత్రి పి.నారాయణ అన్నారు.నగరాలు,పట్టణాల్లో పారిశుద్ద సమస్యలుండ కూడదన్నారు.స్వచ్ఛమైన వాతావరణం ఉండాలన్నారు.ఏపీలోని మున్సిపల్ కమిషనర్లతో శనివారం మంత్రి పొంగూరు నారాయణ అనుహ్యంగా తెల్లవారుతుండగానే టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు. డ్రైయిన్లు పూడిక తీత వెంటనే ప్రారంభించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యతఉందని మంత్రి నారాయణ >>2



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్

# ప్రమాదం వల్లే ప్రవీణ్ మృతి

### మద్యం తాగి వాహనం నడిపాడు: ఐజి అశోక్ కుమార్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రముఖ క్రైస్తవ మత ప్రచారకుడు పగడాల ప్రవీణ్ కుమార్ బుల్లెట్ మోటారు సైకిల్ ప్రమాదం వలన మరణించారని ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ తెలిపారు. అధికంగా మద్యం సేవించి వేగంగా వాహనం నడపడంతో ప్రమాదం జరిగిందన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నర్సింహ కిషోర్ ఆధ్వర్యంలో ఐజీ అశోక్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ప్రవీణ్ కుమార్ మరణంపై దర్యాప్తు వివరించారు. గత నెల 25వ తేదీన రాజమహేంద్రవరం కొంతమూరు జాతీయ రహదారి పెట్రోల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది ప్రమాదం కాదు గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారని రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సంఘాలు ఆందోళన ధర్నాలు సోషల్ మీడియాలో కథనాలతో తీవ్ర సంచలనమైంది. ఇవి అన్నీ ఆధారం లేని ఆరోపణలు నమ్మవద్దు అని ప్రవీణ్ కుమార్ ప్రమాదంలో మృతి చెందారు అంటూ ఐజి చెప్పారు. ప్రమాదం జరుగు ముందు రోజు హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం బుల్లెట్ పై ప్రవీణ్ కుమార్ బయలుదేరారు.

మద్యం సేవించి ఉండడంతో కోదాడ దగ్గర ఆర్టీసీ బస్సు తప్పించబోయి ప్రమాదం జరగడంతో అంబులెన్స్ లో సిబ్బంది వచ్చినా చికిత్స చేయించుకోలేదన్నారు. ఇక్కడే మోటారు సైకిల్ హెడ్ లైన్ పగిలిపోయి కేవలం కుడివైపు ఉన్న సిగ్నల్ లైట్ మాత్రం పని చేస్తుందన్నారు. మళ్ళీ విజయవాడ సమీపంలో రామప్పాడు ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఎస్ఐ సుబ్బారావుకు అలసటగా కనపడడంతో రెస్ట్ తీసుకోమని చెప్పినా పట్టించుకోకుండా వెళ్లిపోయారని చెప్పారు. కోదడలో మద్యం దుకాణంలో బ్రాందీ >>2

# విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి 6 వరుసలుగా విస్తరణ

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ కార్యాచరణ ప్రారంభించింది.విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63కి.మీ మేర ప్రస్తుతమున్న నాలుగు వరుసల మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం వద్ద ఒంగోలు-కత్తిపూడి జాతీయ రహదారి రెండు వరుసలుతో ఉంది. ఇందులో మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కి.మీ నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మాచవరం రైస్‌మి ల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కి.మీ లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44కి.మీలతో పాటు 3.7 కి.మీ మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతుంది. ఒంగోలు-కత్తిపూడి హైవేలో 4కి.మీ మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది.జాతీయ రహదారులను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. హైవే నుంచి పోర్టు కనెక్టివిటీకి ఎన్‌హెచ్‌ఏఐ ప్రాధాన్యం >>2

## నప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ

# 'వనజీవి' ఇకలేరు



వనజీవి రామయ్య(ఫైల్)

### గుండెపోటుతో మృతి

### ప్రధాని మోడీ, సిఎంలు రేవంత్ రెడ్డి,చంద్రబాబు నాయుడు, మాజీ సిఎంలు జగన్, కెసిఆర్‌ల సంతాపం

### కోటికి పైగా మొక్కలు నాటి, దేశానికే ఆదర్శం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షకులు. మొక్కలు నాటటానికి మించి మరో ప్రత్యామ్నాయం ఈజగతిలో లేదని చాటి చెప్పిన ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి అనంత రామయ్య(85) అస్తమించారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుఝామున గుండె పోటుతో కన్నుమూశారు. తన కుటుంబ సభ్యులు హుటాహుటిన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా,అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.కోటికి పైగా మొక్కలు నాటి,జీవకోటికి ప్రాణ వాయువుగా నిలిచి తన ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని ఎంతోమంది ప్రకృతి ప్రేమికులకు ప్రేరణగా నిలిచిన రామయ్యకు 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ వనమిత్ర అవార్డుతో గౌవరవించింది. 'యూనివర్సల్ గ్లోబల్ పీస్' అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి 'వనసేవా' అవార్డును సైతం సొంతం చేసుకున్నారు పద్మశ్రీ వనజీవి రామయ్య.

**పద్మశ్రీ రామయ్య కుటుంబ నేపథ్యం:** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య జూలై 1వ తేదీ 1937లో లాలయ్య పుల్లమ్మ దంపతులకు జన్మించారు. అసలు పేరు దరిపల్లి రామయ్య కాగా మొక్కలు నాటడమే జీవిత ఆశయంగా మలుచుకుని కోట్ల మొక్కలు >>2



# రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్ తప్పడు ప్రచారం

### బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేశారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు.కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగంలో ఎక్కువసార్లు సవరణలు జరిగాయని చెప్పారు. ముస్లింల ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని స్వార్థంతో కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో (శనివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ రాజ్యాంగంలో 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్నారని చెప్పారు.ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మీడియాతో మాట్లాడారు. ఈనెల 14వతేదీన అంబేద్కర్ జయంతి >>2

13-4pg2exHMNWJQE.qxd:13-4pg2exHMNWJQE.qxd 13/04/25 12:26 AM Page 1





శనివారం ఛత్రపతి శివాజీ మహరాజ్‌కు నివాళి అర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే

## దుమ్ముతుపానుతో విమాన రాకపోకలకు ఆటంకం

### 15 విమానాలు దారిమళ్లించిన ఎయిర్‌పోర్టు అధికారులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది ప్రయాణీకులకు దీనివల్లఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. రాజధానిలోని కొన్ని ప్రాంతాల్లో దుమ్ముతుపానుతోపాటు ఒక మోస్తరు వర్షంకూడా కురిసింది. ముందురోజుసాయంత్రం అయితే బలమైన ఈదురుగాలులు వీచాయి. దీనికారణంగా కొన్నిచోట్ల చెట్లు కొమ్మలు విరిగిపడ్డాయి. ఈక్రమంలోనే బలమైన ఈదురుగాలులు వీచడంతో దాదాపు 15 కొమ్మలు విరిగిపడ్డాయి. ఈ క్రమంలోనే 15 విమానాలను దారిమళ్లించామని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఎయిరిండియా, ఇండిగో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు సూచనలు కూడా జారీచేసాయి. అయితే ప్రయాణీకులు మాత్రం సుమారు 12 గంటలుగా విమానాశ్రయంలోనే పడిగాపులు కాచారు. ముంబయికి వెళ్లేందుకు ఢిల్లీ ఎయిర్‌పోర్టుకువచ్చామని, ఉదయం 12 గంటలకు బుక్‌చేసుకన్న విమానం కాకుండా మరోటి ఎక్కాలని అధికారులు సూచించారని చెప్పారు. అదికాస్త ఎక్కిన తర్వాత అందులోనే నాలుగు గంటలపాటు కూర్చోబెట్టి తర్వాత దింపేశారన్నారు. ఇక పలువురుప్రయాణీకులు ఎక్స్‌వేదికగా ఆవేదనను వ్యక్తంచేసారు. అంతర్జాతీయ విమానాశ్రయం అయి ఉండి సరైన సమాచారం ఇవ్వక పోవడంపై ఒకప్రయాణీకుడు ఆగ్రహం వ్యక్తంచేసాడు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్: ముగ్గురు మావోయిస్టులు మృతి

### మృతుల్లో మట్వాడ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతి

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మట్వాడ ఎల్‌వోఎస్ కమాండర్ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతిచెందారు. మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 12 బోర్ రైఫిల్ యొక్క ముక్కలు, సింగిల్ షాట్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బీజాపూర్ జిల్లా ఎస్పీ డా.జితేందర్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ... ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు బీజాపూర్ డీఆర్‌జీ, దంతెవాడ ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కైంటర్‌లో అంబేలి పేలుడుసూత్రదారి పూనెం అనిల్ మృతిచెందాడని తెలిపారు. ఇతనిపై రూ.5 లక్షల రివార్డు ఉందన్నారు. 2025 సంవత్సరంలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటి వరకు జిల్లాలో 86 మంది హార్డ్‌కోర్ మావోయిస్టులు మృతిచెందారని, వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 173 మందిని అరెస్టు చేశామని, మరో 179 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపో యారన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటన ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.

## సొంతగడ్డపై పంజావిసిరిన సన్‌రైజర్స్

### ఆరుపరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి



**హైదరాబాద్,ఏప్రిల్ 12:** ఐపిఎల్ 2025లో వరుసగా నాలుగు మ్యాచ్‌లో ఓడి డీలాపడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పడిలేచిన కెరటంలా విజృంభించింది.శనివారంఉప్పల్ వేదికగాపంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘనవిజయం సాధించింది. పంజాబ్‌కింగ్స్ నిర్దేశించిన 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి ఔరా అనిపించింది. ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్‌శర్మ పెనువిధ్వంసం సృష్టించాడు. 40 బంతుల్లోనే సెంచరీచేసి జట్టు విజయానికి బాటలువేసాడు. భారీ సెంచరీతో జట్టుకు విజయం సమకూర్చాడు. టాస్ గెలిచిన పంజాబ్‌కింగ్స్ శ్రేయస్ అయ్యర్ ఫస్ట్ బ్యాటింగ్‌కు మొగ్గుచూపించాడు. ప్రియాన్ష్‌ఆర్య మరోసారి మెరుపుబ్యాటింగ్‌చేసాడు. 13 బంతుల్లో 36 పరుగులుచేసాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ అయ్యర్ 22 బంతుల్లోనే అర్ధసెంచరీచేసాడు. తర్వాత అదేజోరుకొనసాగించి 36 బంతుల్లో 82 పరుగులుచేసాడు.చివరిలో మార్కస్ స్టొయినిస్ 11 బంతుల్లో 34పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దీనితో పంజాబ్‌కింగ్స్ 245/6 స్కోరుతో ఆరెంజ్ ఆర్మీకి భారీ లక్ష్యం వచ్చింది. ఆ తర్వాత భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లుశుభారంభం అందించారు. కేవలం 74 బంతుల్లో 171 పరుగులుజోడించారు. ట్రావిస్ హెడ్ 37 బంతుల్లో 66 పరుగులుచేసి తొలివికెట్‌రూపంలో క్రీజును వీడాడు. అయితే గ్రౌండ్‌లోకి వచ్చినప్పటినుంచి ఎటాకింగ్‌గేమ్‌తో అదరగొట్టిన అభిషేక్‌శర్మ 19 బంతుల్లో అర్ధసెంచరీచేసాడు. 40 బంతుల్లోనే సెంచరీచేసాడు.ఓవరాల్‌గా 55 బంతుల్లో 14 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. చివరిలో హెన్రిచ్‌క్లాసెన్ 14 బంతుల్లో 21పరుగులుచేస్తే ఇషాన్‌కిషన్ ఆరు బంతుల్లో తొమ్మిదిపరుగులుచేసి లాంఛనంపూర్తిచేసారు. దీనితో మరో 9బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించింది. దీనితోఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక విజయవంతమైన ఛేదనను పూర్తిచేసింది. ఈ జాబితాలో పంజాబ్‌కింగ్స్‌అగ్రస్థానంలో ఉంది. గడచిన సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ మ్యాచ్‌లో పంజాబ్ 262 పరుగులుఛేజ్‌చేసింది. మూడోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఉంది.ఆ జట్టు పంజాబ్‌కింగ్స్‌పై ఓసారి కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై ఓసారి 224 పరుగులు ఛేదించింది.

## భారతీయులకు 85 వేల వీసాలు జారీచేసిన చైనా

### భారత స్నేహితులకు స్వాగతం అంటూ డ్రాగన్ రాయబారి పోస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** సరిహద్దులపరంగా రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నా దౌత్యపరంగా మాత్రం ఆదేశం భారత్‌నుంచి ఎక్కువమందినే ఆకర్షిస్తోంది. అదే చైనా ప్రభుత్వం తన వీసాల జారీని భారత్‌కు సడలింపులు ఇచ్చింది. విదేశీ పర్యటకులు అందులోనూ భారత్‌నుంచి వచ్చేవారికోసం మరిన్ని వీసాలుజారీచేసింది. ఇందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్ 9వరకూ 85 వేల వీసాలు జారీచేసింది. మనదేశంలోచైనా రాయబారి జుఫీహాంగ్ ఈ సమాచారం వెల్లడించారు. భారత్‌లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈఏడాది ఏప్రిల్ 9వరకూ భారతీయులకు 85 వేలకుపైగా వీసాలు జారీచేసాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం సురక్షిత, స్నేహపూర్వక స్ఫూర్తివం తమైన చైనాను అన్వేషించండి అని ఫీహాంగ్ ఎక్స్‌వేదికగా పోస్టుచేసారు. మార్చిలో కూడా ఒక పోస్టుపెట్టిన ఫీహాంగ్ 50 వేల వీసాలు ఇచ్చామన్నారు. వీసాధరలపై తగ్గింపును డ్రాగన్‌దేశం మరో ఏడాది పొడిగించింది. 2025డిసెంబరు 31వరకూ వీసాఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడిం చింది. సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2900, డబుల్ ఎంట్రీ వీసాలకు 4400 వసూలుచేస్తున్నారు. ఆరునెలలు గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8800 చెల్లించాలి. వాస్తవాధీన రేఖవెంబడి ఉన్న ఉద్రిక్తతలను తగ్గించుకనేందుకు చైనా ప్రాధాన్యతనిస్తోంది. 2020లో గస్తీనిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లవచ్చని ఇటీవల భారత ఆర్థికవృద్ధి ఆమోఘం అంటూ చైనా కాన్సులర్ జనరల్‌జువీ కొనియాడారు. హిందీచినీభాయ్‌భాయ్ అంటూ భారత్‌సాధించిన విజయాలుప్రస్తావించారు. అలాగే అమెరికా ప్రతీకార సుంకాల సమయంలో చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్‌భారత్‌కు స్నేహహస్తం చూపించారు. భారత్‌తోకలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగాపనిచేసే సమాజం నిర్మించాలని ఆశిస్తున్నట్లు ప్రకటించారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

>> ఉన్నాయి. అయితే ఈ సంవత్సరం ఎటువంటి హడావుడి లేకుండా సరిగ్గా చెప్పిన సమయానికి ఫలితాలను విడుదల చేశారు.వాట్సాప్‌లో 9552300009 నెంబర్‌కు హాయ్ అని సందేశం పంపిన తరువాత లిప్తకాలం పాటు వేచి చూసి, హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలు నమోదు చేయాలి.ఆ వెంటనే అభ్యర్థిఫలితాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొదటి సంవత్సరం విద్యార్థులకు 70, రెండో సంవత్సరం విద్యార్థులకు 83 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధ్వ ర్యంలోని సంస్థలలో మెరుగుదల ప్రత్యేకంగా కనిపించింది.ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో రెండో సంవత్సరం ఉత్తీర్ణత శాతం 69 గా నమోదు కాగా, ఇది గత 10 ఏళ్లలో అత్యధికం కావడం విశేషం. మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 47 గా ఉంది, ఇది గత పదేళ్లలో రెండవ అత్యధిక శాతం. ఈ విజయానికి విద్యార్థులు, జూనియర్ అధ్యాపకులు, విద్యా పురోగతికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కఠినమైన శ్రమే కారణమని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు.ఇంటర్మీడియట్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ తేదీలను బోర్డు ప్రకటించింది. ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు. అదే విధంగా ఫెయిలైన విద్యార్థుల కోసం థియరీ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలను వచ్చే నెల 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తామని ప్రకటించారు. సప్లిమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించారు. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆం దోళన పడకుండా సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## సేవల్లో 100% నాణ్యత

>> వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పని స్టేషన్ సెంటర్‌ల ఏర్పాటుకు ఉన్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసులపైనా సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం 200 రకాల సేవలు వాట్సాప్ ద్వారా అందుతున్నాయని అధికారులు వివరించారు. డ్రోన్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునే విధానంపైనా అధికారులు దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ విధుల్లో సిబ్బందిని తగ్గించి డ్రోన్ ద్వారా పర్యవేక్షించే పరిస్థితి రావాలన్నారు. అదే విధంగా పారిశుధ్య పనుల్లో కూడా డ్రోన్ వాడకాన్ని మెరుగుపరచాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో ఎఫెక్టివ్‌గా పనిచేసి మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నప్పుడు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం అన్నారు.ఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్‌లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్‌లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు. ఇవ్వాల ఇంటర్ ఫలితాలకు విద్యార్దులు వాట్సాప్‌ను వినియోగించుకున్నారు,.సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్ ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది కిపైగా అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంఅదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు ప్రజల నుంచి వచ్చే సమాధానాలను బేరీజు వేసుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు.నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని అత్యధిక శాతంమంది సమాధానం ఇచ్చారు.

## ప్రమాదం వల్లే ప్రవీణ్ మృతి

>> జిన్ విస్కీ కొనుగోలు చేసి రూ.916 చెల్లించాలన్నారు. మోటారు సైకిల్ కుడివైపు ఉన్న సిగ్నల్ లైట్ తో మాత్రం ప్రయాణం చేయడం జరుగుతుందని ఇది కొవ్వూరు టోల్ ప్లాజా సిసి కెమేరాలో రికార్డు జరిగిందన్నారు. ఇక్కడ నుండి సుమారు 20 నిమిషాల్లో ప్రమాదం జరిగి ప్రవీణ్ కుమార్ మరణించారని చెప్పారు. మద్యం సేవించి వేగంగా సుమారు గంటకు 70పైగా వేగంతో బుల్లెట్ మోటారు సైకిల్ నడపడంతో గోతిలో పడి మోటారు సైకిల్ అదుపు తప్పి క్రింద పడిపోయి రోడ్డుపై రాసుకుంటూ తల, మెఖానికి బలమైన గాయం తగలడంతో ఆయన మృతి చెందడం జరిగిందన్నారు. మృతదేహంకడుపులోను మూత్రపిండాలు, కాలేయం, గుండె, రక్తంలోను మద్యం సేవించిన నమో నాలు ఉన్నాయని వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ శరీరంపై రాపిడి గాయాలు తల, మెఖానికి తీవ్రమైన గాయాలు కారణం మరణించారని పోస్టుమార్టం రిపోర్టులో ఉందన్నారు. బుల్లెట్ మోటారు సైకిల్ నాలుగో గేరులో గంటకు సుమారు 70 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నట్టు మోటారు సైకిల్ ఇన్స్పెక్టర్ నివేదికలో ఉందన్నారు. ఇవి అన్నీ క్షేత్ర స్థాయిలో హైదరాబాద్ నుండి బాయలుదేరిన తర్వాత దర్యాప్తుప్రారంభించి ప్రమాదం జరిగినంత వరకు సిసి కెమేరాలు, పోస్టుమార్టం నివేదికలు, కొందరి వ్యక్తుల విచారణ అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని ప్రగడాల ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మారణించాడాని నిర్ధారించామన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని విచారణ చేయగా వారి దగ్గర ఆధారాలు లేవన్నారు. తప్పుడు ప్రచారం చేసినందు 11 మందిపై కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. ఒక వ్యక్తి విదేశాల్లో ఉన్నారన్నారు. ఎవరైనా సోషల్ మీడియాలో తప్పు ప్రచారం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేసు దర్యాప్తులో సమర్థవంతంగా పూర్తి చేసిన డిఎస్పీలు,సిఐలు సిబ్బంది అభినందించారు.

## రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

>> సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టామని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం అంబేద్కర్ లక్ష్యమని చెప్పారు. అదే ఆదర్శంగా బీజేపీ ప్రజల కోసం పని చేస్తోందని అన్నారు. 2014లో బీజేపీపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బీజేపీనేనని ఉద్ఘాటించారు. ఆయనను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసునని చెప్పారు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటులో అంబేద్కర్ చిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్‌గా , ఆయన నివాసాన్ని బీజేపీ అభివృద్ధి చేసిందని అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డీకే శివకుమార్ చెప్పడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న తాను ప్రధానిగా అయ్యానని మోదీ చెప్పారని గుర్తుచేశారు. ఈ అంశాలను ప్రజలకు వివరించేందుకు తమ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషయ పరిజ్ఞానం పెంచుకుని ప్రజలకు వివరించాలని దగ్గుబాటి పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, సోమువీర్రాజు, దయాకర్ రెడ్డి, గుడిసె దేవానంద్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీరంలో 61 రోజులు చేపల వేట నిషేధం

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సముద్ర తీర ప్రాంతంలో చేపల వేటను నిషేధిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మత్స్య వనరుల పరిరక్షణలో భాగంగా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు మొత్తం 61 రోజులపాటు సముద్ర తీరంలో చేపల వేటపై నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సాంప్రదాయ నాటు పడవలు మినహా మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని పేర్కొంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సముద్రంలో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకునే పరిస్థితుల రీత్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



శనివారం బైసాకి వేడుకల్లో పాల్గొన్న జమ్ము మహిళలు

## గవర్నర్ వద్దపెండింగ్ బిల్లులు చట్టాలుగా నోటిఫై..

### దేశ చరిత్రలో తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం

**చెన్నై,ఏప్రిల్, 12:** తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకున్నది. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేసింది. ఒక రాష్ట్రం ఇలా చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తమిళనాడు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.ఈనెల 11న ఆ రాష్ట్ర గెజిట్‌లో పది చట్టాలను అధికారికంగా నోటిఫై చేసింది. ఈ చట్టాలను గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. అయితే గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదం తెలుపకపోవడంతో ప్రత్యేక సమావేశంలో వాటిని తిరిగి ఆమోదించారు. ఆ తర్వాత రాష్ట్రపతికి పంపారు. కాగా, భారత రాజ్యాంగం ప్రకారం సాధారణంగా ఒక బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తర్వాత గవర్నర్‌కు పంపుతారు. గవర్నర్ ఆమోదిస్తే ఆ బిల్లు చట్టంగా మారుతుంది. అలాగే గవర్నర్ తన సమ్మతిని నిలిపివేయవచ్చు. పునఃపరిశీలన కోసం బిల్లును ప్రభుత్వానికి తిరిగి పంపవచ్చు. లేదా రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు. అయితే తిరిగి వచ్చిన బిల్లును మార్పులతో లేదా మార్పులు లేకుండా మళ్లీ శాసనసభ ఆమోదించినట్లయితే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాలి. దానిని మళ్లీ రిజర్వ్ చేయలేరు. హైకోర్టు లేదా కేంద్రం పరిధిలోని అంశాలను ప్రభావితం చేసే బిల్లు మాత్రం తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లాలి. మరోవైపు తమిళనాడు ప్రభుత్వం పంపిన పలు బిల్లులను గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదించలేదు. అలాగే అసెంబ్లీ తిరిగి ఆమోదించిన ఈ బిల్లులను తప్పుగా రాష్ట్రపతికి పంపడం న్యాయపరమైన సవాలుకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపిన గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తిరిగి ఆమోదించిన బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన 2023 నవంబర్ 18నుంచి ఆ బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టాలు రెండవ సవరణ, 2022, తమిళనాడు ఫిషరీస్ యూనివర్శిటీ సవరణచట్టం 2020, గతంలో తమిళనాడు డాక్టర్ జే జయలలిత ఫిషరీస్ యూనివర్సిటీగా ఉన్న పేరు మార్పు, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించే అధికారాన్ని గవర్నర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు వంటి చట్టాలను గవర్నర్, రాష్ట్రపతి అనుమతి లేకుండానే ప్రభుత్వ గెజిట్‌లో నోటిఫై చేశారు. ఈ సందర్భంగా డీఎంకే అంటే చరిత్రను సృష్టించడం అని సీఎం ఎంకే స్టాలిన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## 'వనజీవి' ఇకలేరు..

>> నాటడంతో ఆయన ఇంటిపేరు 'వనజీవి'గా మారిపోయింది. పుట్టి పెరిగింది ముత్తగూడెం గ్రామం కాగా తన భూములు రెడ్డిపల్లిలో ఉండగా అక్కడే స్థిరపడ్డారు. రామయ్య ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకున్నారు. రామయ్యకు 15 ఏళ్లకే కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జానమ్మతో వివాహం జరిపించారు పెద్దలు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు ఒక్క కుమార్తె. కొద్దికాలం క్రితం రెండో కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఒకవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే 45 ఏళ్లుగా మొక్కల పెంపకాన్నే తన జీవిత ఆశయంగా పెట్టుకుని తన జీవితాన్ని ప్రకృతికి అంకితం చేశాడు రామయ్య.

### ప్రధాని మోదీ, సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సీఎంలు వైఎస్.జగన్, కేసీఆర్‌ల సంతాపం...

పర్యావరణ పేమికులువనజీవి రామయ్య మృతి తీవ్ర పట్ల ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వృక్ష,రక్షతి...రక్షతః అన్ననినాదం వనజీవి సొంతం చేసుకున్నారని మోదీ పేర్కొన్నారు.తన దేహాన్ని కూడా పర్యావరణ పరిరక్షణ కు వినియోగించిన సామాజిక కార్యకర్తని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్,వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజ్ రవిచంద్ర నివాళులర్పించారు.రామయ్య బౌతికాయన్ని సందర్శించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రూ.1510 కోట్ల జిఎస్టీ ఎగవేత

>> అయితే ఇది ప్రస్తుతం విశాఖ కేంద్రంగా పనిచేస్తోంది. గుంటూరు అయితే రాజధాని అమరావతికి దగ్గరగా ఉండటంతోపాటు ఆడి టర్లకు అందుబాటులో ఉంటుందన్న ఆలోచనతో గుంటూరులో స్థలం కొని కార్యాలయం ఏర్పాటు చేయనున్నాం అని ఆనంద్‌కుమార్ తెలిపారు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2682 కోట్ల పన్నును ఎగవేశారని తెలిపారు. . ఏపీ సెంట్రల్ జీఎస్టీ ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల ఆదాయం వచ్చింది. అంతకుముందు సంవత్సరంతో పోల్చితే ఇక ఒక శాతం పెరిగింది. అనంతపురం జిల్లాలో కియా సంస్థ ఉండటం వల్ల అక్కడ ట్యాక్స్ వసూలు ఎక్కువగా ఉంటుంది. విశాఖలో తగ్గడానికి స్టీలుప్లాంటు ఇబ్బందుల్లో ఉండటం ఒక కారణం అని వివరించారు.

## 6 వరుసలుగా విస్తరణ

>> ఇస్తోందని సంబంధిత అధికారులు వివ రించారు.ఇందులో భాగంగా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతంనుంచే పోర్టుకు అనుసం ధానంపై ప్రస్తుతం దృష్టిపెట్టినట్లుఅధికార వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా ఈ రహ దారికి డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మా త్రమే రహదారిని విస్తరించనున్నారు. విజయ వాడ బెంజ్ సర్కిల్ నుంచి ఫోరంకి, పెనమ లూరు, కూడలి, కంకిపాడు, మీదుగా చలివేంద్ర పాలెం వరకు 19 కి.మీ మేర ఉన్న మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు. నగర పరిధిలో వాహన రద్దీ ఈ పరిధి లోనే అధికంగా ఉంటుంది.

## సమస్యలుండవు

>> పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఉద యంనుంచే ఖచ్చితంగా క్షేత్ర స్థాయి పర్యటన చేయాలి,పారిశుధ్యం,తాగునీటి పై ప్రత్యేక దృష్టి సారించాలిడ్రైన్లు పూడిక తీత వెంటనే ప్రారం భించాలి నేను కూడా మున్సిపాలిటీల్లో ఉద యమే ఆకస్మిక తనిఖీలు చేస్తాను, మెరుగైన పారిశుధ్యం కొరకు అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నాం, క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి తె.5.52, పాడ్యమి పూర్తి
చిత్త రా.9.10
వర్జ్యం రా.3.29 - తె.5.17
దు.సా.4.39-5.29
శుభసమయం : ఉ.6.40-7.10
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వస్తు సేకరణ.

**వృషభం:** రియల్ ఎస్టేట్ రంగంలో ప్రోత్సాహం లభిస్తుంది. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆత్మీయులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కర్కాటకం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. జీవితాశయం నెరవేరుతుంది వాహనయోగం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తులాభం.

**తుల :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలకు హాజరు అవుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతాం

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. క్రయ విక్రయాలలో నిదానం అవసరం.

**ధనుస్సు:** నూతన విషయాలపై దృష్టి సారిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** తండ్రి నుండి ఆస్తిలాభం పొందుతారు. దైవదర్శనాలు, ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మీనం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆధ్యాత్మిక చింతన. వృత్తివ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

VJA 3exHMNWJQE.qxd:13-04Pg3exHMNWJQE.qxd 13/04/25 12:58 AM Page 1






# జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం లేదు

## - ఎన్నికల ఖర్చు కూడా ఆదా
## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుపతి,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రాంతీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది అనేది ఉండదని, అది కేవలం అపోహమాత్రమేనని మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలిపారు. ప్రాంతీయ పార్టీలు కేవలం అపోహలు మాత్రమేనని అన్నారు. "ఒకే దేశం-ఒకే ఎన్నిక"పై తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో శనివారం ఉదయం మేదావుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యవక్తగా విచ్చేసిన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలి ఎన్నికలు దేశానికి అవసరం అన్నారు. దీనివల్ల ఎన్నికల ఖర్చుకూడా ఆదా అవుతుందని చెప్పారు. ఎన్నికలను కొన్ని పార్టీ లు వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీలేదని అన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీల నేతలు తట్టుకోలేకపోతున్నారని వక్కాణించారు. పార్టీ ఫిరాయించడం ప్రజాస్వామ్యానికి చేటు అని అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్ళడం సరికాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలకు ఓపిక నశిస్తోందని, ఇష్టం ఉన్నా లేకపోయినా ఒకసారి ప్రజలు తీర్పు ఇచ్చాక ఐదేళ్ళు ప్రతిపక్షంలో కూర్చోవాల్సిందేనని తేల్చి చెప్పారు. చదువుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. మంచి వ్యక్తులను ఎన్నుకుంటే ప్రజలు సంతోషంగా ఉండేందుకు ,ఎన్నో సంక్షేమపథకాలు అందుకునేందుకు వీలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు నిర్వాహక సబాధ్యక్షుడు ఆచార్య మురళి. బిజెపి నేతలు భానుప్రకాశ్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టలో వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవా ర్త** ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. జై శ్రీరామ్ నినాదంతో రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## వసంతోత్సవంలో ఉత్సవర్లకు స్నపనం

### - శాస్త్రోక్తంగా ముగిసిన వసంతోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో వేసవితాపం నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు ఉపశమనోత్సవం కల్గించడానికి నిర్వహించిన వసం తోత్సవాలు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి, సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి మూడు ఉత్సవర్లను వసంతమండపంలో కొలువుదీర్చారు.



ఉత్సవర్లు కొలువుదీరడం మండపానికి ఆద్యంతం నేత్రపర్వంగా మారింది. వసంతమండపంలో మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శ్రీభూసమేత మలయప్పకు,సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తికి, రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామికి వేర్వేరుగా స్నపనతిరుమంజనం ఆలయ అర్చకులు శోభాయమానంగా నిర్వహించారు. ఈ క్రతువులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను ఆగమోక్తంగా స్నపనం జరిపించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు,దివ్యప్రబంధంలోని అనుసంధానం చేసే పాశురాలను పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి,అమ్మవార్లకు అలంకరింపజేశారు. సాయంత్రం వసంతమండపం నుండిముగ్గురు ఉత్సవర్లు బయలుదేరి మాఢవీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రేక్షకుల ముందుకు 'చాంపియన్' - సినీనటుడు రోషన్

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** చాంపియన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సినీనటుడు రోషన్ తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రం 50శాతం చిత్రీకరణ పూర్తయిందన్నారు. జనవరిలో శ్రీవారిని దర్శించుకోవాలని అనుకున్నా గానీ, హనుమత్‌విజయోత్సవం రోజు శనివారం దేవదేవుడిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామివారి దర్శనం బాగా జరిగిందన్నారు.

# సమాజంలో మార్పు రావాలి! గురుసాంగత్యం పెరగాలి!: విష్ణుసేవానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త** సమాజంలో మార్పు రావాలని నేడు యువత పాశ్చాత్యమోజులో పడి మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారని దానివల్ల సమాజంలో రుగ్మతలు చోటు చేసుకుంటున్నాయని కరీంనగర్ మలయాళస్వామి గీతాశ్రమాధిపతి విష్ణుసేవానందగిరి స్వామి అన్నారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న 75వ వార్షికోత్సవం సందర్భంగా పీఠాధిపతుల ప్రవచనాలను ఏర్పాటు చేసారు. శనివారం నాటి వేదికను ఆశ్రమానికి చెందిన నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ వ్యవస్థాపకులు ఎన్నో మహోన్నత ఆశయాలతో ఆశ్రమాన్ని 1950లో స్థాపించారన్నారు. ఆయన ఆశయ సాధనకు నేడు పని చేస్తున్నామన్నారు. రోజు రోజుకు సమాజంలో రుగ్మతలు పెరుగుతున్నాయని వాటిని తొలగించుటకు యువతను సన్మార్గంలో నడుపుటకు ప్రతి ఏడాది మహాత్ముల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. శనివారం నాటి ఉదయం సభావేదికపై కరీంనగర్‌కు చెందిన విష్ణుసేవానందగిరి స్వామి ముఖ్యవక్తగా వచ్చారు. మలయాళ స్వామి శిష్యుల్లో ఒకరైన విష్ణుసేవానందగిరి స్వామి సభకు వచ్చిన వారినుద్దేశించి దిశ దెశ నిర్దేశం చేస్తూ నేటి యువతకు 'గురుసాంగత్యం' ఎంతో అవసరమన్నారు. కర్మసిద్దాంతాన్ని విస్మరించి మనిషి వ్యవహారిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మనం చేసే మంచి మన ఖాతాలో దేవుని వద్దనమోదౌతుందన్నారు. ఆశాశ్వతమైన మానవ జన్మపై మమకారం పెంచుకుంటూ శాశ్వతమైన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నారని వివరించారు. మనం ఎంత సంపాదించినా మనతో రాదనే సత్యాన్ని గ్రహించలేక దానికోసం పరుగులు తీస్తూ భగవంతుని విస్మరిస్తున్నామని వివరించారు. మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకొనుటకు 'గురుసాంగత్యం'ను పొందాలన్నారు. హిందూధర్మపరిరక్షణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సమాజంలో రోజు రోజుకు నైతిక విలువలు దిగజారుతున్నాయన్నారు. మన ధర్మంను తెలుసుకోలేక పోతున్నామన్నారు. కర్మ సిద్దాంతాన్ని అవగాహన చేసుకుంటే మనం తప్పులను చేయమన్నారు.

అందుకు గురువు ఉపదేశాలు ఎంతో ముఖ్యమన్నారు. ఆశ్రమాల్లో హిందూధర్మం, కుటుంబం గురించి ప్రేమానురాగాలు, బోధిస్తుందన్నారు. నేడు లక్షలు సంపాదిస్తున్నా కుటుంబంలో సౌఖ్యం లేదంటూ వస్తుంటారు. అయితే మనల్ని నడిపిస్తున్న భగవంతుని విస్మరించి కుటుంబంలో సౌఖ్యం అంటే ఎలా సాధ్యమన్నారు.

# గిరి పుత్రిక: చదువుల్లో దిట్ట ద్వితీయ ఇంటర్‌లో స్టేట్‌ఫస్ట్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త** చదువుకు కులాలు,మతాలు,వర్గాలుండవు. చదువుపై బాలికలకు శ్రద్ధ ఎక్కువ. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులు తమ సత్తా చాటుతున్నారు. గిరిపుత్రికలు తమ సత్తా చాటి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి తాము చదువుకుంటున్న సంస్థలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తున్నారు. శనివారంఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో



శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సిలో చదివిన గిరి పుత్రిక భవాని 982 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. మరో బాలిక 968 కీర్తి మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. గిరి పుత్రికలు మట్టిలో మాణిక్యాలని నిరూపించారు. శ్రీకాళహస్తిలోని గిరిజన గురుకులం కాలేజ్ ఎక్సలెన్సి పాఠశాల మరియు కళాశాల ఉంది. ఇక్కడ చదివే విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం విజేతలుగా ఉంటున్నారు. ఈ కళాశాల నుంచి ద్వితీయ ఇంటర్‌కు 69 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. బైపిసి విభాగంలో 982 మార్కులు సాధించిన భవాని కళాశాల టాంపర్‌గా నిలవగా రాష్ట్ర స్థాయి గిరిజన విభాగంలో మొదటి స్థాయిలో నిలిచిందని చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 40గిరిజన కళాశాలల్లో శ్రీకాళహస్తి కళాశాలకు చెందిన భారతి అత్యధిక మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. శ్రీకాళహస్తి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఈ కళాశాల నుంచి పరీక్షలకు హాజరైన వారిలో 25 మందికి 900 మార్కులకు పైగా సాధించారు. కళాశాల పేరు ప్రతిష్టలు సాధించిన విద్యార్థులకు అభినందిస్తూ మిఠాయిలు పంచుకున్నారు. అత్యధిక మార్కులు సాధించిన భవాని మాట్లాడుతూ తాను కదిరి నుంచి ఇక్కడకు వచ్చానన్నారు. ఇక్కడ అధ్యాపకులు మంచి మార్కులు సాధించారన్నారు. తాను ఎంబిబిఎస్ చదవాలన్నది లక్ష్యం అన్నారు. మరో విద్యార్థిని గూడురు నుంచి వచ్చినట్లు వివరించారు. సంబరాల్లో కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమకళాశాల విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించటం గర్వ కారణమన్నారు.

# సీమాంధ్రలో మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 12,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ఆదివారం నుంచి మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖ-కర్నూలు-విశాఖ ప్రత్యేక రైళ్లు :- విశాఖపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 08545ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం రాత్రి 7గంటలకు విశాఖ నుంచి బయలుదేరి బుధవారం 9-35గంటలకు కర్నూలు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08546ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కర్నూలు నుంచి ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4-10గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి గురువారం ఉదయం 8గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమద్యలో ఈ రైళ్లు దువ్వాడ,అనకాపల్లి,తుని,అన్నవరం, సామర్లకోట,రాజమండ్రి,ఏలూరు,విజయవాడ, గుంటూరు,నరసరావుపేట,వినుకొండ,మార్కాపురం,కంభం,గిద్దలూరు,దిగువమెట్ట,నంద్యాల,డోన్ స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :- విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08547ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం రాత్రి 7గంటలకు విశాఖ నుంచి బయలుదేరి,

గురువారం ఉదయం 9-15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08548ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17నుంచి మే 29వరకు ప్రతి గురువారం రాత్రి 9-50గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 11-30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమద్యలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం,సామర్లకోట,రాజమండ్రి,నిడదవోలు, తణుకు, భీమవవరం టౌన్, కైకలూరు, గుడివాడ,విజయవాడ, తెనాలి, చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

# గోవుల సంరక్షణ అద్భుతంగా ఉంది

## - సంచలనాలకోసం తప్పుడు ప్రచారం -

## వైసిపినేతపై టిడిపి నేతలు మండిపాటు

**తిరుపతి,ఏప్రిల్ 12ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడి ఎస్వీ గోశాలలో గోవులను అక్కడి సిబ్బంది దేవతాస్వరూపాలుగా భావించి సేవలందిస్తున్నారని తెలుగు దేశంపార్టీ అధికారప్రతినిధి డాక్టర్ సప్తగిరిప్రసాద్, తెలుగుయువత అధికార ప్రతినిధి



శేషాద్రి నాయుడు తెలిపారు. పదవులు పోయి ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న మాజీ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ఏదో ఒకసంచలనాలకోసం పాకులాడుతూ టిటిడిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించామన్నారు. 260మంది సిబ్బంది గోశాలలో సేవాభావంతో విధులు నిర్వహిస్తూ, పాలిచ్చే ఆవులకు, పాలివ్వని ఆవులకు ప్రత్యేకంగా దాణా తయారుచేసి అందిస్తున్నారన్నారు. గోవులన్నీ ఆరోగ్యంగా ఉన్నాయని, సిబ్బంది కంటికిరెప్పలా కాపడుకుంటున్నారని తెలిపారు. గోవులకు అందిస్తున్న దాణా, మంచినీరు, వైద్యసేవలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రతి నిత్యం పశువైద్యులు గోవులను జాగ్రత్తగా పరిరక్షిస్తూ, వాటి ఆరోగ్యం, చిన్నపాటి గాయమైనా సకాలంలో వైద్యం అందిస్తుండటం టిటిడికే చెల్లుతుందన్నారు . తప్పుడు ఆరోపణలు చేయడం భూమనకు మంచిదికాదని, వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. తనవారికోసం దిగజారుడు మాటలు అలవాటేనన్నారు.

# భక్తుల రద్దీతో పోటెత్తిన కాణిపాకం

**కాణిపాకం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం శనివారం పోటెత్తిన భక్తులతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు రెండవ శనివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో పాటు పంగుణి ఫౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలై గిరిప్రదక్షణకు వెళ్ళే భక్తులు ముందుగా కాణిపాకం ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

# విద్యుత్తు డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని విద్యుత్తు డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4470 కోట్లు విడుదల చేసింది. వినియోగదారులకు బదలాయిసున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధుల విడుదలకు పాలనా అనుమతి లభించింది. ప్రజలపై టారిఫ్‌ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిస్కం ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవన్ కోఆర్డినేషన్ కమిటీని ఆదేశించింది.

# వాటర్ బేస్ రొయ్యల కంపెనీలో గ్యాస్ లీక్

## - పలువురికి అస్వస్థత - ఒకరి పరిస్థితి విషమం

**తోటపల్లిగూడూరు,(నెల్లూరు) ఏప్రిల్ 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న తోటపల్లి గూడూరు మండలంలోని అనంతవరం గ్రామ సమీపంలో వాటర్ బేస్ కంపెనీ ఉంది. ఆ కంపెనీ లో శనివారం ప్రాసెసింగ్ చేస్తు ఉండగా ప్రాసెసింగ్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్ అయింది. అది గమనించని టెక్నీషియన్లు తమ పనులలో నిమగ్నమై ఉండగా ప్రాసెసింగ్ ప్లాంట్లో పెద్ద ఎత్తున లీకేజీలు రావడం మొదలు పెట్టాయి. గ్యాస్ స్మెల్ గుర్తించిన ప్లాంట్లో పని చేస్తున్న కార్మికులు బయటకు పరుగులు తీశారు. గ్యాస్ లీకేజీలను అదుపు చేసేందుకు ఎంత ప్రయత్నించినా టెక్నీషియన్‌లా వల్ల సాధ్యం కాలేదు. ఇంతలో వాటర్ బేస్ కంపెనీ అధికారులు మెయిన్ టెక్నీషియన్లు ఆ అమ్మోనియా గ్యాస్ లీకేజీలను ఆపేందుకు విశ్వప్రయత్నం చేశారు. కాన అప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది. ఈ గ్యాస్ లీకేజీ వల్ల సుమారు ప్రాసెసింగ్ ప్లాంట్‌లో పని చేస్తున్న 9 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మరో వ్యక్తి పూర్తిగా ఆ గ్యాస్ ఊపిరితిత్తుల్లోకి వెళ్లడంతో ప్రాణాపాయ స్థితిలో నెల్లూరులోని ఓ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మొదట ప్రాసెసింగ్ ప్లాంట్‌లో గ్యాస్ లీకేజీ విషయం కొంత మంది కార్మికులు ఆ ప్లాంట్‌లోనే ఉన్న ఒక టెక్నీషియన్‌కు చెప్పినా ఆ టెక్నీషియన్ అదేం కాదు మీ పనులు మీరు చేయండి ఆ వాసన మామూలుగానే వస్తు ఉంటుంది అని కార్మికులకు తెలపడంతో వారు ఆ టెక్నీషియన్ మాటలు నమ్మి అమ్మోనియా గ్యాస్ లీకేజీ విషయాన్ని కార్మికులు పక్కన పెట్టి వారి పనులలో వారు నిమగ్నమయ్యారు. అయితే కొంత సమయానికి కొద్దిగా లీకేజీ వస్తున్న గ్యాస్ కాస్త మెల్లమెల్లగా ఎక్కువ కావడంతో అది గమనించిన కార్మికులు ప్రాపెసింగ్ ప్లాంట్ నుంచి బయటకు పరుగులు తీయడం మొదలు పెట్టారు. ఆ వాటర్ బేస్ కంపెనీలో పని చేస్తున్న వందలాది మంది కార్మికులు ప్రాసెసింగ్ ప్లాంట్ నుంచి బయటకి వస్తున్న కార్మికులను గమనించి ఏమి జరిగిందని మిగతా యూనిట్లలో పని చేస్తున్న కార్మికులు ప్రాసెసింగ్ యూనిట్‌లో చేస్తున్న కార్మికులను ప్రశ్నించారు. ప్రాపెసింగ్ ప్లాంట్‌లోకి వస్తున్న అమ్మోనియం గ్యాస్ పైపులు లీక్ అవుతున్నాయి. అప్రమత్తంగా ఉండాలని మిగతా కార్మికులకు వారు తెలిపారు. దాంతో మిగతా యూనిట్లలో పని చేస్తున్న కార్మికులందరూ హడావుడిగా బయటకు రావడం జరిగింది. తోటపల్లిగూడూరు మండలంలోని అనంతవరం గ్రామం సమీపంలో ఈ వాటర్ బేస్ కంపెనీ ఉంది. అయితే ఈ కంపెనీకి చుట్టు పక్కల 10 గ్రామాలకు పైగా ప్రజలు సుమారు 30 వేల నుంచి 40 వేల మంది ప్రజలు జీవనం సాగిస్తూ ఉంటారు. ఆ వాటర్ బేస్ కంపెనీలో ఏ చిన్న ప్రమాదం జరిగినా కంపెనీలో పని చేసే వారితో పాటుగా చుట్టు పక్కల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ప్రాసెసింగ్ ప్లాంట్‌లో జరిగిన అమ్మోనియా గ్యాస్ లీకేజీ ప్రమాదం వల్ల పది మంది శ్వాస ఆడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉన్నారు.

NCHMCT
NATIONAL COUNCIL FOR HOTEL MANAGEMENT AND CATERING TECHNOLOGY
(MINISTRY OF TOURISM, GOVT. OF INDIA)
In collaboration with
JAWAHARLAL NEHRU UNIVERSITY, DELHI
Ministry of Tourism Govt. of India

Inviting online applications from Hospitality Graduates/Graduates in any stream from recognized Universities for admission to
2-Years (4 Semesters) M.Sc. Hospitality Administration (2025-27 Batch)
(Degree awarded by Jawaharlal Nehru University, Delhi)

M.Sc. (Hospitality Administration)
JEE 2025
(online entrance test) For Hospitality Graduates/Graduates in any stream from recognized Universities
LAST DATE FOR REGISTRATION: 16.05.2025
DATE OF EXAMINATION: 24.05.20255

M.Sc. (Hospitality Administration)
Direct Admission
(Relaxation from appearing in M.Sc. JEE)
For candidates having two-years or more work experience in hotels (3 star and above) and graduation in Hotel Management/Hotel Administration Hospitality Management/Hospitality Administration from recognized University
LAST DATE FOR REGISTRATION: 07.05.2025

• Offered at the following Central Institutes of Hotel Management affiliated with NCHMCT: (1) NCHM-IH, Noida; (2) Bengaluru; (3) Bhopal; (4) Bhubaneswar; (5) Chandigarh; (6) Chennai; (7) Delhi (Pusa); (8) Gandhinagar; (9) Guwahati; (10) Gwalior; (11) Hajipur; (12) Hyderabad; (13) Jaipur; (14) Kolkata; (15) Lucknow; (16) Mumbai; (17) Shimla & (18) Trivandrum.
• Full time, regular, job oriented program that equips candidates with knowledge, analytical ability, managerial capacity building and exposure of Hospitality Industry.
• Excellent placement record.
• There is no age bar for admission.
• IHMs under NCHMCT, Govt. of India ranked as the Best Hospitality and Hotel Management Schools in India and 12th in the world by CEO World, USA in 2004.
• For Information Brochure and Online Application, log in to https://nchm.gov.in/

B.Sc. HHA
Collaborative UG Degree Program offered jointly by NCHMCT & Jawaharlal Nehru University, Delhi
For filling up of residual vacancies in all IHMs, candidates may register at: https://nchm.gov.in/
Eligibility - 12th pass or its equivalent from a recognized Board/Institution with English as one of the subjects.
Contact: NCHMCT, A-34, Sector 62, Noida, e-mail: jeenchm@gmail.com Helpline: 18001803151

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. PCME/SCR/Mech /05/2025/ATL-RT తేది :09.04.2025
టెండర్ నం.: SCR-Mech-05-2025- ATL-RT తేదీ: 09.04.2025. టెండర్ యొక్క రకం: వర్క్స్ టెండర్ (సింగిల్ ప్యాకెట్) పనిపేరు: రాయనపాడు/వేగన్ వర్క్ షాప్ వద్ద రిమోట్ డయోగ్నస్టిక్ ఫీచర్లు/ 4.0 పరిశ్రమత్ స్పెసిఫికేషన్ నం: COFMOW/ CNC/ATL Ra 0.8/2017 ప్రకారం CNC యాక్సిల్ టర్నింగ్ Lathe యొక్క (టరన్కీ ప్రాతిపదికపై) సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్. ప్రకటన ధర : రూ.6,23,50,779.29/- బయానా/బిడ్ సెక్యూరిటీ : రూ.4,61,800/-. టెండర్ డాక్యుమెంట్ ధర- నిల్. టెండర్ యొక్క ముగింపు తేదీ/సమయం: 30.04.2025 15.00గం. వద్ద. టెండర్ తెరచు తేదీ/సమయం : 30.04.2025 15.30గం. వద్ద. ఆఫర్ చెల్లుబాటు 45 రోజులు. పూర్తి చేయు కాలం : అంగీకారం యొక్క లేఖ (LOA) జారీ అయిన తేదీ నుండి 10 నెలలు. ఆహ్వానించువారు: చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు CME/Plg
ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/సికింద్రాబాద్

టెండర్ ప్రకటన నం. PCME/SCR/Mech /06/2025/WP-RT తేది : 10.04.2025
టెండర్ ప్రకటన నం. PCME/SCR/Mech /06/2025/WP-RT తేది : 10.04.2025. టెండర్ నం.: SCR-Mech-06-2025- WP-RT తేదీ: 10.04.2025. టెండర్ యొక్క రకం: వర్క్స్ టెండర్ (సింగిల్ ప్యాకెట్) పనిపేరు: రాయనపాడు/వేగన్ వర్క్ షాప్ వద్ద రిమోట్ డయోగ్నస్టిక్ ఫీచర్లు/ 4.0 పరిశ్రమత్ స్పెసిఫికేషన్ నం: COFMOW/ WP/500/2021/ Revo ప్రకారం, కంప్యూటర్ ఆధారిత మెజరింగ్ మరియు రికార్డింగ్ సిస్టమ్‌తో 500 టన్నుల వీల్ ప్రెస్ సామర్థ్యం యొక్క (టరన్కీ ప్రాతిపదికపై) సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్. ప్రకటన ధర : రూ.2,65,39,556.83/- బయానా/బిడ్ సెక్యూరిటీ : రూ.2,82,700/-. టెండర్ డాక్యుమెంట్ ధర- నిల్. టెండర్ యొక్క ముగింపు తేదీ/సమయం: 02.05.2025 15.00గం. వద్ద. టెండర్ తెరచు తేదీ/సమయం : 02.05.2025 15.30గం. వద్ద. ఆఫర్ చెల్లుబాటు 45 రోజులు. పూర్తి చేయు కాలం : అంగీకారం యొక్క లేఖ (LOA) జారీ అయిన తేదీ నుండి 10 నెలలు. ఆహ్వానించువారు: చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు CME/Plg
ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/సికింద్రాబాద్

బహిరంగ టెండర్ ప్రకటన నం. B-E 29-TRD-TNDR-02-2025-26 తేది : 10.04.2025
దిగువ సంతకందారునిచే IREPSలో క్రింది పనుల కొరకు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ నం.: B-E29-TRD-TNDR-02-2025-26. పనిపేరు: విజయవాడ డివిజన్-DVD-BZA సెక్షన్‌లో భద్రతతో సంబంధించి OHE ట్రక్కర్ల యొక్క రీస్పానింగ్. సుమారు విలువ: (రూ): రూ.2,50,95,401.50. పూర్తి చేయు కాలం : 12 నెలలు. బిడ్ సెక్యూరిటీ (బయానా) : రూ. 2,75,500/-. ముగింపు తేదీ: 02.05.2025 15.00గం. వద్ద. క్ర.సం.1. టెండర్ ఫారం ధర (రూ) : నిల్.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ.

టెండర్ ప్రకటన నం. G/E. 252/ TRSO/06/2025-2026 తేది: 10.04.2025
భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TRSO/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
క్ర.నం.01 టెండర్ నం మరియు పని యొక్క పేరు : టెండర్ నం: G/E. 252/TRSO/06/2025-2026 రేణిగుంట స్టేషన్ వద్ద ఇరవై (20) నెలల కాలానికి పీరియడ్ (ఇరవై నెలలు) స్పెసిఫికేషన్ IS: 1987/2002 గ్రేడ్ 'సి' మరియు AAR M-916-51 ప్రకారం సీల్డ్ పాలిథీన్ 15 కె.జి బ్యాగ్‌లలో "లోకో మోటివ్‌లలో వినియోగం నిమిత్తం మైక్రాన్ 850/425 సైజ్ ఇసుక రేణువుల యొక్క సరఫరా. పని యొక్క అంచనా విలువ : (రూ) 16,03,800/-. రిమార్క్‌లు-రీ-టెండర్. ముగింపు తేదీ మరియు సమయం : 05.05.2025 12.00గం. వద్ద. టెండర్ బిడ్డింగ్ కొరకు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్‌కు ఏవైనా సవరణ జారీ చేయవలసివస్తే, అవి ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడతాయి.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (TRSO), గుంతకల్.
A0484
తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. పగలంతా ఎండ మండిపోతుంటే సాయంత్రం అయ్యేసరికి వాన దంచికొడుతోంది. అటుఏపీలోనూ ఇటు తెలంగాణలోనూ ఇదే పరిస్థితి. ఎండ-వానతోపాటు ఈదులు గాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. వానకి తోడు గాలిదుమారానికి చేతికొచ్చిన పంట నేలపాలవుతోంది. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోనూ రబీ (యాసంగి) పంటలు ముఖ్యంగా ముందుగా వేసిన వరి చేలు కోతకు వస్తుండగా, మామిడి తోటలు కాపు మీద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానలతో సాగైన పంటల్లో ముఖ్యంగా వరిచేలు,కోసిన పనలు, కల్లాల మీద న్న ధాన్యం నీటి పాలవుతోంది. కోతకువచ్చిన మామిడి రాలిపోతుండగా,ఈదురు గాలులకు చెట్లు కూలిపోతున్నాయి.బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడుతోంది. వచ్చే మూడు రోజుల్లో రెండు రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు ఉంటాయంటోంది వాతావరణ విభాగం. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ,చిత్తూరు, తిరుపతి జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశమున్నట్లు వాతావరణ విభాగంఅధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం మరో రెండు రోజులపాటు మోస్తరు వానలు ఉంటాయంటున్నారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ, ఎపివ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి.మరోవైపు రాష్ట్రంలో వాతావరణంలో భిన్నమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎండ, వాన,చలిఅన్నట్టుగా కలగలిసిన వాతావరణం కనిపిస్తున్నది. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో గాలిలో తేమ శాతంపెరిగి అక్కడక్కడ క్యుమిలో నిబంస్‌మేఘాలు ఏర్పడుతున్నాయి. మేఘాలు చల్లబడి గాలిదుమారంతో వర్షాలుకురుస్తున్నాయి.దీంతో చేతికందివచ్చిన పంటలునీటిపాలవుతుండటంతో రైతాంగం కన్నీటి పర్యాంతమవుతోంది.

## అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగం

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మండు వేసవిలో అకాల వర్షాలు అన్నదాతలను కుదేలు చేశాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన వడగండ్ల వానలకు పంటలు దెబ్బతిన్నాయి. ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. వరి, మక్క పంటలకు తీవ్ర నష్టంవాటిల్లింది. సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్, జనగామ, కామారెడ్డి జిల్లాల రైతులు నష్టపోయారు. చెడగొట్టు వానకు చేతికొచ్చిన వరి పంట నేలకొరగడంతో తీవ్రంగా నష్టపోయారు. నల్లగొండ జిల్లాలో అకాల వర్షం అన్నదాతను అతలాకుతలం చేసింది. ఉమ్మడి జిల్లాలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం తీవ్ర నష్టం కలిగించింది. కొనుగోళ్ల కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలుచోట్ల వరదకు కొట్టుకుపోయింది. వారం రోజుల్లో కోతకు వచ్చిన వరిపొలాలు వర్షానికి నేలవాలాయి. చేతికి అందివచ్చిన ధాన్యం తడవడం, కొట్టుకుపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. సిద్ధిపేట జిల్లాలో ఈదురుగాలులతో వడగండ్ల వర్షంకురిసింది. జిల్లాలోని 9,149ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 6,321 ఎకరాల వరి పంట, 33ఎకరాల మొక్కజొన్న,1,141 ఎకరాల మామిడి,1,654 ఎకరాల కూరగాయ పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనూ వడగండ్ల వర్షం కురిసింది. సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట, మునిపల్లి, పుల్కల్, సదాశివపేట, నారాయణఖేడ్ తదితర మండలాల్లో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈదురుగాలు, వర్షాల కారణంగా వరి పంట దెబ్బతిన్నది. ఆరబెట్టుకున్న వడ్లు తడిసిపోయాయి. జనగామ జిల్లాలో పంటలు నేలవాలాయి. కామారెడ్డి జిల్లాలె వరి నీటి పాలైంది. కరీంనగర్ జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షానికి మొక్కజొన్న, మామిడి రైతులు నష్టపోయారు. మాదాపూర్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది.

మామిడికాయలు నేలరాలిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు మండలాల్లో వర్షానికి ధాన్యం పొలాల్లోనే రాలిపోయింది. మొక్కజొన్న నేలవాలింది. పలు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. జిల్లా కేంద్రం జనగామ మార్కెట్‌లో 600బస్తాల ధాన్యం తడిసిపోగా, పలు మండలాల్లో కోతకు సిద్ధంగా ఉన్నపంట దెబ్బతింది. సిద్దిపేట్ జిల్లాలో పొలాల్లోనే గింజలు రాలి, వరి మొక్కకు పిలకలే మిగిలాయి. మొక్కజొన్న, మిర్చి,టమాట, కూరగాయ పంటలు పడిపోయాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మార్కెట్‌లో వేలం వేసిన ధాన్యం కుప్పలు తడిసిపోయాయి.



కొల్లాపూర్‌లో ఈదురుగాలులకు మామడి కాయలు రాలిపోయాయి. నిర్మల్ జిల్లాలో ఈదురుగాలులతో పాటు, రాళ్ల వర్షం కురియడంతో కోతకు వచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికే కోసి కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్న నీటి పాలైంది. ఉమ్మడి పాలమూరు అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గతవారం రోజులుగా వానలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. విక్రయాల కోసం ఉంచిన వరి ధాన్యం పలుచోట్ల వర్షానికి కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. దేవరకద్ర మార్కెట్‌యార్డుకు తెచ్చిన వరిధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. అధికారులు టార్పాలిన్ కవర్లను ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మిడ్జిల్ మండలంలో ఆరబోసిన మక్కలు తడిసిపోయాయి. జడ్చర్లలో కాలనీలు అన్ని జలమయం అయ్యాయి. మహబూబ్‌నగర్‌జిల్లాలో వడగండ్లు కురవడంతో వరిపంట నేలపాలైంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అక్కడక్కడ మామిడికాయలు గాలివానకు రాలిపోగా, అరటితోటలు నేలకొరిగాయి. కోతకువచ్చిన వరి, మొక్కజొన్నతో పాటు కర్బూజ, దోస, చీనీ, కళింగర వంటి పంటలు దెబ్బతిన్నాయి. ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. అనం తపురం జిల్లాలో రైతులకు రూ.2.15 కోట్లకు పైగానష్టం వాటిల్లింది. విజయ వాడ చుట్టు పక్కల ప్రాంతాల్లో మామిడి, అరటిపంటలు దెబ్బతిన్నాయి. అనంతపురం జిల్లాలో గాలివానకు రూ.2.15 కోట్లకుపైగా విలువైన పంటలు దెబ్బతిన్నాయి. తాడిపత్రి, యల్లనూరు, గార్లదిన్నె తదితర మండలాల్లో 60.77 హెక్టా ర్లల్లో రూ.1.24 కోట్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో అరటి, కర్బూజ, చీనీ, కళింగర పంటలున్నాయి. శెట్టూరు, నార్పల, గార్లదిన్నె, అనంతపురం రూరల్ మండలాల్లో రైతులకు సంబంధించి 114 హెక్టార్లల్లో రూ.91.84 లక్షల విలువైన మొక్కజొన్న, వరి పంటనష్టం జరిగింది. జిల్లాలోని 30 మండలాల్లో వర్షం కురిసింది. విజయవాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. అకాల వర్షం నగరాన్ని ముద్ద చేస్తే గ్రామీణప్రాంతాల్లో పంటలకు నష్టం చేకూర్చింది. విజయవాడ రూరల్ మండలంలో నష్టం ఎక్కువగా జరిగింది. అసలే పూత ఆలస్యం కావడంతో మామిడి రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇప్పుడిప్పుడే కాయలు దశకు తోటలు చేరుకున్నాయి. గాలివానకు రూరల్ మండలంలో 50 ఎకరాల్లో తోటలకు నష్టంవాటిల్లినట్టు ఉద్యానవన శాఖ అధికారులు నిర్ధారించారు. పదిశాతం మామిడికాయలు గాలివానకు రాలిపోయాయి. జిల్లాలో అక్కడక్కడ గెలలు ఉన్న అరటి చెట్లు నేలపై పడటంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. రూరల్ మండలంలో ఆరబెట్టిన 1000 మెట్రిక్‌టన్నుల ధాన్యం తడిసి ముద్దయింది. జి.కొండూరు మండలంలో మిర్చిరైతులకుస్వల్ప నష్టం వాటిల్లింది. కొన్ని చోట్ల మిర్చి కల్లాల్లో తడిసిపోయింది. కాగా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించనున్నట్లు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 23,364 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వెల్లడించింది. గడిచిన నెలలో కురిసిన వర్షాలకు 8,408ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ నెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు కురిసిన వర్షాలకు మరో 18,956 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేశారు. మార్చి 21 నుంచి 23 వరకు వడగండ్ల వానలతో రాష్ట్ర వ్యాప్తంగా 11వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. దాదాపు 13 జిల్లాల్లోని 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో 6,670 ఎకరాల్లో వరి, 4,100 ఎకరాల్లో మొక్కజొన్న, 309 ఎకరాల్లో మామిడి ఉన్నాయి. ఫీల్డ్ లెవల్ సర్వేలో 8,406 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు నిర్ధారించారు. గతంలో కూడా రాష్ట్రంలో అకాల వర్షాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందజేసింది. గత సంవత్సరం అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎకరాకు రూ. 10,000 చొప్పున పరిహారం అందించింది. ఈ చర్య ద్వారా వేలాది మంది రైతులకు ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈసారి కూడా అదే తరహాలో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందజేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే వర్షాలు, వడగళ్ల వాన కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ.20,000 పరిహారం చెల్లించాలనే డిమాండ్ ఉంది. ●

---

స్టేట్ ఫోకస్

తమిళనాడు

## అన్నీ మంచి శకునములే!

**ఎ.వి.వి ప్రసాద్**

రొట్టె విరిగి నేతిలో పడడమంటే ఏమిటో తమిళ ముఖ్యమంత్రి స్టాలిన్‌ను చూస్తే అర్థమవుతుంది. డీలిమిటేషన్ ఉదంతంతో ఆయన నాయకత్వానికి పెరిగిన బలం సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పుతో మరింత అధికమైనట్లే కనిపిస్తోంది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి విధానాలకు వ్యతిరేకంగా అత్యున్నత న్యాయస్థానం గతవారం ఇచ్చిన తీర్పు అందరి కంటె ఎక్కువగా స్టాలిన్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. 2021 మే నెలలో స్టాలిన్ ముఖ్యమంత్రి అయితే, తరువాత నాలుగు నెలలకు రవి గవర్నర్‌గా నియమితులయ్యారు. కొద్దిరోజులు వారిద్దరి మధ్య సంబంధాలు సజావుగానే సాగినా, తరువాత అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లులు ఆయన అనుమతి కోసం పంపించేసరికి వివాదాలు మొదలయ్యాయి. అవి పెరిగి, పెరిగి తొమ్మిది బిల్లులు పెండింగులోకి చేరాయి.వాటికి ముందు అన్నాడిఎంకె హయాం నాటి ఒక బిల్లుతో కలిపి పెండింగులో ఉన్న బిల్లుల సంఖ్య 10కి పెరిగింది. ఆ బిల్లులకు గవర్నర్ ఆమోదం రాకపోవడంతో రాజ్‌భవన్, ముఖ్యమంత్రి మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. చివరికి స్టాలిన్ ఆ బిల్లుల కోసం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడం,సుదీర్ఘ విచారణల తర్వాత గతవారం తీర్పునివ్వడం జరిగాయి. అనూహ్యమైన కాలయాపన జరగడంతో దానిని గవర్నర్ బాధ్యతారాహిత్యంగా భావిస్తూ, ఆ బిల్లులన్నిటికి ఆమోదం లభింపచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఇకపై గవర్నర్లు బిల్లుల ఆమోదం విషయంలో ఎలా వ్యవహరించాలో నిర్దేశించింది కూడా. అక్కడే స్టాలిన్ రొట్టె విరిగి నేతిలో పడినట్లయింది.సుప్రీంతీర్పు అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది గనుక అందుకు బాధ్యుడైన స్టాలిన్ ఇమేజ్ అనేకరెట్లు పెరిగిపోయింది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్, కేరళ రాష్ట్రాలకు కూడా తక్షణ ప్రయోజనం కనిపించడంతో ఆ సిఎంలు కూడా సానుకూలంగా స్పందించారు. తమిళనాడుకే గాక అన్ని రాష్ట్రాలకు కూడా ప్రయోజనం కలగడంతో సిఎం లలో స్టాలిన్‌కు ఒక ప్రత్యేకత ఏర్పడింది. పెండింగులో ఉన్న పది బిల్లులకు మోక్షం లభించడంతో అతి కీలకమైన విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ నియామక సమస్యకు కూడా పరిష్కారం లభించింది. ముఖ్యమైన అణ్ణా విశ్వవిద్యాలయం, భారతియార్, భారతి దాసన్ వంటి తొమ్మిది వర్సిటీల విసి పోస్టులు చాలాకాలం నుంచి పెండింగులో ఉండిపోయాయి. నాయకత్వం లేకపోవడంతో వాటి పాలన కూడా అస్తవ్యస్తంగా మారింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వమే ఇక నేరుగా విసిల నియామకం చేపట్టవచ్చు. ఇలా అతి ముఖ్యమైన పదిబిల్లులకు మోక్షం లభించడంతో అది వచ్చే ఎన్నికల్లో స్టాలిన్‌కు ప్రధాన ఆయుధంగా ఉపయోగపడే అవకాశాలున్నాయి.



స్టాలిన్

యేడాది లోగా అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండడంతో, ఈ ఆయుధాన్ని ఉపయోగించుకొంటూ స్టాలిన్ తాజా వ్యూహరచన చేయవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా 'అసమ్మతి సిఎం'లు, బిజెపి వ్యతిరేకపార్టీల మద్దతు కూడగడుతున్న స్టాలిన్ సుప్రీం తాజా తీర్పును ఇతర అన్ని రాష్ట్రాల మద్దతును కూడగట్టడానికి కూడా ఇక ఉపయోగించవచ్చని భావిస్తున్నారు. ఇదే అదనుగా మరో కొత్తస్వరం కూడా వినిపిస్తోంది. ఎన్డీయే ప్రభుత్వం వివక్ష ధోరణిని ప్రదర్శిస్తున్నందువల్ల తమిళనాడుకు స్వయంప్రతిపత్తి లేదా ప్రత్యేక రాష్ట్రహోదా కల్పించాలనేడిమాండ్ తలెత్తుతోంది. నిజానికి ఇది పాత డిమాండే అయినా కొత్తగా వినిపిస్తోంది. ఆర్టికల్ 370ని రద్దుచేసి జమ్మూ కాశ్మీర్‌ను రెండుగా విభజించి స్వయంప్రతిపత్తి హోదా ఎలాకల్పించారో, తమిళనాడుకు కూడా అటువంటి స్వయంప్రతిపత్తినే కల్పించాలని డిఎంకె నేతలు మళ్లీ డిమాండ్ చేస్తున్నారు. ద్రవిడ ఉద్యమ సారధి పెరియార్ ప్రత్యేక తమిళ దేశం కోసం కృషి చేశారనీ, మొత్తం అన్ని రాష్ట్రాలకు తమిళనాడు ఇప్పుడు మార్గదర్శకంగా ఉన్నందున స్వయంప్రతిపత్తి ఇవ్వాలని కోరుతున్నామనీ డిఎంకె నేతలుపేర్కొంటున్నారు. ఇటువంటి డిమాండ్ చేస్తున్నవారందరికి సీనియర్ నేత ఎ.రాజా నాయకత్వం వహిస్తున్నారు. అదే నినాదంతో వారు ఎన్నికలకు వెళ్లే అవకాశం కూడా లేకపోలేదు.అటు డీలిమిటేషన్ వ్యవహారం, ఇటు గవర్నర్ వ్యవహారంవచ్చే ఎన్నికల్లో డిఎంకె ప్రధాన ఆయుధాలుగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. సుప్రీం తీర్పుతమకు ఎక్కువ ఓట్లు సాధించగల ఆయుధంగా ఉపయోగపడుతుందని కూడావారు భావిస్తున్నారు. బిజెపితో అన్నాడిఎంకె పొత్తు దాదాపు కుదిరినట్లే. గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చాలాకాలం నుంచి పోరాడు తున్నాయి. సుప్రీంతీర్పుతో వాటికి కూడా మరింత బలం చేకూరినట్లయింది గనుక, ఆబలం తమిళ నాడు వల్ల వాటికి సమకూరింది గనుక దాదాపు ఏడెని మిది రాష్ట్రాలు స్టాలిన్ నాయకత్వాన్ని బలపరచవచ్చనీ, ఈ కారణంగా ఆయన జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పే అవకాశాలుంటాయనీ అంటున్నారు. బిజెపి వ్యతిరేకనేతలలో కేజ్రీవాల్ బలహీనపడడం, మమతా బెనర్జీ అటు, ఇటుగా ఊగిసలాడడంతో స్టాలిన్ చూపు జాతీయ రాజకీయాలవైపు పడుతోందని కూడా తెలుస్తోంది. కుమారుడు ఉదయనిధికి రాష్ట్ర పగ్గాలు అప్పగించి, తాను జాతీయ రాజకీయాల్లో రాణించాలని స్టాలిన్ వాంఛిస్తున్నట్లుగా ఆయన సన్నిహితులే చెబుతున్నారు. దక్షిణాదికి కేంద్ర పదవుల్లో కీలక భాగం రావాలనీ, ప్రధాని, ఉప ప్రధాని పోస్టులలో ఒకటి దక్షిణాదికే ఇవ్వాలని చేస్తున్న డిమాండ్లను బట్టి చూస్తే స్టాలిన్ భవిష్యత్తు వ్యూహమేమిటో తేలికగానే విశదమవుతుంది. ఏది ఏమైనా, సుప్రీం తీర్పునకు ముందు, తర్వాత స్టాలిన్ కు అన్నీ మంచి శకునాలే కనిపిస్తున్నాయనిపిస్తుంది. 'స్టాలిన్ వ్యాప్తి' ని ఎదుర్కొనడానికి బిజెపి ఇక ఎటువంటి వ్యూహ రచన చేస్తుందో చూడాలి. ●

---

గ్లోబల్

ఇథియోపియా

## అంతంలేని అంతర్గత పోరు!

**గన్ని మోహన్**

తూర్పు ఆఫ్రికా దేశం ఇథియోపియా అంతర్గత సంక్షోభంతో అట్టుడికిపోతోంది. తిరుగుబాటు దళాలతో నిత్యం ప్రభుత్వ ఆధ్వర్యంలోని సైనిక దళాలు పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయినా కూడా ఇప్పటికీ ఎక్కడో ఒకప్రాంతంలో తిరుగుబాటు జరగడం, అమాయక ప్రజలను పొట్టనపెట్టుకోవడం జరుగుతోంది. తిరుగుబాటు దళాల్లో అత్యంత ప్రముఖంగా ఉన్నఫానో గ్రూపు, అమ్‌హరా ప్రాంతంలోని ప్రభుత్వ దళాలకు మధ్య పోరు మరింతగా జరుగుతోంది. నిజానికి ఎరిత్రియా,డిజిబౌటి,సోమాలియా, కెన్యా, దక్షిణసూడాన్, సూడాన్‌లతో సరిహద్దులు కలిగి ఉన్న ఈ దేశంలో మహాఅయితే 13.50 కోట్లమంది జనాభా. భారత్‌లోని పెద్దరాష్ట్రంలోని ఒక పెద్ద జిల్లా అంతకూడా ఉండదు. అయితే విస్తీర్ణం, వైశాల్యంపరంగా ఆఫ్రికా ఖండంలోనే ఎక్కువ భాగం ఉండటంతో ఈ దేశంలో అంతర్గత ముసలం కూడా అదేస్థాయిలోపెరిగింది. పైగా పొరుగుననే ఉన్న దేశాల్లో నిరంతరం సాయుధ పోరాటాలే కొనసాగుతున్న వైనం ఈ దేశానికి కూడా వ్యాపించింది. వాస్తవానికి ఇథియోపియాలో అతిపెద్ద గ్రూపుగా ఉన్న అమ్హారప్రాంత దళంజాతీయ రాజకీయాలపై ఆధిపత్యం చెలాయించింది. తిరుగుబాటుదారుల్లో చాలా మంది మళ్లీ అధికారంలోకి రావాలన్న బలమైన కోరికతో తమకు వ్యతిరేక గ్రూపులతో నిత్యం పోరాటాలు చేస్తున్నారు. 2016లోనే జరిగిన ప్రభుత్వ వ్యతి రేక నిరసనల సమయంలో ఫానో ఆవిర్భావం జరిగింది. ఇక అప్పటి నుంచి కూడా అతిపెద్ద గ్రూపుగా ఉన్న అమ్హారా గ్రూపు పోరాటం మరింత ఉధృతం చేసింది. రానురాను శాంతి ఒప్పందాలను చేసుకుని ఇథియోపియాలో ప్రజా స్వామ్యయుత పాలనను కొనసాగించాలని భా వించినా ఇప్పటికీ తిరుగుబాట్ల మధ్యనే దేశప్రజ లు కొట్టుమిట్టాడుతున్నారు. 22 మిలియన్ల జనాభా ఉన్న పర్వతప్రాంతం అమ్హారాలో 80 శాతానికిపైగా ఇప్పుడు తిరుగుబాటు తెగ ఫానో నియంత్రణలోకి వచ్చింది. అమ్హారాస్ డిప్యూటీ హెడ్ మాత్రం ఖండిస్తూ మొత్తం 4174 ఉప జిల్లాల్లో 2225ప్రాంతాలను ఫానోనుంచి విముక్తి చేసామని చెప్పుకొచ్చారు. ఏదిఏలా ఉన్నా ఫానో అమ్హారా ప్రాంతంలో దాడులు ముమ్మరం చేయడంతో ప్రభుత్వదళాలు వాటిని కఠినంగా అణిచివేసాయి. హిట్ అండ్ రన్ పద్ధతిలో గెరిల్లా పోరాటాలు ఇథియోపియాలో సర్వసాధారణం అయిపోయా యి. ప్రధాన రోడ్లపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తిరుగుబాటు దళాలను ప్రభుత్వ నియంత్రిత ఏజెన్సీలు కట్టుదిట్టం చేస్తున్నా ఎప్పటికప్పుడు అశాంతినే ఈ గ్రూపులు రాజేస్తున్నాయి. ఒక్క ఏడాదికాలంలోనే ఫానో, ప్రభుత్వదళాల మధ్య 270సార్లు దాడులు జరిగాయి. అత్యంత కీలకమైన అమ్హారా ప్రాంతంలో వైద్యులు, ఆరోగ్య సంస్థలే టార్గెట్‌గా డజనుకుపైగా దాడులుకూడా జరిగాయి. అత్యంత కీలకమైన ఈ ప్రాంతంలో 3600 వరకూ ఉన్న స్కూళ్లు మూసి వేసారు.



అబ్బీ అహ్మద్

ప్రభుత్వసంస్థలు, గోదాములను దోచు కున్నారు. పిల్లలు పాఠశాల విద్యకు దూరం అయ్యారు. గతఏడాది 2.3 మిలియన్ల మందికి ఆహార సాయం అవసరమైంది. ఆకలి దప్పులు తట్టుకోలేని నిరుపేద కుటుంబాలు వలసలుపోయాయి. ఇప్పటికీ ఆహారకొరత ఆ దేశాన్ని పట్టిపీడిస్తోంది. ఐక్యరాజ్యసమితి మానవతా సాయం విభాగంతో పాటు, అంతర్జాతీయ శాంతి పరిరక్షక దళాల నుంచికూడా సాయం అందించేందుకు ముందుకువచ్చాయి. అయినా కూడా ఈ అంతర్గత సంక్షోభం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాల నుంచి తిరుగుబాటు గ్రూపులు రాజకీయ ఆధిపత్యం కోసం చేస్తున్న పోరాటం కావడంతో ప్రజలు ఇప్పుడు విషమ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కాల్పులమోతకు ఈదేశంలో ప్రజలు అలవాటు పడిపోయారు. ఆహారం కోసం ప్రజలకు వలసలు తప్పనిసరి అయ్యాయి. ఇరుగు పొరుగు దేశాల్లో కూడా జీవనోపాధి కష్టమే అవుతోంది. అక్కడ కూడా ఇలాంటి పోరాటాలే ఉండటంతో ఇథియోపియా ఒకవిధంగా చెప్పాలంటే తిరుగు బాట్ల చట్రంలో నలుగుతోంది. ఇప్పుడు ఫానో తిరుగుబాటును అణిచివేసేందుకు ఇథియోపియా సైన్యం కఠినకార్యాచరణ అమలు చేయడంతో విమర్శలు కూడా అదే స్థాయిలో వెల్లువెత్తాయి. డ్రోన్‌దాడులు చేయడం ప్రారంభించింది. టెక్నాల జీసాయంతో ఫానో సానుభూతిపరులను గుర్తించి అంతంచేయడం, లేదా వారిని అదృశ్యంచేయడం వంటి చర్యలకు పాల్పడిందన్న విమర్శలు పెరిగి పోయాయి. ఇథియోపియా సైనికులు, అనుబంధ మిలీషి యాలు దాడులు ఒక్క ఏడాదిలోనే అమ్హారా ప్రాంతంలో 13సార్లు మూకుమ్మడి దాడులుచేసాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్‌రైట్స్ వాచ్ వంటి సంస్థలు వీటిని తీవ్రంగా ఖండిస్తున్నా తిరుగుబాటు అణిచివేయాలంటే కఠినకార్యాచరణ కొంత అవసరం అవుతుందని చెపుతూ వస్తోంది. అణిచివేత పేరుతో సైన్యం అమ్హారా ప్రాంతీయ రాజధాని మెరావిలో ఇంటింటికీ వెళ్లి అమాయక పౌరులను బయటికి లాక్కొచ్చి మరీ కాల్చివేసాయని ఈసంస్థలు చెప్పాయి. తిరుగుబాటు అణిచివేత ఒక్కటేలక్ష్యంగా ప్రధాని అబ్బీ అహ్మద్ ముందుకు వెళ్లినా అంతర్గత పోరును అంతం చేయాలంటే శాంతిచర్చలు అవసరమని కూడా భావించి ఫానోగ్రూపులతో చర్చలు జరి పారు. అయితే ఎలాంటి పురోగతి లేకపోగా పరి స్థితి మరింత అదుపుతప్పింది. అమ్హారా ప్రాంతంలో ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్న యువతను ఫానో తన మిలిటరీ కింద నియామకాలు చేపడుతుండటంతో ప్రభుత్వ సైన్యానికి కఠిన అణచివేత అనివార్యమైంది. ఇపుడు తూర్పు ఆఫ్రికా దేశంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ అంతర్గతపోరును అంతం చేయాలంటే కొంతకాలం పాటు సైనికపాలన అవసరమని దేశప్రజలే చెపుతున్నారు. అయితే చర్చలు సంప్రదింపులు దశ ముగి సిందని,ఇక అణిచివేత ఒక్కటే మార్గమని చెపుతున్న ప్రధాని అబ్బిఅహ్మద్ ఎంతమేర సఫలీకృతం అవుతారన్నది సందేహమే. ●

---

## ట్రంప్ పన్నులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు



డాక్టర్
కత్తి పద్మారావు

డొనాల్డ్ ట్రంప్ అధికారానికి వచ్చిన తర్వాత ఆయన దుందుడుకు చర్యలకు అమెరికా అంతర్గతంగానూ, అమెరికా బయట దేశాలు అతలాకుతలం అవుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రపంచానికి అమెరికా మరింత వేగంగా దూరమైపోతోంది. ఆర్థిక, విదేశాంగ విధానాలూ, సైనిక వ్యూహంలో మార్పులువస్తున్నాయి. ట్రంప్ నేడుప్రపంచ దేశాలన్నింటిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటున్నారు. పనామా కాల్వను, గ్రీన్లాండ్ను స్వాధీనం చేసుకుంటామన్నారు.కెనడా, మెక్సికోలు తమ దేశంలో కలసిపోవాలనీ, గాజా నుంచి పాలస్తీనీయులు వెళ్లిపోవాలనీ వ్యాఖ్యానించారు. అమెరికా నుంచి వలసదారులను వెళ్లగొడతామంటూ గగ్గోలు రేపారు. ఇజ్రాయేల్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నందుకు ఏకంగా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనే ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు ట్రంప్! ఉక్రెయిన్‌కు సాయంచేస్తూపోతే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందనడం, ఇంతవరకు చేసిన సాయానికి ప్రతిగా ఆ దేశంలోని అరుదైన ఖనిజవనరులను తమకివ్వాలని ఆయన డిమాండ్ చేయడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది. అన్ని దేశాల మీద సుంకాలు విధిస్తున్న విధానానికి ప్రపంచ దేశాలు అన్నికూడా విస్తుపోతున్నాయి. 2420-25న బుధవారం నాడు ప్రపంచ దేశాలు అన్నికూడా విస్తుపోయేటట్లు వాషింగ్టన్లో ఈ ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌బాంబుపేల్చారు. అనుకున్నట్లుగా విదేశీ ఉత్పత్తులపై భారీగా సుంకాలు వడ్డించారు. భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. వియత్నాం ఉత్పత్తులపై 46 శాతం, చైనాపై 34శాతం, యూరోపియన్ యూనియన్ (ఈయూ)పై 20శాతం, స్విట్జర్లాండ్పై 31, తైవాన్పై 32, జపాన్పై 24, యూకేపై 10 శాతం సుంకాలను ఖరారు చేశారు. అన్నిదేశాల నుంచి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్ పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఏప్రిల్ 2వ తేదీని విముక్తి దినంగా ప్రకటించిన ట్రంప్ బుధవారం వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడారు నిజానికి అమెరికా తెల్ల భవనంపైకి ఎంతో మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడినట్టుగా కనిపించినా దాని అంతర్గతంగా అది అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను కొల్లగొడుతూనే వస్తుంది. ఈ విషయంగా ఆయన పన్నులు ప్రకటించకముందే ప్రపంచ దేశాల ఆర్థిక శాస్త్రవేత్తలంతా అనేకరూపాల్లో ఈ విషయాలను వెల్లడిస్తూనేవచ్చారు.వారు ఈవిధానాల వల్ల అమెరికా కూడా ఒంటరైపోతుందని, అమెరికాలోని ప్రజలు కూడా సంక్షోభానికి గురి అవుతారని ఒకవారంగా అనేక విశ్లేషణలు ఇలా వెలువడుతూనే వచ్చాయి. ట్రంప్ ఈసారి 1.4 లక్షల కోట్లడాలర్ల విలువైన సుంకాలను పెంచేందుకు రంగం సిద్ధం చేస్తుండటం ఇండియానే కాదు, మొత్తం ప్రపంచ ఆర్థిక రంగాన్నే తీవ్రంగా ప్రభావితం చేయనుంది! విదేశాల నుంచి అమెరికా చేసుకున్న మొత్తం దిగుమతుల విలువ నిరుడు 6.6శాతం మేర పెరిగి 4.1 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. అదే సమయంలో ఆ దేశ వస్తుసేవల ఎగుమతులేమో 3.2 లక్షల కోట్లడాలర్లకే పరిమితమయ్యాయి. చైనా, వియత్నాం, మెక్సికో, తైవాన్,జపాన్, కెనడా,దక్షిణకొరియా, ఇండియా, థాయిలాండ్ తదితరాలతో పాటు యూరోపియన్ యూనియన్ దేశాలతోనూ అమెరికాకు భారీ వాణిజ్యలోటు ఉంది. దాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై ప్రతీకార సుంకాల ద్వారా వేల కోట్ల డాలర్ల అదనపు ఆదాయాన్ని రాబట్టాలని భావిస్తున్నారు. తన ఎన్నికల వాగ్దానమైన పన్నుల కోతలను అమలు చేయడానికి ఈ నిధులను వినియోగించుకోవాలన్నది ఆయన ఆలోచనగా చెబుతున్నారు. కానీ, ఆక్రమంలో ఆయన అమెరికాను ఏకాకిని చేస్తున్నారు. ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలను ఎదుర్కోవడానికి చైనా,జపాన్, దక్షిణ కొరియా ఏకతాటిపైకి వస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈయూ దేశాలు సైతం ప్రతి స్పందించడానికి సంసిద్ధమవుతున్నాయి. ఏతావాతా అగ్రరాజ్య పరపతిని పణంగా పెట్టి మరీ ట్రంప్




ఆడుతున్న సుంకాల చదరంగం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో చూడాలి! దగ్గర దగ్గర ప్రపంచంలో ఉన్న ఏ ఆర్థిక మేధావి కూడా అమెరికాకు అనుకూలంగా ఒక్కవాక్యం కూడా రాయడం లేదు అనేది స్పష్టమైన అంశం. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతవిదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జయశంకర్ హాజరయ్యాడు. అనేక విషయాలను ఆయన గమనించారు. అమెరికా అధ్యక్షుడు జె.డి.వాన్సనూ భేటీ అయ్యారు. ఇంకా అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ సంస్థల డైరెక్టర్ తులసీగాబర్ట్, ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి, జాతీయ భద్రతా సలహాదారు మైకేల్ వాల్ట్ తదితర ముఖ్యులతో సమావేశమయ్యారు. వీరందరు కలిశాక ట్రంప్ మనస్సులో ఉన్న విషయాలను జయశంకర్ కొంత అవగాహన చేసుకున్నాడు. దానిలో ముఖ్యమైనది అమెరికాకు పూర్వవైభవం తేవాలంటే ఇతరదేశాలకు, దిగుమతులకు ఎక్కువ సుంకాలు పెంచాలని అభిప్రాయపడుతున్నట్టు మన విదేశాంగమంత్రి గమనించారు.నిజానికిఅమెరికాతో వాణిజ్యం సాగిస్తున్న పది ప్రధాన దేశాల్లో ఇండియా ఒకటి.అంతేకాక ఇప్పుడుఅమెరికా అధ్యక్షునిపై అక్కడ వాణిజ్యసంస్థల భాగస్వామ్యం ఒత్తిడి కూడా బలంగానే ఉంది. భాగస్వామ్య దేశాల చట్టవ్యతిరేక వాణిజ్య పద్ధతులపై యుఎస్టిఆర్ ఇటీవల సమీక్షచేపట్టిన సంగతి తెలిసిందే. భారత వినియోగదారులకు అవసరమైన ఔషధాలను తక్కువ ధరలకు పొందేందుకు వీలుగా ఆరోగ్యసంరక్షణ రంగంలో వాణిజ్యాన్నిపెట్టుబడులను ప్రోత్సహించేలా ఔషధతయారీ ఉత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాలను తగ్గించాలని అమెరికాలోని అతి పెద్ద వాణిజ్య సంప్రదింపులసంస్థ యుఎస్ఎస్సిసి కోరింది. ప్రపంచ సరఫరా గొలుసును బలోపేతం చేసే ఔషధ తయారీకి రెండవస్థానంలోకి అనుమతించే నిబంధనలను చేర్చడానికి అవసరమైన వాణిజ్య ఒప్పందాన్ని కూడా కోరింది. పేటెంట్ పొందిన మందులు, స్టెంట్లు, మోకాలి ఇంప్లాట్స్ వంటి వైద్య పరికరాలపై జాతీయ ప్రాముఖ్య మెడిసిన్స్ జాబితా కింద ధరల నియంత్రణను, భారత్లో మెడిసిన్ తయారీ ఉత్పత్తుల పెట్టుబడులను నిరోధించే వాణిజ్య విధానాలను, నకిలీ మెడిసిన్ ముప్పును కూడా యుఎస్సిసి ప్రస్తావించింది. అమెరికన్ కంపెనీల లాభదాయకతను ప్రతికూలంగా ప్రభావితం చేసే సిన్ /డిమెరిట్ వస్తువుల వర్గీకరణ కింద ఆల్కహాల్ లేని పానీయాలపై 28 శాతం జిఎస్టిని తగ్గించాలని యుఎస్ సిసి కోరింది. వివిధ దేశాల్లో అమెరికా తయారీ మోటార్సైకిల్స్ దిగుమతి సుంకాలు అసమానతను హార్లే డేవిడ్సన్ కంపెనీ ప్రస్తావించింది. మోటార్సైకిల్సపై యూరోపియన్ యూనియన్లో 68 శాతం సుంకం చెల్లిస్తుండగా, బ్రెజిల్లో 18శాతం, థాయిలాండ్లో 60శాతం ఉండగా, భారత్లో ఈ సుంకం రేటు100 శాతంగా ఉందని స్పష్టంచేసింది.అమెరికా నిజానికి ప్రపంచ దేశాలకు ఎన్నో సాంకేతిక అంశాలను, సాంస్కృతిక విస్తృత అంశాలను నేర్పిందనే వాదన కూడా ఉంది. ట్రంప్ పాలనలోని అమెరికా ఫస్ట్ విధానం అమెరికా ప్రయోజనాలనే అన్నింటికంటే ముందు ఉంచడానికి ప్రయత్నిస్తుంది. 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల తీర్పును రద్దు చేయడానికి లేదా కళంకం లేని న్యాయ వ్యవస్థపై దాడి చేయడానికి అమెరికా అధ్యక్షుడు చేసినప్రయత్నం ప్రజాస్వామ్యంలోని ముఖ్యమైన వ్యవస్థలను దుర్బలం చేసింది. ఈక్రమంలో మనంఆలోచించినట్లయితే ఆయన పెంచే పన్నుల వల్ల ప్రపంచ వాణిజ్య వ్యవస్థే అల్లకల్లోలం అవుతుందని అనక తప్పదు. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ సృష్టించిన సుంకాల పెంపువివాదం ప్రపంచ విపణిలో అమెరికా ఆధిపత్యాన్ని పెంచేందుకేనన్నది సుస్పష్టం. పర్యవసానంగా వివిధ దేశాల మార్కెట్లలో అమెరికా కంపెనీలు ప్రవేశిస్తాయి. తద్వారా అమెరికా కంపెనీల లాభాలు పెరుగుతాయి. ట్రంప్ దుందుడుకు విధానాల వల్ల అమెరికా ఆర్థికవ్యవస్థే అతలాకుతలమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మార్చి10న అమెరికా స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల మేర సంపద విలువ ఆవిరైంది.దీనికితోడు ఉద్యోగుల తొలగింపు, పొదుపు పేరుతో ప్రభుత్వ వ్యయానికి విధిస్తున్న పరిమితులు మార్కెట్ను కుంగదీస్తున్నాయి. భారతదేశం ఇలాంటి ఒడిదు దుకులను ఎన్నింటినో ఎదుర్కొంది. ఎంతో మంది ప్రపంచ నియంతలను చూసింది. ఈనాడు భారతదేశం చేయాల్సిన పని దేశీయ సంపదను పెంచుకోవడం చైనా, జర్మనీ, జపాన్, ఫ్రాన్స్, కెనడా వంటి దేశాలతో సంబంధాలను మరింతగా మెరుగుపరచుకోవాలి. ●

## డ్రైయిన్లలో పూడికతీత పనులు పక్కాగా నిర్వహించాలి : కమిషనర్

గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్12,ప్రభాతవార్త : గుంటూరు నగర పరిధిలో ప్రధాన ఔట్ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు వేగవంతం చేసి, వెంటనే పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఇంజినీరింగ్ అధికారులను



ఆదేశించారు. శనివారం కమీషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా విద్యానగర్, నగరాలు, గోరంట్ల, రెడ్డి పాలెం తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులను మరియు ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులు, భవన నిర్మాణ అనుమతులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.గుంటూరు నగరంలో ప్రధాన డ్రైన్లతో పాటు అంతర్గత రోడ్లలోని డ్రైన్లలోని పూడికతీత పనులు పక్కాగా నిర్వహించాలని, వీటితోపాటు తొలగింపు పనులను ప్రత్యేక డ్రైవ్ మోడ్ లో చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలం రాకముందే నగరంలోని ప్రధాన రహదారులు మరియు అంతర్గత రోడ్లలోని డ్రైన్లలో పూర్తి స్థాయిలో పూడికతీత పనులు పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని, డ్రైన్లల పై ఉన్న ర్యాంపులను తొలగించి నూరు శాతం పూడికతీత జరగాలన్నారు. పనులు చేపట్టకముందు, జరిగిన పిదప ఫోటోలు మరియు స్థానికుల సంతకాల వివరాలు అంచనాలతో పొందుపరచాలన్నారు. స్థానికులకు అసౌకర్యం కలుగకుండా తొలగించిన పూడికను వెంటనే తరలించాలన్నారు. డ్రైన్ ఎండ్ వరకు పూడిక తీసేలాగా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి సిఫారసు చేసిన వాటికే బిల్లుల చెల్లింపులు ఉంటా యన్నారు. సిల్ట్ తొలగింపు పనులను ఇంజనీరింగ్ మరియు ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో చేయాలన్నారు.నగరంలో చెత్తకుప్పలు తొలగింపు లో జాపయం జరుగుట పై ప్రజల నుండి అనేక పిర్యాదులు వస్తున్నాయని, గత వారం నుండి నైట్ శానిటేషన్ ద్వారా ప్రధాన రోడ్ల స్వీపింగ్ పనులు ప్రారంభించామని, వార్డులలో ఉన్న చేత్తకుప్పలు కనపడకుండా ఎప్పటికప్పుడు తరలించాలన్నరు.అనంతరం విద్యానగర్ లో భవన నిర్మాణ ఓ.సి లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు జరగాలని, అనుమతి పొందిన ప్లాన్ డీవియేషణ్ అయితే ఓ.సి లకు అనుమతి ఇవ్వడం జరగదన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అనధికార నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షణచేయాలనిఆదేశించారు. పర్యట నలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వర రావు, ఏ.సి.పి రెహమాన్, యస్.యస్ లు సోమశేఖర్, ఐజాక్, టి.పి.యస్‌లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అవినీతిమయం కూటమి ప్రభుత్వం

### - జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ చిట్టా



సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలు గడిచింది. ఈ పది మాసాల పాలనంతా అవినీతిలో కూరుకుపోయిందని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, సీనియర్ న్యాయవాది, వైకాపా సీనియర్ నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై రహస్య సర్వే చేయించుకోవడంలో ఉన్న మతలబు ఏమిటో చెప్పాలన్నారు. ఈ సర్వేలో వారి ప్రభుత్వం మీద - పరిపాలన పనితీరు మీద అనుమానాలు ఎక్కువై సతమతమౌతున్నట్లు అర్థమవుతుందన్నారు. ఈ నేపథ్యంలో శాసనసభ్యులను కాపాడుకుంటారా లేక పరిపాలన ప్రజలపై మనసు పెడతారా అనేది సిఎం నిర్ణయానికి, విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఒక ప్రక్క మా పార్టీ అధ్యక్షులు ప్రజల్లోకి వస్తున్నప్పుడు ప్రజా వాహిని వెల్లువెత్తుతుందని అది ముఖ్యమంత్రి మనస్సు ను కలచివేస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకుడైన జగన్‌మోహన్‌రెడ్డి గురించి ఆలోచించాలా, లేదా..శాసనసభ్యులు పనితీరు గురించి చర్యలు తీసుకోవాలా, మంత్రుల ఉద్వాసన ఎవరెవరికో అని తెల్చుకోవాలా అనే మీమాంసలో ముఖ్యమంత్రి ఉన్నారని చిట్టా విజయభాస్కరరెడ్డి అన్నారు.





## 15 నుండి జూన్14 వరకు సముద్రంలో చేపలవేట నిషేదం



నిజాంపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు నిజాంపట్నం సముద్రంలో చేపలవేటను నిషేదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మత్స్యశాఖ ఎఫ్‌డిఓ సాయిసందీప్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సముద్ర జలాల్లో చేప, రొయ్యల జాతుల సంతానోత్పత్తి కాలమైనందున తల్లి చేపలు, తల్లి రొయ్యలను సంరక్షించటం కోసం సముద్ర ఉత్తత్తులపై వేట నిషేదం అమలు చేస్తున్నారని తెలిపారు. వేట నిషేద సమయంలో మత్స్యకారులు ఎవరూ సముద్రజలాల్లో యాంత్రిక పడవల ద్వారా చేపల, రొయ్యల వేట చేయకుండా సహకరించాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే బోట్లను, బోట్లలో ఉండే మత్స్యసంపదను స్వాధీనం చేసుకోవటమేకాకుండా, జరిమానా విధిస్తామని చెప్పారు. డీజిల్ ఆయిల్ రాయితీని, అన్నిరకాల రాయితీ సౌకర్యాలను నిలిపివేస్తారన్నారు. పోలీస్,రెవెన్యూ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేస్తారన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శారదా విద్యాసంస్థల విజయ భేరీ

అమరావతి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శారదా విద్యాసంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారు. 470 మార్కులకు గాను 466 మార్కులు జూనియర్ ఇంటర్ ఫలితాల్లో సాధించి అత్యధిక స్కోరు సొంతం చేసుకున్నారు.. సీనియర్ విద్యార్థుల్లో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. ఈ సందర్భంగా శారద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై. రమేష్ బాబు మాట్లాడుతూ ఇప్పటి పోటీ ప్రపంచంలో మంచి

మార్కులు సాధించాలంటే విద్యార్థులు,, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాత్ర చాలా కీలకమని అన్నారు. పరిమిత విద్యార్థులతో ఇంటర్ ఫలితాలలో శారద కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపటం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదా దేవి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చక్కని ప్రణాళికతో మారుతున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలతో ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాల సాధన అధ్యయంగా శారద విద్యా సంస్థలు పనిచేస్తున్నాయని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలిగితే ప్రయత్నాలు నిత్యం జరుగుతాయని కళాశాల సలహాదారు ఈఎస్ఆర్కే ప్రసాద్ అన్నారు .కళాశాల జీయం జివి రావు మాట్లాడుతూ వారాంతపు, మాసాంతపు పరీక్షల నిర్వహణ, సందేహాలను నివృత్తి , పరీక్షల ఒత్తిడి లేకుండా రాయటానికి దోహదపడుతున్నా యన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు మంచి భవిష్యత్తును రూపొందించడానికి ఉపయోగ పడుతు న్నాయని ఆయన వివరించారు.ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఎంపీసీ విద్యార్థులు ఐ. ప్రజ్ఞ 470 మార్కులు గాను 466 మార్కులు ,బి శృతి 465 మార్కులు, పివీఎస్ వర్శిని 465 మార్కులు, ఎం దేవ హర్షిని 465 మార్కులు, జే శ్వేత 465 మార్కులు, సిహెచ్ శ్రీనిధి 465 మార్కులు, సాధించారు. జూనియర్ బైపిసి విద్యార్థులు ఐ. నమృత 440 మార్కులు గాను 436 మార్కులు, ఎం కృష్ణ ప్రశాంత్ 434 మార్కులు ,కే గాయత్రి 433 మార్కులు, షేక్ అఫియా సఫీన్ 433 మార్కులు సాధించారని జీఎం జివి రావు వివరించారు. సీనియర్ విద్యార్థులు కే .యక్షిత 1000 మార్కులకు గాను 989 మార్కులు, జి రసజ్ఞ 989 మార్కులు, వి.శ్రీ కృతాంజలి 987 మార్కులు, బి. శ్రావణి 987 మార్కులు ఈ యశస్విని 984 మార్కులు, జి.అమల్ జాసన్ 984 మార్కులు,టి శేషశాయి గణేష్ 984 మార్కులు, దీన దయాల్ రేవంత్ 984 మార్కులు, బి నాగదీపిక 983 మార్కులు, కే వర్ణిక 983 మార్కులు సాధించారని జీఎం జివి రావు వివరించారు.

## ఆకట్టుకున్న విద్వాన్ వినయ్ శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు కల రల్,ఏప్రిల్ 12,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో శ్రీభక్త జ్ఞానానంద తీర్థ (శ్రీ ఓగిరాల వీర రాఘవ శర్మ) ఆరాధన సంగీత ఉత్సవం జరిగింది.కార్యక్రమాలను డాక్టర్ లలిత్ ప్రకాష్‌చంద్ర,అతిథులు,సంస్థ వారు,ఆలయపాలకమండలి వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్వాన్ వినయ్ నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి శ్రావ్యంగా సాగింది.వీరికి వయోలిన్ పై గాయత్రీ విభావరి,చెన్నై,మృదంగంపై బీరక సురేష్‌బాబు వాయిద్య సహకారాన్ని అందించారు.సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సీ గుంటూరు ఆలపాటి రాజేంద్రప్రసాద్,గౌరవాతిధిగా ఎక్స్ చీఫ్ జీయో ఫిసిస్ట్,ఓయెన్‌జిసి,గుంటూరు ఓగిరాల రామకృష్ణ,సంస్థవారు విద్వాన్ ఎస్ఆర్ వినయ్,బెంగళూరు వారికి శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ మెమోరియల్ అవార్డును అందించి ఘనంగా సత్కరించారు.

# అమరావతి వార్త

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జీ కలెక్టరు

గుంటూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త : తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను శనివారం సాయంత్రం జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ,గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు తో కలసి పరిశీలించారు.ఏప్రిల్ 14వ తేది సీఎం చంద్రబాబు పొన్నెకల్లు గ్రామంలో ని ఎస్సీ కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళి అర్పిస్తారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌ను ఇన్‌చార్జీ కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలోపాల్గొనే అతిథులకు,స్థానిక ప్రజలకు స్నాక్స్,మంచినీరు లాంటివి అందించేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్రంలో పేదరికం లేకుండా రూపుమాపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన పి4 మార్గదర్శ ,బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో కార్యక్రమం జరగనున్నందున



అందుకు తగ్గ ఏర్పాట్లును సజావుగా పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ,ఎస్ఈఆర్ డబ్ల్యూ ఎస్‌బ్రహ్మయ్య,డిపిఓ నాగసాయి,డిఈ ఆర్ అండ్ బి చిన్నయ్య,తాడికొండ ఎంపిడివో సమతావాణి,తహసీల్దార్ మెహర్ కుమార్,ఆర్ఐ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా : కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్12,ప్రభాతవార్త : స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నిర్వహణకు త్వరలో తేదీలను ఖరారు చేస్తామని, గుంటూరు నగరం మరియు గుంటూరు జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు మరొకసారి శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని సచివాలయాల్లో క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టేషన్ చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో నగరంలో 10వ తరగతి పైన చదివిన నిరుద్యోగ



యువతకు వారి అర్హతకు తగిన విధంగా ఉండేలా షుమారు 50 కంపెనీల నుండి ఉద్యోగాలు అందించేలా గుంటూరులో యన్.టి.ఆర్ క్రీడాప్రాంగణం నందు ఈ నెలలో మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇప్పటికే 2600 మంది క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వారికి వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిపుణుల బృందంతో శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఎక్కువమంది నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించేందుకు గడువు పెంచామని, సుమారు 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. రిజిస్టర్ చేయించుకొని శిక్షణకు హాజరు కాని వారికి మరియు నూతనంగా రిజిస్టర్ చేయించుకొనే వారి కొరకు వచ్చే వారంలో శిక్షణా తరగతులు నిర్వహించి, మెగా జాబు మేళా నిర్వహించిన పిదప మెగా జాబు మేళా తేదీ ప్రకటిస్తామన్నారు.ఐటి, నాన్ ఐటి, బ్యాంకింగ్, ఫార్మసీ, నర్సింగ్ రంగాల్లోని వివిధ కంపెనీలు నిర్వహించే ఉద్యోగాల కల్పనకు ఆసక్తి కనబరస్తున్నాయని, నగరంలో ఆసక్తి కల్గిన నిరుద్యోగ యువత తమకు అందుబాటులోని వార్డ్ సచివాలయంలో క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్టేషన్ చేసుకోవాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో చండీహోమం

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 12,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బొల్లేపల్లి సత్యనారా యణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగా



నికి,నవగ్రహాలకు విశేషాభిషేకాలు,అర్చనలు రుద్ర,లక్ష్మీగణపతి, చండీహోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య,ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కొండవీటి కళా పరిషత్ నాటకోత్సవాలు

యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలో శనివారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించుతున్న కొండవీటి కళాపరిషత్ 26వ జాతీయ స్థాయి అహ్వాన నాటికల పోటీలు ఘనంగా ప్రారంభమైనాయి. నాటకోత్సవాలకు ముఖ్య




అతిధిగా విచ్చేసిన తెలుగు నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ జ్యోతి ప్రదీపనం, డైరెక్టర్ పీపుల్స్ డ్రామా, పుడమి మైన్స్ ముత్తవరపు అరుణ కుమారి నటరాజ పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత నిర్వహించిన నాటిక సౌజన్య కళా స్రవంతి ఉత్తరాంధ్ర వారి దేవరాగం నాటిక, మూలకథ సలీం, నాటరీకరణ, దర్శకత్వం కెకె ఎల్ స్వామి, రక్త సంబంధాలు, పేగు బంధాలు, అనుబంధాలు అనే మానవ సంబంధాలు.. మనిషి సహజ లక్షణాలు వీటన్నింటిని మించిన బంధం మనిషి నుండి మరో మనిషికి జన్మినిచ్చిన కణబంధం. ఇది చాలా బలమైంది. ఇది తల్లిదండ్రులకి వారి సంతానానికి మాత్రమే పరిమితం. పరస్పరాధీనం. ఈబంధం విచ్చిన్నమైతే తల్లిదండ్రులకి వృద్ధాప్యం శాపం అవుతుంది. విడవకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉండే అ వృద్ధాప్యమే అ తల్లిదండ్రులకి మధురమైన మలిదశలోని బాల్యం అవుతుంది. అని చెప్పడమే ఈ దేవరాగం నాటిక సారాంశం. అనంతరం ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్ నాటిక. రచన,దర్శకత్వం చెరుకూరి సాంబశివరావు. మూడవ నాటిక అమరావవతి ఆర్ట్స్ గుంటూరు వారి చిగురు మేఘం నాటిక. రచన కావూరి సత్యనారాయణ, దర్శకత్వం ఏపూరి హరిబాబు నిర్వహణలో ప్రదర్శించారు. నాటికలు అధ్యంతం అహుతులను అలరింపజేసాయి. అనంతరం జరిన సమావేశంలో సభా అధ్యక్షులుగా కట్టా శ్రీహరిరావు కొండవీటి కళాపరిషత్ లింగారావుపాలెం, మరియు మరో ముఖ్య అతిధి డిఎస్‌పి సిఐడి గుంటూరు గోలి లక్ష్మయ్య, ముఖ్య అతిధులు పఠాన్ జ్యూయలర్స్ చిలకలూరిపేట పఠాన్ సుభాని, స్టేట్ బ్యాంకు మేనేజర్ యడ్లపాడు జక్కుల సుధాకర్, లింగారావుపాలెం గ్రామానికి చెందిన దండా వీరాంజనేయులు, నాటక సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, నాటక సమాఖ్య కార్యదర్శి జువ్వాది దాసరధి శ్రీనివాస్, రంగస్థల నటులు ద్వాదశి చంద్రశేఖర్, గ్రామానికి చెందిన అలోకం అమరలింగస్వామి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి కొడవీటి కళా పరిషత్ కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

# ఘనంగా రథోత్సవం

పొన్నూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: శ్రీ చెన్నకేశవస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా5వరోజైన శనివారం ఉదయం కళ్యాణమూర్తులైన శ్రీ భూనీలా రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ చెన్నకేశవస్వామివారి వాహన సేవలలో విశిష్టమైన గరుడవాహనంపై మండల పరిధిలోని ములుకుదురు గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తి, పరాక్రమము, సేవానిరతి, చంచలమైన విశ్వాసము కలిగి స్వామి వారికి



అవసరతకు తగినట్లు ప్రవర్తించదగినవాడు గరుత్మంతుడు. ఆయన స్వామివారిని తన భుజములపై పెట్టుకుని వెళ్ళుటకు అమితానందం చెందుతాడు. సర్పదోషములు కలిగినవారు గరుడుని పూజించినచో ఆదోషములు రహితమగును. అటువంటి గరుడవాహన సేవను దర్శించడం సర్వపాపక్షయకరం. తదనంతరం స్వామివారికి విశేషమైనటువంటి రథోత్సవం జరిగింది. శ్రీ చెన్నకేశవస్వామి ఉభయ దేవేరులతో ఆసీనుడై ఉన్న స్వామివారు పురవీధుల్లో వెళ్ళి భక్తులకు కనువిందు చేశాడు. "రథస్త కేశవం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే" అని శాస్త్ర ప్రమాణము. రథారూడుడైన కేశవుని దర్శించిన వారికి పాపము నశించి మరలా జన్మ ఉండదని తెలియుచున్నది. యాజ్ఞీకస్వామి నారాయణం కేశవమూర్తి, అర్చకులు నారాయణం రవికుమార్, అనీల్‌కుమార్ తదితరులు స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీనియర్ అసిస్టెంట్ నందూరి జయదేవ్ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

**రథోత్సవంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు:** రథోత్సవాన్ని తిలకించేందుకు ములుకుదురు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పలువురు ప్రముఖులు హాజరై స్వామివారి రథాన్ని లాగారు. వీరిలో విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి కోటంరాజు జయ రామారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా ప్రపంచ అంతరిక్ష యాత్ర దినోత్సవం

కొండూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రపంచ అంతరిక్షయాత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఈ.జయరామ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముందస్తుగా జయంతి వేడుకలను నిర్వహించారు. భారత ప్రఖ్యాత ఇంజనీర్ స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి మొట్టమొదటిసారిగా



అంతరిక్ష యాత్ర చేసిన యూరిగగారిన్ ఈ రోజును పురస్కరించుకుని ప్రపంచయాత్ర దినోత్సవం జరుపుకుంటూ అంతరిక్ష యాత్ర చేసిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ హెచ్‌ఎం జయరామ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హంస వాహన సేవలో నార సింహుని గ్రామోత్సవం

మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: ంగళగిరి లక్ష్మీ నారసింహుని ఆలయంలో చైత్ర పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం సాయంత్రం హంస వాహన సేవ నిర్వహించారు. ఉత్సవానికి కైంకర్యపరులుగా మంగళగిరికి చెందిన వేదాంతం వెంకటరమణాచార్యులు కుమారులు వ్యవహరించారు. ఉత్సవాన్ని



తిలకించేందుకు భక్తులు భారులు తీరారు. ఆలయ సహాయకమిషనర్ అన్నపరెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు. అనంతరం పురవీధుల యందు మేళతాళాలు కనకతప్పెట్లు, బాణాసంచా కాల్పుల నడుమ స్వామివారి గ్రామోత్సవం కన్నులపండువగా నిర్వహించారు

## ఎంపిని విమర్శించే స్థాయి రామకృష్ణారెడ్డికి లేదు: ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణ దేవరాయలును విమర్శించే స్థాయి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం స్థానిక తెదేపా



కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్నాడు అభివృద్ధికి ఎంపీ లావు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి అహర్నిశలు పాటుపడుతుంటే ఆయపై విషప్రచారం చేస్తూ, బురద రాజకీయాలకు తెర తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెర్రివాగు జలాలను రైతులకు ఇవ్వకుండా దగా చేశారన్నారు. వరికపూడిసెల పూర్తి చేయకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని, సిగ్గు లేకుండా ఏ మొహం పెట్టుకుని రాజకీయం చేస్తున్నావని మండిపడ్డారు. బతుకంతా అవినీతి మయం అని, అయిదేళ్లలో చేసిన అవినీతి దందాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ పిన్నెల్లికి జూలకంటి సవాలు విసిరారు. వరికపూడిసెలను నిర్మించేది ఎన్డీయే ప్రభుత్వమేనని, పది నెలల్లో ఏదీ సాధ్యం కాదని గుర్తు చేశారు. అనుపు, కొప్పునూరు, ధర్మవరం, పేటసన్నెగండ్ల ఎత్తిపోతల పథకాలను పూర్తిగా పడకేసేలా చేసి సుద్దపూసలా మాట్లాడటం పిన్నెల్లికి తగదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలవరం, అమరావతి నిర్మాణాలను సర్వనాశనం చేసి అయిదేళ్లపాటు జగన్ రెడ్డి విధ్వంసకర రాజకీయాలకు తెర తీశారని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. ఎన్నికల హామీలో ఏ ఒక్కటీ నెరవేర్చకుండా యువతను, ఉద్యోగులను దగా చేశారన్నారు. నేడు ఎన్డీయే ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు ఒకటో తేదీనే అందుతున్నాయని గుర్తు చేశారు. తెదేపా హయాంలో వేల కోట్లతో నిర్మించిన టిడ్కో ఇళ్లను అయిదేళ్లపాటు మూలనపెట్టి, పేదల జీవితాలతో జగన్‌రెడ్డి ఆటలు ఆడుకున్నారని, నేడు వాటిని యుద్ధ ప్రాతిపదికన వినియోగంలోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు.

## ఉపాధి కూలీలకు 12వారాలుగా చెల్లించని వేతనాలు

ఎ కొండూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎఎన్ఆర్ఇజిఎస్) కింద పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 12 వారాలుగా ఒక్క రూపాయి కూలీ



డబ్బు చెల్లించలేదని రెక్కాడితే ఆని డొక్కాడని ఉపాధి కూలీలు ఏమి తిని పనిచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానెం ఆనందరావు వద్ద తమ గోడు వెళ్లబోసుకుని వాపోయారు. ఈ ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు నీరు తాగునీరు కూడా కల్పించడం లేదని కూలీలు ఆనందరావుకు వివరించారు. ఈ ఒక్క ఎ కొండూరు మండలంలోనే రూ.4.10కోట్ల ఉపాధి కూలీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి కూలీలకు చెల్లించి ఆదుకోవాలని ఆనందరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కూలీలు పనిచేసే ప్రదేశాల్లో నేల గట్టిధనం వల్ల పనిముందుకు సాగడం లేదని కొలతలతో సంబంధం లేకుండా కనీస వేతనం రూ.600 చెల్లించాలని ఒక్క కుటుంబానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని కనీస సౌకర్యాలు పెండింగ్ బకాయిలన వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మండలంలోని అన్ని గ్రామాల్లోని ఉపాధి కూలీలను సంఘటితం చేసి ఎంపిడివో కార్యాలయాలన్నీ ముట్టడి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆనందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ మేట్లు నల్లమోతు హిస్టరీ రాణి, ఎస్‌కె ఖాజాబీ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి దివ్య రథోత్సవంలో పాల్గొన్న వేగేశన

పిట్టలవానిపాలెం,ఏప్రిల్12,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలం అల్లురు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య రథోత్సవం కార్యక్రమాన్ని శనివారం అత్యం వైభవంగా నిర్వహించారు. ఈ దివ్య రథోత్సవంలో ముఖ్య అతిధిగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల



నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడికి కోరుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, నాగరాజు, రవి మరియు తెలుగుదేశం. జనసేన. బిజెపి నాయకులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యమంత్రి సహాయనిధి



చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 14 మంది లబ్దిదారులకు రూ.9,56,038లు చెక్కులను అందజేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఏ కుటుంబం వైద్య చికిత్సల కోసం అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. లబ్దిదారులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు కృతజ్ఞతలు తెలిపారు.

కలియుగ దైవం వెంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే 11 పోయి ఒకటికి వస్తారు : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

కలియుగ దైవం వెంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే 11 ఎమ్మెల్యే సీట్లు పోయి వైఎస్సార్‌సీపీకి ఒకటి మాత్రమే మిగులుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టిటిడి గోవుల సహజ మరణాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. గోశాలలో వంద గోవులు కనుమూశాయని మాట్లాడటం దారుణమన్నారు. వృద్ధాప్యంతోనూ, డెలివరీ సమయంలోనూ, అనారోగ్యంతోనూ గోవులు చనిపోతూ ఉంటాయన్నారు. దానిని రాజకీయం చేయడం శోచనీయమన్నారు. గోశాలలో 2600 గోవులు ఉన్నాయని, ప్రతి వంద గోవులకు ఒక పర్యవేక్షకుడు ఉంటారని ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలిపారు. తిరుమల పవిత్రపై అసత్య ప్రచారాలను మానుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హితవు పలికారు.

# ఘనంగా గంగలకుంట గ్రామం తిరునాళ్ల

**వెల్దుర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల పరిధిలోని గంగలకుంట గ్రామంలో కొలువుతీరిన



శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ తిరునాళ్ల మహోత్సవానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా స్వామివారిని జూలకంటి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీపోలేరమ్మ, పోతురాజు స్వామివార్ల వార్షికోత్సవ వేడుకలు

**యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ పోలేరమ్మ, పోతురాజు స్వామి వార్ల ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే అంకురారోహణ కార్యక్రమాలు అమ్మవారికి అభిషేక కార్యక్ర మాలు, పూర్ణాహుతి, హోమములను యాజ్ఞికులు కొండముది అన్వేష్ శాస్త్రి అధ్వర్యంలో జరిగాయి. అనంతరం దేవాలయ ప్రాంగణంలో భారీగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.



కార్య క్రమాలను గ్రామస్థులు, అలయ అభివృద్ధి కమిటీ సహాయ సహకారాలతో నిర్వహించారు.

# యడ్లపాడు జెడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థినుల ఇంటర్ ఫలితాలలో ప్రతిభ

**యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** యడ్లపాడు జిల్లాపరిషత్ స్కూల్ ప్లస్ విద్యార్థినులు శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ విజయాలను సాధించారు. పాఠశాల హెచ్‌ఎమ్



విజయ భారతి వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక ప్లస్ బాలికల జూనియర్ కళాశాల 2024-25విద్యా సంవత్సరంలో ఇంటర్ రెండేళ్ళ కోర్సు అభ్యసించిన విద్యార్థినులు అత్యుత్తమ మార్కులతో విజయపథంలో దూసుకెళ్లారని తెలిపారు. విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ ఫలితాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయని తెలిపారు. సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలు మొత్తం 23మంది పరీక్షలకు హాజరై 15మంది ఉత్తీర్ణులయ్యారని, ఇందులో ఎం శివపార్వతి 867, అర్ ఝాన్సీ 863, డి నందు 844 మార్కులను సాధించారని, గ్రూప్ వారీగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ 15మందికి 6మంది ఉత్తీర్ణత, బైపీసీ 17మ ందికి 8మంది ఉత్తీర్ణత, రెండవ సంవత్సరం ఎంపీసీ 10మందికి 7మంది, బైపీసీ 13మందికి8మంది ఉత్తీర్ణులైనారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఉత్తీర్ణులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన మునిసిపల్ కమిషనర్

**చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త:** భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఉన్న విశ్వేశ్వరయ్య విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ లైసెన్స్‌డ్ ఇంజనీర్లు



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి శ్రీహరిబాబు మాట్లాడుతూ దేశాభివృద్ధికి విశ్వేశ్వరయ్య చేసిన సేవలు, ఇంజనీరింగ్ రంగంలో ఆయన చూని విశిష్టతకు భారతదేశం ఎప్పటికి రుణపడి ఉంటుందని అన్నారు. ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలలో ఆయనకంటూ ఒక ప్రత్యేకస్థానం ఉందన్నారు. విశాఖపట్నం ఓడరేవును సముద్రపు కోతనుంచి కాపాడారని అన్నారు. తిరుమల ఘాట్ రోడ్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారన్నారు. హైదరాబాద్‌ను వరదలు ముంచెత్తుతున్న సమయంలో నిజాం ఆహ్వానం మేరకు నగరానికి వచ్చి మూసి, ఈసి నదులమీదు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారు. పత్తర్‌ఘాట్ నిర్మాణానికి కృషి చేశారన్నారు. ఏథెన్, కొల్హాపూర్, దార్వాడ్, బీజాపూర్ మొదలగు పట్టణాలకు మంచినీటి పథకాలు రూపొందించారన్నారు. ఆయన కట్టిన ఆనకట్టలు, భవనాలు, ఓడరేవులు, వంతెనలు,ఘాట్‌రోడ్‌లు నేటికి సజీవంగా ఉన్నాయన్నారు. ఆయనే భారతదేశ అత్యున్నత ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వివరించారు.

# పోషకాహార లోపం లేకుండా ఆహారం తీసుకోవాలి

**నిజాంపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** గర్భవతులు, బాలింతలు తమ బిడ్డల కోసం పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ అడవులదీవి సెక్టార్



సూపర్‌వైజర్ స్వరూపరాణి అన్నారు. మండలంలోని కొత్తపాలెంలో జరిగిన పోషకాహార పక్షోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకవిలువలు కలిగిన ఆహారం తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్, బాలింతలు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోడి పందాల శిబిరంలో రూరల్ ఎస్.ఐ. చల్లా కిషోర్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. దాడులలో 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని కేతముక్కల అగ్రహారంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు జరిగాయి. పందెం కోసం తెచ్చిన కోళ్ళను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 19 ద్విచక్ర వాహనాలను, రూ.23 వేలు నగదును, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్నవారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్.ఐ. చల్లా కిషోర్ తెలియజేశారు.

# కార్మిక ఉద్యమాలకు కొత్త ఊపిరి : సిఐటియు

## -యడ్లపాడులో ప్రారంభమైన సిఐటియు శిక్షణ తరగతులు

**యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కార్మిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే దారి చూపుతాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ అజయ్ కుమార్ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర



నాయకత్వ ప్రాంతీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి అయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అరు జిల్లాల నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ముందుగా సిఐటియు పతాకాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు అవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పోరాట స్ఫూర్తిని అందించిన ఉద్యమ నాయకుడు స్వర్గీయ పోపూరి రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ స్థాయిలో ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిన బాలానందన్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ బాలనందన్ జీవితంతో స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిధి అజయ్ కుమార్ మాట్లడుతూ నాయకులు క్షేత్రస్థాయిలో కార్మికుల మధ్య ఉండాలని, వారి సమస్యలు గ్రహించి ఉద్యమ బాటలో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. యడ్లపాడుకు చెందిన పోరాట యోధుడు పోపూరి రామరావు పోరాటపటిమలను గుర్తుచేసు కొన్నారు. అయన వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఉద్యమానికి పునాది వేశారని పేర్కొన్నారు. నాయకులు నూతలపాటి కాళిదాసు, పోపూరి సుబ్బారావు మాట్లాడుతూ పార్టీకి క్రమశిక్షణ, సమయపాలన, ఉద్యమ ప్రణాళికలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల పార్టీ బాధ్యులకు ప్రత్యేక వర్క్‌షాపు నిర్వహించగా, రాష్ట్ర నాయకురాలు డి రమాదేవి నేతృత్వం వహించారు. ఎస్ అంజనేయ నాయక్ అధ్యాపకుడిగా కీలక భూమిక పోషించారు.

# ఇంటర్ జూనియర్ ఎంఇసి, సీనియర్ ఎంఈసిలలో మోడరన్ కళాశాల విద్యార్థులు టౌన్‌ఫస్ట్

**చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పట్టణం లోని మోడరన్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు జూనియర్ ఇంటర్ యంఇసి, సీనియర్ ఇంటర్ యంఇసిలలో అత్యధిక మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచారు.నేడు ప్రకటించిన ఫలితాలలో జూనియర్ యంపిసిలో కళాశాలకు చెందిన విద్యార్థులు కె పూజిత 462, వి ఝాన్సీలక్ష్మీ 454, బిందు భార్గవి 449 మార్కులతో నిలిచారు. జూనియర్ బైపిసిలో ఎస్‌కె హుస్నేన్‌బీ 440 మార్కులకుగాను 392, ఎస్‌కె జాస్మిన్ 375



మార్కులు సాధించారు. సీనియర్ యంపిసిలో బి చిన్నయి 1000 మార్కులకు గాను 974 మార్కులు, ఎస్‌కె యాసిన్ తస్రిహ 960 మార్కులు, ఎస్‌కె యాస్మిన్ 960, యం షణ్ముఖి 958 మార్కులు సాధించారు. జూనియర్ యంఇసిలో కళాశాల విద్యార్ధిని ఎ సుమనశ్రీ 500 మార్కులకుగాను 475 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచింది. అదేవిధంగా సీనియర్ యంఇసిలో కళాశాల విద్యార్ధిని యం రాజ్యలక్ష్మీ 1000 మార్కులకుగాను 939 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచింది. అదేవిధంగా సీనియర్ సిఇసిలో జె ధనలక్ష్మీ 1000 మార్కులకు గాను 911 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమంగా నిలిచారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్ధిని, విద్యార్థులందరిని మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, డైరక్టర్లు చేబ్రోలు శ్రీరాములు, జి విష్ణుమూర్తి, జి రాజులు అభినందించారు.

# అంకమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**రొంపిచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో అంకమ్మతల్లి నూతన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంలో శనివారం మాజీ



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నూతన ఆలయంలో అంకమ్మతల్లి, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ నూతన ఆలయం ఏర్పాటైందన్నారు. గ్రామంలోని ఆడపడుచులు తమ పుట్టినిల్లుకు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది న్నారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.

# హిందూ మహా ప్రస్థానం అభివృద్ధికి నిధులు అందజేసిన దాత నరసింహారావు

**యడ్లపాడు, ఏ ప్రిల్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామ వాసి నంబూరి నరసింహారావు గ్రామంలోని హిందూ మహా ప్రస్థానం అభివృద్ధికి అయన సొంత నిదులు 7.09లక్షల రూపాయలను వితరణ చేయటం జరిగింది. ఈ నిధులతో మహా ప్రస్థానంలో శివుడు, సత్యహరి చంద్రుడు విగ్రహాలు ఏర్పాటు చేశారు. అంత్యక్రియల



నిర్వహణకు అవస రమైన రెండు ప్రత్యేక గదులు, నీటి వసతి కోసం విద్యుత్ మీటర్, నీటి పైపులైన్, నీరు నిల్వ చేసే సంపు వంటి కార్య క్రమాలు నిర్వహించటం జరిగింది. దాత నంబూరి నరసింహారావు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు విగ్రహాలు అవిష్కరించి నూతన గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అలోకం పెద్దబ్బయ్య, కట్టా శ్రీహరిరావు, నంబూరి తులశయ్య, కృష్ణారావు, తోకల రాఘవయ్య, మాభూ సుభాని, తోకల శ్రీనివాసరావు, రాజేష్, అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తేది నుండి జూన్14 వరకు సముద్రవేట నిషేధం



**బాపట్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** ఈనెల15వ తేది నుండి జూన్ 14 వ తేది వరకు సముద్ర జలాలో వేట నిషిద్ధం చేయటం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్15వ తేది నుండి జూన్ 14వ తేది వరకు తల్లి చేపలు మరియు తల్లి రొయ్యలు సంతాన ఉత్పత్తి ప్రక్రియ జరుగుతుందని తద్వారా మత్స్య సంపద పెంపుదల మరియు సుస్థిర చేపల వేట కొనసాగింపు జరుగుతుందన్నారు. యాంత్రిక పడవలు మరియు మర పడవలు వేటకు వెళ్ళకూడదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లగించిన వారిపై ఎపిఎంఎఫ్ఆర్ చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోబడుతుందని మరియు వారికి ప్రభుత్వ రాయితీలు నిలుపుదల చేయబడుతుందని ఆయన తెలిపారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు శనివారం లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ సంక్షేమ సంఘం ఘనంగా నివాళులర్పించింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొందిలి శ్రీనివాస సింగ్, నాయకులు రాయుడు బ్రహ్మయ్య,



జి.పి.రంగయ్య, గంజి అనీల్, యర్రం అనీల్, కరీమ్, ఆంజనేయులు, చంద్రం నాయకత్వం వహించారు. వారు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య భారతదేశంలోనే సివిల్ ఇంజనీర్లలో ప్రతిభావంతుడైన ఇంజనీర్‌గా పేరొందారన్నారు. మైసూర్ రాష్ట్రంలో అనేక భారీ ప్రాజెక్టులు నిర్మించారని తెలిపారు. కృష్ణరాజా సాగర్ డ్యామ్, హైదరాబాద్ పట్టణానికి నదీ విపత్తుల నియంత్రణ పథకాలు, భూగర్భ నీటివనరుల అభివృద్ధిపై ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను నిర్మించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1955లో భారత అత్యున్నత పౌర పురస్కారం, భారతరత్న అందించారని ఇంజనీర్లు గుర్తు చేశారు.

# దోరడ్ల లక్ష్మీ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన దోరడ్ల లక్ష్మీ ఇటీవల మరణించారు. కాగా శనివారం ఆమె దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని సుబ్బయ్యతోటలోని ఆమె నివాసంలో జరుగుతున్న కార్యక్రమానికి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్ టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, కందుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సారా వద్దు.. ఆరోగ్యం ముద్దు

**బాపట్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** సారా సేవించడం వలన ఆరోగ్యం క్షీణించి కుటుంబం ఛిద్రం అవుతుందని ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్,ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కె.విజయ అన్నారు.శనివారం నవోదయం 2.వో కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ విజయ, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, సూపరిండెంట్, ఎన్ఫోర్స్మెంట్, ఎ.జనార్దన రావు మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్,



బాపట్ల బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాపట్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బేతపూడి గ్రామం నందు నాటు సారాయి గురించి గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.ఎవరైన నాటు సారా విక్రయించిన,నాటు సారా వినియోగించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి గీతిక, సబ్ ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మోనిక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆందోళన

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అక్రమ కేసులు ఎత్తివేయాలని జర్నలిస్టులు శనివారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మీడియా ప్రతినిధులు సాక్షి రమణారెడ్డి, వార్త జగన్‌మోహన్‌రెడ్డి, టీవీ-9 ప్రసాద్, పగడాల రమేష్, ప్రజాశక్తి బుజ్జిబాబు, అప్పారావు తదితరులు పాల్గొని మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గానికి చెందిన హరిశ్చంద్ర అనే వ్యక్తి హత్య సంఘటనకు సంబంధించి అన్ని పత్రికలు, ఛానల్స్‌తో పాటు ప్రముఖ దినపత్రిక ప్రతినిధులు వార్తను ప్రచురించారని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాలతో వార్తను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే దీనిపై అధికారపార్టీకి చెందిన నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేవలం వార్త రాశారని ఆరుగురిపై వివిధ సెక్షన్‌లతో నాన్ బెయిలబుల్ సెక్షన్‌తో కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలలో నాయకులు వినతిపత్రం అందజేశారు. తొలుత నిరసన ర్యాలీ నిర్వహించారు.

# కొండెపాటి కోటయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**నాదెండ్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన కొండెపాటి నాగయ్యగారి తండ్రి కోటయ్య మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్ళి కోటయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌తో పాటు కాట్రు రమేష్, సూరా శంకర్‌రెడ్డి, బొంతా యోహను, బొంతా బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందుకున్న కాగిత ప్రశాంత్

**బాపట్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** విశ్లేషణాత్మక జర్నలిజం విభాగంలో ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారాన్ని బాపట్ల విశాలాంధ్ర దినపత్రిక బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత్ రాజు అందుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన తెలుగు జర్నలిస్టుల ఉగాది



పురస్కారాల్లో ప్రశాంత్ రాజుకు విశ్లేషణాత్మక జర్నలిజం విభాగంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాని న్యాయమూర్తి ఎన్.వి రమణ చేతుల మీదుగా మెమెంటో ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రశాంత్ కు అభినందనలు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ రంగంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో 100 మంది ఉత్తమ జర్నలిస్టులను ఎంపిక చేయగా వీరిలో ప్రశాంత్ రాజు ఉండటం గర్వకారణం అని పలువురు అభిప్రాయపడ్డారు.కాగిత ప్రశాంత్ రాజును దృశ్యాలతో సన్మానించి ప్రశంసా పత్రం ప్రోత్సాహ నగదును అందజేశారు. సన్మానించిన వారిలో సుప్రీంకోర్టు మాజీ నాయమూర్తి ఎన్ .వి రమణ, ప్రముఖ సినీ నిర్మాత ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అబ్ స్టా దర్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నిజాం బాబా తదితరులు ఉన్నారు.

# 100 లీటర్ల బెల్లంఊట ధ్వంసం ,10లీటర్ల నాటుసారా స్వాధీనం

**నిజాంపట్నం, ఏప్రిల్ 12,** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నగరం సిఐ శ్రీరాంప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని దిండి శివారు జంపానివారి పాలెంలో దాడులు చేశామన్నారు. నాటుసారా తయారీ కోసం నిల్వ ఉంచిన 100 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేశామని, 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడులలో నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైశాఖ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.



**ప్రభాతవార్త: :** నాటుసారా తయారీ స్థావరంపై దాడి చేసి 100 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేసి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని

# ఆస్తిపన్ను వసూళ్లలో ప్రతిభ కనపరిచిన రెవెన్యూ అధికారులను అభినందించిన మునిసిపల్ ఆర్‌డి ఎస్ హరికృష్ణ

**చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలకసంఘం ఆధ్వర్యంలో 2024-25 ఆర్దిక సంవత్సరానికి ఆస్తిపన్ను వసూళ్లలో ఉత్తమ



ప్రతిభ కనపరిచిన పలువురు రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఆర్‌డి ఎస్ హరికృష్ణ, చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ పి శ్రీహరిబాబు తదితరులు పురపాలకసంఘ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అభినందించి జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా ఆర్‌డి ఎస్ హరికృష్ణ మాట్లాడుతూ ఆస్తి పన్ను వసూళ్లలో చక్కటి ప్రణాళిక ప్రకారం సమిష్టిగా టీం వర్క్ చేయడం ద్వారా గత సంవత్సరంతో పోలీస్తే అత్యధికంగా రూ 4.5 కోట్లు అదనంగా ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు, ఆర్ఐలు కె గిరిబాబు, అబ్దుల్‌ఖాదర్‌లను అభినందించి శాలువాతో సత్కరించి మెమెంటోలు అందచేశారు. ఈ సందర్భంగా ఆర్ఒ సుబ్బారావు మాట్లాడుతూ శాసనసభ్యులు ప్రత్తిపాటి ఆదేశానుసారం పురపాలక సంఘ అభివృద్ధి కొరకు సమిష్టిగా కృషి చేసినట్లు తెలిపారు.

# స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

**వెల్దుర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** వెల్దుర్తి ఎస్సై షేక్ సమందర్‌వలి కుమార్తె షేక్ ఆయేషా పుట్టినరోజు సందర్భంగా స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం చేపట్టినట్లు ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. బస్టాండ్, రైల్వేస్టేషనన, గుడి, చర్చి, మసీదు ప్రాంతాల్లో వృద్ధులకు, అనాథలకు, వికలాంగులకు, యాచకులకు గోవిందరెడ్డి స్వయంగా ప్రతిరోజూ మూడుపూటలా అన్నదానం చేస్తుండటంతో చలించి వెల్దుర్తి ఎస్సై సమందర్‌వలి తన కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ప్రతిరోజూ వడ్డించే ఆహారం కాకుండా ప్రత్యేకంగా ఆహారం తయారు చేయించి అనాథలకు, వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా వెల్దుర్తి ఎస్సై సమందర్‌వలి మాట్లాడుతూ అనాథలు, వృద్ధులు, యాచకులు, వికలాంగులు, అంధులకు తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం చాలా ఆనందం కలిగించిందన్నారు. గోవిందరెడ్డి చేసే సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థికి రూ25వేలు ఆర్థిక సహాయం అందజేత

**చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పఠాన్ చినసత్తార్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్



ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వివిఐటిలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్ధి కుసుమారు వీరనితిన్‌కు రూ 25 వేల ఆర్ధిక సహాయాన్ని వారి తల్లికి శనివారం పఠాన్ జువెలరీస్ షాప్ నందు ట్రస్ట్ చైర్మన్ యూసఫ్‌ఖాన్ అందచేశారు. ఈ సందర్భంగా యూసఫ ఖాన్ మాట్లాడుతూ తన తండ్రి పఠాన్ చినసత్తార్ ఖాన్ జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్ధికి ఆర్ధిక సహాయం అందచేయడం మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొత్తూరి హనుమంతురావు, ఊటుకూరి సుబ్రహ్మణ్యం తదితరులు యూనస్‌ను అభినందించారు.

# కాల్‌క్లారిటీతో సోనీ లింక్‌బడ్స్ ఫిట్ ఇయర్‌బడ్స్

**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రీమియం సౌండ్, ఇంటలిజెంట్ నాయిస్ కంట్రోల్తో, ఆల్ట్రా కంఫర్టబుల్ ఫిట్ లతో కూడిన లింక్‌బడ్స్ ఫిట్ ఇయర్‌బడ్స్‌ను మార్కెట్లో విడుదల చేసినట్లు సోని ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఎయిర్‌ఫిట్టింగ్ సపోర్ట్, 4.9 గ్రాముల బరువు, మృదువైన ఈ ఇయర్‌బడ్స్ కొనుగోలు చేస్తే ఎక్స్ట్రా 100 పోర్టబుల్ స్పీకర్‌ను ఈనెల 7 వరకు ఆఫర్లో అందిస్తామన్నారు.

# ఆశ్రయ్ విశ్రాంతి కేంద్రాల నెట్వర్క్ విస్తరించనున్న అమేజాన్ ఇండియా

**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఈ సంవత్సరాంతానికి తమ ఆశ్రయ్ కేంద్రాల నెట్వర్క్‌ను 100కు విస్తరించేందుకు తగిన ప్రణాళికను అమేజాన్ ఇండియా ప్రతినిథులు ప్రకటించారు. ఈ కామర్స్, లాజిస్టిక్స్ రంగాల్లోని డెలివరి అసోసియేట్లకు ఎయిర్‌కండీషన్డ్ సీటింగ్, శుభ్రమైన తాగునీరు, ఎలక్ట్రోలైట్లు, మొబైల్‌చార్జింగ్ పాయింట్లు, వాష్‌రూంలు, ప్రథమ చికిత్స కిట్లు, పార్కింగ్, రిఫ్రెష్‌మెంటు సౌకర్యాలందించే ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలుగా ఆశ్రయ్ కేంద్రాలుంటాయన్నారు.

# శామ్‌సంగ్ నుండి ఓడిస్సీ గేమింగ్ మానిటర్లు

**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** భారతమార్కెట్లో ఓడిస్సీ గేమింగ్ మానిటర్లను అందుబాటులోకి తెచ్చామని శాంసంగ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఒడిస్సి 3డి, 4కె 240 హెడ్స్ రిఫ్రెష్ రేట్‌తో వచ్చిన ఒడిస్సీ ఓఎల్ఇడి జిబి, అల్ట్రా-ఇమ్మర్సివ్ అనుభూతినిచ్చే కర్వ్ డిజైన్‌తో 27 అంగుళాల 3డి మానిటర్ గేమింగ్ అనుభవాన్నిచ్చే అధునాతన మోడళ్ళను ప్రవేశపెట్టామన్నారు.

# దాతలను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని కోట సెంటర్ పులుపులవారి వీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ రాతి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆయన ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ సత్యనారాయణ - ఆదిలక్ష్మి దంపతులు రూ.1,25,116లను విరాళంగా అందించారు. అదే విధంగా పొట్టి వీరాంజనేయులు - ధనలక్ష్మి దంపతులు రూ.1,00,000 లను అందజేశారు. వీరితో పాటు నాళం వెంకట నారాయణ - లక్ష్మికుమారి దంపతులు రూ.25,116లను అందించారు. విరాళం అందించిన దాతలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు.



# దేవునితో రాజకీయాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ : కొమ్మాలపాటి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాజకీయాల కోసం దేవుణ్ణి, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడవద్దని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. టిటిడి మాజీ ఛైర్మన్ వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గోశాలలో ఆవులన్నీ ఆరోగ్యంగా ఉన్నాయన్నారు. వృద్ధాప్యం, అనారోగ్యం కారణంగానే కొన్ని గోవులు కనుమూయడం జరిగిందన్నారు. ఉన్న ఆవులను టిటిడి సిబ్బంది జాగ్రత్తగా సంరక్షించారని తెలిపారు. టిటిడి బోర్డు పవిత్ర జోలికి రావద్దన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులకు తిరుమల తిరుపతిపై ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందన్నారు. ఇటువంటి నాటకాలు మానుకోకుంటే తగిన బుద్ధి చెప్తామని కొమ్మాలపాటి శ్రీధర్ హెచ్చరించారు.



# ఇంటర్ ఫలితాల్లో వివేకకు ప్రథమస్థానం

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించిన ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలలో వివేక విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రథమస్థానం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 467మార్కులతో నాదెళ్ళ కృష్ణసాయి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో 988మార్కులతో జి.దుర్గాప్రసాద్, షేక్ కరీమ్‌భాన్ రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించినట్లు చెప్పారు. కేవలం ఇవే కాకుండా జూనియర్ ఇంటర్‌లో 67మంది విద్యార్థులు 400పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో 900పైగా మార్కులతో 61మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో అసాధారణ స్థాయిలో ఫలితాలను సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం వివేక విద్యార్థులు క్రమం తప్పకుండా జెఇఇ మెయిన్స్, నీట్ ద్వారా ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధిస్తున్నారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సుకుమార్‌బాబుతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఎకడమిక్ డైరెక్టర్ బోస్, ఆంగ్ల అధ్యాపకులు రాజారావు, తదితర అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



# ఇంటర్ ఫలితాల్లో కెఎన్ఆర్ విద్యాసంస్థల విజయం

**రాజుపాలెం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో పిడుగురాళ్ళ పట్టణంలోని కెఎన్ఆర్ విద్యాసంస్థలు రాష్ట్రస్థాయి మార్కులను సాధించాయి. సీనియర్ ఇంటర్‌లో యశ్వంత్ 978 మార్కులను సాధించారు. జూనియర్ ఇంటర్‌లో త్రివేణి 419 మార్కులు అత్యధికంగా సాధించారు. ఉపా మహేశ్ 419 మార్కులను సాధించారు. బత్తుల త్రివేణి 440 మార్కులకు 406 మార్కులు సాధించారు. అత్యధిక పాస్ పర్సంటేజ్ తమ విద్యార్థులు సాధించారని డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, మస్తాన్‌రావు, అధ్యాపకులు ఎస్.నరసింహారావు, ఎం.సోమశేఖర్, యాకోబు తదితరులు తెలియజేసి అభినందించారు.



# ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ ప్రభంజనం

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుడిమెట్ల శ్రీకొర్నాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు వి.కౌశిక్(992), ఎం.అఖిలేష్, జి.నాగేంద్ర గుప్త, ఎన్.నాగ మోక్షజ(989), బి.షాన్ బాష, ఎస్.మోహన్ నాగ కార్తీక్(988), సిహెచ్ వరణ్‌కుమార్, వై.పార్థసారథి, కె.భానుప్రకాష్‌రెడ్డి, కె.యశస్విని, ఎం.కవిత, పి.కంచన్‌కుమార్, టి.జాహ్నవి(987), కె.విష్ణువర్ధన్, ఎస్.అన్వేష్, సిహెచ్ ఎల్ఎల్ పావని, కె.లక్ష్మీ భవాని(986), కె.వెంకటరెడ్డి, ఎం.తారక్‌రామ్, జీవి.అమూల్య తేజస్వి, సీహెచ్ అక్షతి(985), ఎస్‌డి అర్షద్, సీ.రవిశంకర్‌రెడ్డి, ఎం.వీ గౌతమ్‌రెడ్డి, ఎ.పార్థసారథి, షేక్ సుహేల్, బి.ధనుష్‌కోటి, పి.లక్ష్మీ అఖిల, టి.చైతన్యసాయి(984), వై.విష్ణుకార్తీక్, డి.మేష్ చౌదరి, ఎం.తరుణ్, ఆర్ చరణ్ తేజ, వి.అభినయ్, ఒ.భవ్య, పి.పూజిత, వి.విద్యాకళ, యా.శ్రీజ(983), ఎస్.ప్రేమ్‌సాగర్, జి.జశ్వంత్, బి.వెంకట గణేష్, వై.వెంకట సాత్విక్, ఆర్.వంశీకృష్ణ, విజె ప్రసన్నకుమార్, జి.శ్రీ గోపీకృష్ణ, జి.అభినంద్, సిహెచ్ నిఖిల, ఎం.రూపశ్రీ, షేక్ అర్షియ తబసుమ్(982), టీ.హేమంత్, పి.నందగోపాల్, బి.ప్రణయ్‌రాజ్, పి.రామ్ సిద్ధార్థ, ఎం.శివమణి, డి.శివసాయిలోకేష్‌బాబు, సిహెచ్ శశివర్ధన్, కె.చరణ్‌తేజ్, జి.జశ్వంత్, ఎ.ప్రిన్సి రాహుల్, షేక్ అఫిపా సాహిరా(981)మార్కులు సాధించారన్నారు. ఎస్‌డి మహమ్మద్ అష్రఫ్, టిడిఎస్ఎస్‌వి లక్ష్మణ్ నారాయణ, పి.పూజిత(465), జి యశ్వంత్, కె. తేజ ప్రకాష్, పి.సమీర్, ఎం.సత్య, డి. తరుణ్‌రాజ్, ఎన్ వంశీ కృష్ణారెడ్డి, డి.రామ్‌చరణ్, ఎం.హరీష్, వి.భానుప్రకాష్, షేక్ ఫయాజ్ అహ్మద్, పి.సుస్మిత్, ఎంపీ అమృత వర్షిణి, ఓ.సు ప్రియ, పి.వర్షిత్, ఆర్.మహేశ్వరి, ఇ.నిక్షిత, కాటూరి అక్షయ, ఆర్.లక్ష్మీ చరిత (464) మార్కులు సాధించారన్నారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వడ్లమూడి, గుంటూరు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ జె.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# డిప్యూటీ డైరెక్టర్‌గా రాజదెబోరా

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణానికి చెందిన జనుమాల రాజెదెబోరా గుంటూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్(పూర్తి అదనపు బాధ్యతలు)గా నియమితులయ్యారు. ఈమె బాపట్ల జిల్లా డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తూ గుంటూరు జిల్లాకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ బి.లావణ్య వేణి ఉత్తర్వులు జారీ చేశారు. బాపట్ల జిల్లా విధులు నిర్వహిస్తూ గుంటూరు జిల్లాకు సంబంధించిన విధులు కూడా పూర్తి అదనపు బాధ్యతలతో నిర్వహించేవిధంగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సోషల్ వెల్ఫేర్‌శాఖలో మంచి పేరున్న అధికారిణిగా, విధులను అంకితభావంతో నిర్వహించే అధికారిగా గుర్తింపు పొందడంతో గుంటూరు జిల్లా బాధ్యతలు కూడా అప్పగించినట్లు తెలిసింది. గతంలో వివిధ హోదాలలో గుంటూరు జిల్లాలో పనిచేసిన అనుభవం ఉందని, తమకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని రాజదెబోరా స్పష్టం చేశారు.



# ఒలంపియాడ్ పరీక్షలలో ప్రతిభచూపిన చైతన్యవిద్యార్థులు

**చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త:** ఒలంపియాడ్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన శ్రీ చైతన్యపాఠశాల విద్యార్దులను మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. శనివారం చైతన్యలిటిల్స్ విద్యార్దులు, ఉపాధ్యాయులు ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిశారు. ఐఎన్‌టిఎస్‌ఒ లెవెల్2 ఒలంపియాడ్ పరీక్షలలో గ్రాండ్ బహుమతి సాధించిన మీనా హర్షిత, మొదటి బహుమతి పొందిన బైరా యశ్వంత్‌లను ప్రత్తిపాటి అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో అద్భుత మేధస్సుతో బహుమతులు సాధించడం ద్వారా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్దుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారులను చక్కగా చదివించి ఉన్నత స్దానాలలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ అంజియ్య, జి అప్పాజీ, కె శ్రీనివాస్, బి మహేష్, యన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండలంలోని నందిగామ గ్రామం, గుడిపూడి గ్రామాలలో మాతాశ్రీ అచ్చమాంబ, పుల్లయ్యస్వామి తిరునాళ్ళ మహోత్సవంలో శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారు, స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతోలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా వెంట రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ హాస్టల్ నిర్మాణం పూర్తి

-త్వరలో సీఎం చేతులమీదుగా ప్రారంభం...
-450 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం...
-హాస్టల్ ను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్.

**గుంటూరుతూర్పు,ఏప్రిల్12,ప్రభాతవార్త :** గుంటూరులోని కోడిగుడ్డు సత్రంలో ఏర్పాటుని బీసీ సంక్షేమ ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లో అన్ని సదుపాయాలు కల్పించామని, త్వరలో సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. శనివారం స్థానిక బీసీ హాస్టల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి 201419 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.3 కోట్ల నిధులతో నిర్మాణం ప్రారంభించారని తెలిపారు. అప్పట్లో సగం నిధులు విడుదల చేసి నిర్మాణాలు చేపట్టారని, అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా బీసీ హాస్టల్ ను వదిలేసిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు ఫైల్ తీసుకెళ్లానని తెలిపారు. బీసీ హాస్టల్ నిర్మాణానికి అవసరమైన రూ.1.45 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని కోరానని, దీనికి సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు. నిధులు విడుదల కావడంతో బీసీ హాస్టల్ నిర్మాణ పనులు కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేశామని, అధునాతన మరుగుదొడ్లు, వసతి గదులు, మంచినీటి సౌకర్యం, డ్రెయినేజీ వ్యవస్థ పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ హాస్టల్లో 450 మంది పిల్లలు ఉండటానికి వసతి ఉందని చెప్పారు. గతంలో ఈ హాస్టల్ లేక బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, దీనిపై వైసీపీ ప్రభుత్వానికి కొంచెమైనా శ్రద్ధ లేకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రవీంద్ర, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, వేములకొండ శ్రీను, వంగర ఏడుకొండలు, హఫీజ్, అబ్దుల్ సలీం, ముక్రం, చల్లా ఆంజనేయ ప్రసాద్, గుడిమెట్ల దయా రత్నం, గొడుగు శంకర్, బ్రహ్మసాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ ప్రవేశపరీక్ష వీశాట్-2025ఫేజ్-1 ఫలితాలు విడుదల

**-విజ్ఞాన్స్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ -ఏప్రిల్ 16నుంచి 20 వరకు కౌన్సిలింగ్ ప్రారంభం**

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గరలోని దేశ్‌ముఖి సమీపంలోని విజ్ఞాన్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, బిఎస్సీ అగ్రికల్చరల్, ఫార్మా-డీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్-2025 ఫేజ్-1(విజ్ఞాన్ స్కోలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా నాగభూషణ్ మాట్లాడుతూ వీశాట్-2025 ఫేజ్-1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారాప నిర్వహించడం జరిగిందన్నారు. ఏపీ, తెలంగాణాతోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు చెప్పారు. 85శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం, పరిశోధనల్లో సత్తా చాటుతుండడం లాంటి అరుదైన విజయాంశాల వల్లనే విద్యార్థులు, తల్లిదండ్రులకు తమ యూనివర్సిటీపై ఆదరణ మరింత పెరిగిందన్నారు. వీశాట్-2025 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడియెట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుంటామన్నారు. వీశాట్‌లో 1నుంచి 50లోపు ర్యాంకులు సాధించిన వారికి 50శాతం స్కాలర్‌షిప్, 51నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25శాతం స్కాలర్‌షిప్, 201నుంచి 2వేలలోపు ర్యాంకులు సాధించిన వారికి 10శాతం స్కాలర్‌షిప్‌ను నాలుగు సంవత్సరాలపాటు అందజేస్తామన్నారు.



గుంటూరు, హైదరాబాద్ క్యాంపస్ యూనివర్సిటీలలో ప్రవేశాల కోసమై ఏప్రిల్ 16నుంచి 20 వరకు మొదటి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్‌లో 970పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50శాతం స్కాలర్‌షిప్, 950నుంచి 969మార్కులు సాధించిన వారికి 25శాతం స్కాలర్‌షిప్, 920 నుంచి 949మార్కులు సాధించిన విద్యార్థులకు 10శాతం స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. జేఈఈ మెయిన్స్‌లో 95కిపైగా పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 75శాతం స్కాలర్‌షిప్, 89నుంచి 94.9పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 50శాతం స్కాలర్‌షిప్, 80నుంచి 88.9శాతం పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 25శాతం స్కాలర్‌షిప్, 70నుంచి 79.9పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 10శాతం స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, ఫార్మా-డి, బిఎస్సీ అగ్రికల్చర్ సైన్స్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వీశాట్ ఫేజ్-2 ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 13వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నామన్నారు.

# వల్లభాపురంలో పేరంటాలమ్మ,సర్విరెడ్డి స్వామి వార్ల తిరుణాళ్ళు

కొల్లిపర,ఏప్రిల్ 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో భక్తులు కోరిన కోర్కెలు తీర్చే పేరంటాలమ్మ,సర్విరెడ్డి స్వామివార్ల తిరుణాళ్ళ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమానికి మండలంలోని వివిధగ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో భక్తులు స్వామి వార్లను దర్శించుకుని కొబ్బరికాయలు, పసుపు,కుంకుమ,గాజులను అమ్మవారికి సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులతో పాటు వల్లభాపురం భక్తులు ఆలయం చుట్టూ తిరిగి మొక్కుబడులు తీర్చుకున్నారు. 500 సంవత్సరాలు పైబడి చరిత్ర కలిగిన అమ్మవారు తిరుణాళ్ళు చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ వారు ఆలయం ఎదుట చలువ పందిళ్ళు వేసి ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. ఆలయం విద్యుత్ ధీపాలతో దగదగ మెరిసింది.



# కృషి,పట్టుదల ఉంటే విజయం తథ్యం

**-ఎఆర్ఆర్ కళాశాల కోశాధికారి ప్రభాకరరెడ్డి**

**కొల్లిపర,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** కృషి.. పట్టుదల ఉంటే చదువుతో పాటు అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో నిలవవచ్చని అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాల కోశాధికారి ప్రభాకరరెడ్డి అన్నారు. స్ధానిక అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని ఎంపీసీ గ్రూపు నందు అవుతు రత్నకుమారి 470 కు 460 మార్కులు సాధించింది. అదేవిధంగా బైపీసీ గ్రూపు నందు గుడిబండి బసవ సింధు 440 కు గాను 420 మార్కులు సాధించగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని కొల్లిపర దీపిక 1000 మార్కులకు గాను 933 సాధించి ప్రధమ స్ధానంలో నిలిచారు. వీరిని కళాశాల యాజ మాన్యం సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రధమ సంవత్సరం ఫలితాలలో అవుతు రత్నకుమారి సాధించిన 470 కు గాను 460 మార్కులు కాలేజీ చరిత్రలో అత్యధికం అని కళాశాల యాజమాన్యం తెలియజేసారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ అవుతు కృష్ణారెడ్డి,ప్రిన్సిపాల్ వింతా మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షా ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమి విద్యార్థులు ఎన్.శ్రీరామ్, డి.మణికంఠ, కె.చిన్మయిగౌడ్,యాసిన్ సాజిద్, పి.సంజయ్‌లు 470మార్కులకుగా ను 466 మార్కులు సాధించి అతు యత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎన్.జయశ్రీ 1000మార్కులక ు గాను 991మార్కులు, జె.తారణి, కె.కావ్యశ్రీలు 990, సీనియర్ విభాగంలో మొత్తం 218మంది విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించారని రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా జూనియర్ బైపీసీ విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థి ఏ.ప్రమోదలక్ష్మీ 440 మార్కులకు గాను 436మార్కులతో పాటు 10మంది విద్యార్థులు 435మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. మొత్తం 84మంది విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో జి.హాసిని, వై.నాగశరణ్యలు 1000మార్కులకుగాను 989మార్కులు, ఎల్.నవ్య, షేక్ నసీమా, బి.భవ్యలు 988మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్బంగా ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాలు సాధించడానికి మా అత్యుత్తమ విద్యాప్రణాళికలే కాకుండా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్‌లు అభినందించారు.



# ఇంటర్ ఫలితాల్లో నిర్మల జూనియర్ కళాశాల అత్యుత్తమ ఫలితాలు

**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంగళగిరి పట్నంలోని కొత్తపేటలో గల నిర్మల జూనియర్ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల డైరెక్టర్ వివి ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ మేరకు కళాశాల ఆవరణలో మాట్లాడారు సీనియర్ ఎంపీసీలో టీ తులసి 1000 మార్కులు గాను 970 మార్కులు, షేక్ షహీన్ 1000 మార్కులు గాను 961 మార్కులు, షేక్ ఆయుబ్ 1000 మార్కులు గాను 961 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. సీనియర్ బైపీసీలో సిహెచ్ సుకన్య 1000 మార్కులు గాను 946 మార్కులు, దివ్యశ్రీ 946 మార్కులు, వి దిలీప్ కుమార్ 934 మార్కులు సాగించినట్లుగా తెలిపారు. సీనియర్ సిఇసిలో ఎం గాయత్రి 950 మార్కులు, ఎం దివ్య 780 మార్కులు, డి రుచిర్ 779 మార్కులు, జూనియర్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో ఎం ఉదయ్ 449 మార్కులు, జి సంగీత 440 మార్కులు, పి జకీర్ హాసిన్ ఖాన్ 426 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. జూనియర్ బైపీసీలో ఎస్ రోషిని 430 మార్కులు, బి శ్రీదేవి 405 మార్కులు, షేక్ యాస్మిన్ 396 మార్కులు, జూనియర్ ఇంటర్ సీఈసీ లో 500 మార్కులు గాను ఎం సమీనా 476 మార్కులు, డి రితిక 470 మార్కులు, వై దీప్తి 446 మార్కులు, సిహెచ్ రమ్యశ్రీ 446 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. ఈ ఫలితాలు రావడానికి కృషిచేసిన అధ్యాపకులకు, అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నట్లుగా తెలిపారు.

**శ్రీ నల్లంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో..**

పట్నంలో గల శ్రీ నలంద ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ ఎం ఎల్ టి గ్రూపులో పి మధులత 921 మార్కులు, టీ వినీల 868 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. ఎంపీహెచ్డబ్ల్యు గ్రూపులో కె నవ్య 825 మార్కులు, పి సృజనా కుమారి 794 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. జూనియర్ ఎం ఎల్ టి గ్రూపులో జి సుస్మిత 45 మార్కులు, వి పద్మ 436 మార్కులు, జూనియర్ ఎంపీహెచ్డబ్ల్యు గ్రూపులో కె రమ్య 470 మార్కులు, కె కావ్య నాగలక్ష్మి 447 మార్కులు సాధించినట్లుగా తెలిపారు.



**విష్ణు జూనియర్ కళాశాలలో**

మంగళగిరిలో గల విష్ణు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ టి మనోజ్ కుమార్ తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపిసి గ్రూపులో ఈ మాధురి 983 మార్కులు, ఏ తులసి ఎంపీసీలో 978 మార్కులు, బైపీసీలో జూనియర్ ఇంటర్ ఫలితాల్లో పి పూజిత 430 మార్కులు, ఎంపీసీలో జి లక్ష్మీ మధులిక 463 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రతినిధులు వి శ్రీకాంత్, వి సౌజన్య, పాల్గొన్నారు.

**ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీలో దీప్తి అత్యుత్తమ ఫలితం.**

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఇసి గ్రూపులో వై దీప్తి అత్యుత్తమ ఫలితం సాధించడం జరిగింది. దీప్తి రెగ్యులర్గా ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి వరకు చదివి, పేదరికంలో ఉండి చదవలేకపోయింది. గత సంవత్సరం డైరెక్ట్ గా దూరవిద్య ద్వారా పదవ తరగతి 250 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ సంవత్సరం సిఇసి ప్రథమ సంవత్సరం చదివి 500 మార్కులు గాను 446 మార్కులు సాధించడం జరిగింది. దీప్తిని కళాశాల యాజమాన్యం అభినందించింది.

# దాతల సహకారంతో 300 మందికి అన్నదానం

**కారంపూడి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీవాసవీ సేవ అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో 300 మందికి అన్నదానం చేశారు. దాతలు ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, ఇమ్మడిశెట్టి సాంబశివరావు, కోమలి, బొమ్మిన వెంకయ్య, వెంకమ్మ, బొమ్మన వీరబ్రహ్మం సత్యవతి, బొమ్మిన పోతులూరయ్య శారదల సహకారంతో అన్నదానం చేశారు. మునగనూరి వినూత్న పుట్టినరోజు సందర్భంగా అనుదీప్‌కుమార్ సత్యహేమజ, నిర్విఘ్న, వినూత్న సహకారంతో స్వీట్లు అందజేశారు. అన్న ప్రసాద సేవా కార్యక్రమంలో కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, సీతామహాలక్ష్మి, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, సూరే గీత, కందుకూరి దేవి, మహేశ్వరి, శైలజ, అన్నపూర్ణ, కుమారి, వెంకాయమ్మ, భానుతేజ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో వాగ్దేవి విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులను వాగ్దేవి విద్యార్థులు సాధించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు రామకోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావులు విద్యార్థుల ను అభినందించి మాట్లాడారు. జూనియర్ ఇంటర్‌లో ఓ.వెంకటేష్, బత్తుల మౌనిక, యశ్వంత్‌రెడ్డి, యమున, తనుశ్రీలు 464 నుండి 465 మార్కులను సాధించారని తెలియజేశారు. అదే విధంగా 450 నుండి 465 లోపు వంద మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. సంతోష్‌నాయక్ బైపిసిలో 1000 మార్కులకు 970 మార్కులు సాధించారన్నారు. సిఈసిలో చంద్ర శేఖర్ 915 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో శ్రవణాంజలి 989 మార్కులు, సిరి 986 మార్కులు, మహేష్ 979 మార్కులు సాధించడం జరిగిందన్నారు. 950-989 మార్కుల ను 136 మంది సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో 92 శాతం, సీనియర్ ఇంటర్‌లో 94 శాతం ఉత్తీర్ణతతో టౌన్ ప్రథమస్థానాన్ని సాధించారని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు తెలియజేశారు.




# ఇంటర్‌లో 974 మార్కులతో టౌన్ ఫస్ట్ ఎస్‌కెకె జూనియర్ కళాశాల విద్యార్థిని

**చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్‌కెకె ఎస్‌సివిఎస్ జూనియర్ కళాశాల విద్యార్దులు మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో 85శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. నేడు ప్రకటించిన ఈ ఫలితాలలో బైసిపి గ్రూప్‌లో కళాశాలకు చెందిన షేక్ తమన్నా ముస్కాన 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచింది. సీనియర్ యంపిసిలో 1000 మార్కులకుగాను షేక్ బాజీవలి 940 మార్కులు, కె తేజ 928 మార్కులు, బొబ్బేపల్లి తేజ 871 మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ బైపిసిలో బోయ దీపిక 829 మార్కులు, బోయ స్రవంతి 827 మార్కులు సాధించి కళాశాలలో రెండు,మూడు స్దానాలలో నిలిచారు. అదేవిధంగా కాగా ఆ విద్యార్దినితో పాటు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దులను శనివారం సాయంత్రం పాఠశాలలో జరిగిన అభినందన సభలో చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి మైలవరపు శివానందకుమార్, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, సహాయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ యం వెంకటేశ్వరరావులు అభినందించారు.



## ఎక్కడ కళలు, కళాకారులు గౌరవించ బడతారో ఆరాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది : గోపాలకృష్ణ



**యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో ఎక్కడ కళలు, కళాకారులు, కళలు పూజింప బడతాయో అరాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, మన పురాణ కాలం నుండి చెప్పబడుతుందని, రాష్ట్ర తెలుగు అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని లింగరావుపాలెం గ్రామంలో శనివారం రాత్రి ప్రారంభమైన కొండవీటి కళాపరిషత్ 26వ జాతీయ స్థాయి అహ్వాన నాటికల పోటీల కార్యక్రమంలో అయన పాల్గొన్న సందర్భంగా పాత్రికేయులకు పలువిషయాలను తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ కళలు పునర్వైభవమ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రావటంతో కనబడుతుందని, కళాకారులు, కళలు, శాంతి, నిర్భయత్వం ఇవన్నీ రాష్ట్రంలో ప్రశాంతమైప జీవనానికి పునాదులు వేస్తున్నాయి. కళాకారులు గత సీఎంను దీనాతి దీనంగా వేడుకున్నా మెతుకు కూడా విదల్చని చరిత్ర చూసామని, తదుపరి మొన్న ఉగాది పురస్కారాలు కళారత్న హంస అవార్డులు 80మందికి పైగా ఇచ్చారని, ఒకోక్క హంస సుమారు అరుకిలోల బరువు ఉంటు ఒదని, అందరికీ ఇచ్చారని, ఉగాది పురస్కారాలు అందరికీ అందించారని, కళాకారుల పట్ల ఎంత ఔదార్యం చూపారో తెలుస్తుందన్నారు. మే 16వ తేది కందుకూరి పురస్కారాలు దాదాపు 130జిల్లా స్థాయి అవార్డులు కళాకారులకు అందిజేయ నున్నారని, ఇది అంతా కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని, నాడు శ్రీకృష్ణ దేవరాయలు వైభవం చెప్పుకున్నామని, అంత కన్నా ఎక్కువగా కళాకారులు జరుపుకుంటున్నారిని అన్నారు. త్వరలో సీఎమ్ జన్మదినం రానున్నదని, వారికి పాలాభిషేకం చేయాలని అనగా మా కళాకారులు ఇప్పటి నుండే మేము చేస్తామని ముందుకు వస్తున్నారని, ఇంతకు ముందు ప్రజా ప్రతినిధులు వివిధ వేషధారణల ద్వారా నవ్వులు పండించారని, వాటిని సీఎమ్ చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎమ్ పవన్ కళ్యాణ్ ఎంతగానో అనందించారని, అప్పుడు సీఎమ్ ఇటువంటి కార్యక్రమాల వల్ల కళయొక్క విలువను ఎంతగా పెంచిందని, సీఎమ్ కళలకు ఎక్కువ బడ్జెట్ పెడితే వైద్య ఖర్చులు తగ్గుతాయని, వైద్యశాలలకు పోయే పనిఉండదన్నారని, అటువంటి మహాను భావుడు సీఎమ్అని అన్నారు. మొన్న బుడమేరు పొంగిన సమయంలో ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి మందులు, అందినాయా, అహారం అందినాయా అన్న పరామర్శ చేసిన వ్యక్తి అని సీఎమ్పై పాట పాడి తన అనందాన్ని వ్యక్తపరిచారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌ను నిర్వహించారు. విద్యార్థులకు ఫ్రంట్ ఎండ్ వెబ్ టెక్నాలజీస్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ట్రైనర్ రఘువీర్ మాట్లాడుతూ జావా స్క్రిప్ట్ వంటి వాటిపై పట్టు సాధిస్తే ఉద్యోగాలు త్వరగా వస్తాయన్నారు. విద్యార్థులు వెబ్ అప్లికేషన్స్ రూపొందించడంలో మేళకువలను నేర్చుకోవాలన్నారు. వివిధ రంగాలలో వెబ్ డిజైనర్లకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ షేక్.మీరావలి, సెక్రటరీ కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 150 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## విజె విద్యార్థుల విజయ ప్రభంజనం

**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో వీ జే కళాశాల విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారని కళాశాల సెక్రటరీ, వికరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్.. తెలిపారు... సీనియర్ ఇంటర్ ఎంపీసీవిభాగంలో..జొన్నాదుల వెంకట నాగ అమృత 987/1000మార్కులతో



ప్రథమ స్థానాన్ని, వెనిగళ్ళ అనూష 980/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారని తెలిపారు.బైపీసీ విభాగంలో పి. వెంకట శారదాంబ 949/1000మార్కులతో ప్రథమ స్థానాన్ని, టీ. చరణ్ తేజ 945/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి. వెంకట సాయి లోకేష్ 945/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారని చెప్పారు.ఎ ఇఇసి విభాగంలో రీ. కీర్తి నాగసాయి మార్కులతో ప్రథమ స్థానాన్ని ,గి. శ్రీధర్ ఆనంద్ 905/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు.బీనిది విభాగంలో బి. రమ్య 959/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, సీఈసీ విభాగంలో ప్రవల్లి మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఆశ్రిత 848 /1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు.





జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో వి. బిందు పల్లవి 464/470 మార్కులతో ప్రథమ స్థానాన్ని,జు. హాసిని 460/470 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బైపీసీ విభాగంలో రీ. వెంకట నాగ హేమ్ సాయి 427/440 మార్కులతో ప్రథమ స్థానాన్ని, వి. ఉపేంద్ర 424/440 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఎంఈసి విభాగంలో తి. రాకేష్ సాయి తేజ 480/500 మార్కులతో ప్రథమ స్థానాన్ని,ద్వి. భువనలక్ష్మి 476/500 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. సీఈసీ విభాగంలో రీ. చరణ్య 471/500 మార్కులతో ప్రథమ స్థానాన్ని,రీ. జయశ్రీ 466/500 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారని కరస్పాండెంట్ ప్రేగాడ రాజశేఖర్ తెలియజేశారు.ఈ ఘన విజయాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, సహకరించిన అధ్యాపక సిబ్బందికి,తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ అవ్వారి సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావువైస్ ప్రిన్సిపల్ జి. లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జివిహెచ్ఎస్ ప్రసాద్‌ను, ఇతర కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త: చిలకలూరిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ఎంపికైన జివిహెచ్ఎస్ ప్రసాద్‌ను, ఇతర కార్యవర్గాన్ని శనివారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి అభినందించారు. నూతన కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన అధ్యక్షులు జివిహెచ్ఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులు వై శ్రీనివాసరావు, కార్యదర్శి పమిడి రాజకుమార్, సహాయ కార్యదర్శి షేక్ సైదావలి, కోశాధికారి జి శివరామకృష్ణ, ఇతర సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ప్రత్తిపాటి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్‌సెల్ సభ్యులు డి కోటేశ్వరరావు, ఈపూరి బ్రహ్మానందం, ఎస్ శివకుమార్, టి ఎస్ జాన్, టి రవీంద్ర, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## దండా బ్రహ్మానందం, లక్ష్మీ రాజ్యం కళ్యాణవేదికను ప్రారంభించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు

చిలకలూరిపేట,ఏప్రిల్12,ప్రభాతవార్త: కాకతీయ అన్నసత్రసంఘం క్షేత్రంలో నూతనంగా రూ 25లక్షలతో నిర్మించిన దండా బ్రహ్మానందం, లక్ష్మీరాజ్యం కళ్యాణవేదికను భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు కాకతీయ అన్నసత్ర సంఘం అధ్యక్షుడు శేఖ సుబ్బారావు అధ్యక్షత వహించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రంలో పేద ప్రజల కోసం నూతనంగా నిర్మించిన ఈ కళ్యాణ వేదికలో అన్ని కులాలలో ఉన్న పేదవారు వివాహం చేసుకోవడానికి ఈ వేదికను అందించడం సూచించారు. కాకతీయ అన్నసత్రం చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాట్రస్ట్ (హైదరాబాద్) అధ్యక్షుడు బొల్లినేని కృష్ణయ్య, సిద్ధార్థ అకాడమి (విజయవాడ) కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, కాకతీయ అన్నసత్ర సంఘం కార్యదర్శి తుమ్మల రమేష్ చంద్రబోస్, కోశాధికారి ముత్తినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం కళ్యాణవేదిక నిర్మాణ దాతలైన దండా బ్రహ్మానందం ఆయన సతీమణి లక్ష్మీరాజ్యంలను జస్టిస్ లావు నాగేశ్వరరావు సత్కరించారు. దండా బ్రహ్మానందం దంపతులు పేద విద్యార్థులకు చేస్తున్న కార్యక్రమాలను కూడా ఆయన అభినందించారు. అదేవిధంగా సభలో అతిధులుగా పాల్గొన్న బొల్లినేని కృష్ణయ్య, పాలడుగు లక్ష్మణరావు, కాకతీయ అన్నసత్రం మాజీ అధ్యక్షుడు బొబ్బా సుబ్బారావు తదితరులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నసత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఎంఈసి లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభ చాటిన శ్రీమేధా విద్యార్థులు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధా విద్యార్థులు ఎంఈసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో అత్యున్నత మార్కులు సాధించారని సంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు.గత 20ఏండ్లుగా ఇంటర్మీడియట్



ఫలితాల్లో స్టేట్ టాప్,అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించి శ్రీమేధ విద్యాసంస్థలు విజయభేరి మోగించిందన్నారు.2025జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంఈసి విభాగంలో 500మార్కులకు జి.వంశీప్రియ491, సిహెచ్ తన్మయి 491, ఎస్.యోషిత 490, పి.కృష్ణ చైతన్య 490, వి.యుక్త యువరాణి 489. ఎంఎల్‌వివిఎన్ యశస్విని 489, వై.తన్వీశ్రీ 488, ఎస్ మేఘన 488, సీఈసీ విభాగంలో కె.సర్వంత్ సైన 458, మార్కులతో శ్రీమేధ విద్యార్థులు అగ్రభాగాన నిలిచారని ఆయన తెలిపారు.సీనియర్ ఇంటర్ ఎంఈసీ విభాగంలో ఆర్.యోమిత మహి-979, ఎన్.వి.కౌశిక్ సాయి 979, విజే సాయిశ్రీయ 975, కె.వైశిల్య 972, సీఈసి విభాగంలో పి.సందీప్‌కుమార్ 952 మార్కులతో టాపర్లు గా నిలిచారన్నారు.టాప్ మార్కులు సాధించి తమ విజయపరంపరకు కారణమైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. టాపర్లను శ్రీమేధ డైరెక్టర్ అన్నా నందకిషోర్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీలక్ష్మి అభినందించి మెమెంటోలను అందజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** నేడు విడుదలైన ప్రథమ ద్వితీయ సంవత్సర ఇంటర్



ఫలితాల్లో జిల్లాలో నారాయణ జూనియర్ కళాశాలల విద్యార్థిని,విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినందుకు స్థానిక నారాయణ జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నారాయణ సంస్థల డిజిఎం శ్రీనివాసులు రెడ్డి,కోర్ డిన్ సబ్జెక్ట్ ఎక్స్‌ఫర్ట్ తార్నాక చంద్రశేఖర్ పాల్గొని విజేతలను పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.ఈ సభను ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడుతూ ప్రణాళికా బద్ధమైన సిలబస్‌ను అనుసరిస్తూ అవగాహన పై ఏకాగ్రత దృష్టి సారించి ప్రతి ఒక్కరి మీద ప్రత్యేకశ్రద్ధ తీసుకొని వారాంతపు పరీక్షలు రాయిస్తే,విశ్లేషణలతో సందేహాలు నివృత్తిచేస్తూ, సుదీర్ఘ అనుభవం గల అధ్యాపకులచే బోధనలు ఇప్పిస్తూ,పటిష్టత గల శిక్షణ మాకు నారాయణ విద్యాసంస్థలు అందించడం వలన ఈ అత్యుత్తమ మార్కులు సాదించుటకు వీలుకలిగిం దని తమ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా తెలియజేశారని డీజిఎం సబ్జెక్ట్ ఎక్స్‌ఫర్ట్ తెలియజేశారు.తమ విద్యార్థులు ఆకుంఠిత దీక్ష, పట్టుదల,అంకితభావం క్రమశిక్షణ, విద్యాబోధనపై శ్రద్ద సమయపాలను పాటించుట వలన వరుసగా ప్రథమ సంవత్సరం ఎంపిపి విభాగంలో 470మార్కులకు గాను 466 షేక్ కరిష్మా,ఎండి ఖయ్యూం, ఒవి.కార్తీక్ 465పైన (16 మంది), 464పైన (42మంది), 463 పైన (82మంది), 462పైన (111 మంది), 461 పైన (138మంది), 460పైన (154 మంది), బైపిసీలో 440కి గాను 435 సిహెచ్ మహాలక్ష్మి, ఎస్ తహసీన్, పి.సైమా, 434పైన (4), 433పైన (6), 432పైన (9), 431 పైన (12), 430పైన (16), ద్వితీయ సంవత్సరం ఎంపిసి,బైపిసి విభాగాల్లో 1000కి గాను 990ఒక్కరికి,989పైన (4), 988పైన (5), 987 పైన (12), 986(17), 985 పైన (30), 980పైన 91మంది టాప్ మార్కులు సాదించారని డీన్లు వల్లభరావు, కోటేశ్వరరావు, మురళీ, సుభాని, ఎజిఎంలు హనుమంతరావు, రాజు,రామకృష్ణ ,రామారావు, అపర్ణలు తెలియ జేశారు.ఈ అద్భుతమైన ఫలితాలు సాధించుట లోమా పిల్లల కృషితోపాటు ఎటువంటి మానసిక ఒత్తిడిలేకుండా క్రమశిక్షణ నేర్పి విద్యాబోదనర చేసిన అధ్యాపకులు, ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు,కృషి సలహాలు ఎంతో దోహదపడ్డాయని విద్యార్థుల తల్లిదండ్రుల సంతోషంగా తెలిపారని ఆయా బ్రాంచీల ప్రిన్సిపాల్స్ వేద,ఉమాదేవి,సిహచ్ శ్రీనివాస్, రవికాంత్, సురేష్, శ్రీనివాస్,జానీ ,బాలకృష్ణ, పవన్,నారాయణరెడ్డి,భాషా తదితరులు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల అధికారులతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలతో హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెఎఫ్‌సి నుండి క్యారిమినాటి కల్ట్‌కో క్రియేషన్‌గా సాసీ పాప్‌కార్న్

**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** అతిపెద్ద యూట్యూబర్ క్యారిమినాటి భాగస్వామ్యంతో కొత్తమెను అందుబాటులోకి తెచ్చామని కెఎఫ్‌సి ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఫింగర్ లింకింగ్ చక్కని సాసీ పాప్‌కార్న్‌ను అందిస్తున్నామన్నారు. 67మిలియన్ల ఫాలోయర్లున్ను క్యారిమినాటి ఉత్పత్తికి, తన సొంత అభిరుచిని 1200 పైగా వున్న కెఎఫ్‌సి రెస్టారెంట్‌లలో లభిస్తుందన్నారు.

## బోరు ఏర్పాటుకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన

**గుంటూరు తూర్పు.ఏప్రిల్12,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామని, అన్ని ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. పాత గుంటూరులోని అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో రూ.5 లక్షలతో నూతన బోరు ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బోరు ఏర్పాటు చేయాలని స్థానికులు అడిగిన వెంటనే పనులు ప్రారంభించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలంలోనే కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యర్రీ ధనలక్ష్మి , జాగర్లమూడి శ్రీనివాసరావు, గాలి సతీష్ బాబు, అల్లం బాజీ, జ్యోతుల జస్వంత్, బట్ట రాజా, హేమంత్ గుప్తా, శ్రీను నాయక్, సుబ్బారావు, భాస్కర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ సహకారంతో చిరువ్యాపారులకు టీఫిన్ బండ్లు పంపిణీ

**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన అబ్దుల్ జానీ, నల్లమోతుల మాధవి, మంగళగిరి పట్టణానికి చెందిన చింతలపూడి దుర్గ, తాడేపల్లి పట్టణానికి చెందిన షేక్



సాహిల్‌కు శనివారం టీఫిన్ బండ్లు పంపిణీ చేశారు. అద్దె బళ్ళు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని తమకు బండ్లు అందజేయాలని చిరువ్యాపారులు మంత్రి నారా లోకేష్‌ని కోరగా స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా టీఫిన్ బండ్లు అందజేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగుజీవులకు మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో వివిధ రకాల విలువైన బండ్లను తయారు చేయించి అందిస్తున్నారని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటికే ఎందరో చిరు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు, టీఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి మండల ప్రధాన మల్లవరపు వెంకట్, నవులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, , గోవాడ రవి, తోట శ్రీనుబాబు, కొల్లి వెంకట్రావు, బత్తుల నాగరాజు, తోట సాంబయ్య, రుద్రు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ, పలనాడు కళాశాలల విద్యార్థుల విజయభేరి

**మాచర్లటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరపు ఫలితాల్లో పలనాడు, ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు అసాధారణమైన మార్కులతో డివిజన్, పట్టణ ప్రథమ స్థానాన్ని



సాధించినట్లు కళాశాలల కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి తెలిపారు. పలనాడు జూనియర్ కళాశాల విద్యార్థిని సీనియర్ ఇంటర్ ఎంపీసీలో మునుపల్లి భానుమతి 987 మార్కులతో డివిజన్ స్థాయిలో, పట్టణ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. రాచూరి జలీల్ 977, రాళ్లపల్లి స్వాతి 976 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థిని సయ్యద్ నాజియా పర్వీన్ 968, జీవీఎల్ సాహితి 965, జి.ప్రవీణ్ 965 మార్కులు పొందినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో పి.మోషే 939, జి.హారిక 928, షేక్ వాహిదా 923 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ సీఈసీ ఫలితాల్లో జె.నాగదుర్గ 903 మార్కులతో పట్టణంలో ద్వితీయ ర్యాకు పొందినట్లు తెలిపారు. పలనాడు జూనియర్ కాలేజీ విద్యార్థులు 25 మంది ప్రతి జూనియర్ కళాశాల విద్యార్థులు 16 మంది 900 పైగా మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థి కె.దుర్గా తిరుపతిరావు, 464 మార్కులతో డివిజన్, పట్టణ ప్రథమ స్థానాన్ని పొందినట్లు తెలియజేశారు. పలనాడు జూనియర్ కళాశాల విద్యార్థి తిర్లికా విశ్వచైతన్య 461 మార్కులతో పట్టణ ద్వితీయ స్థానాన్ని, రాచమడుగు లక్ష్మీసుహాశ్రీ 460, కొత్తమాసు వెంకట అనంతలక్ష్మి నిహిత్ 458, ఎ.శ్రీలక్ష్మి 453 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో షేక్ షమీనా 409 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానాన్ని, ఎస్.ఉదయరాజు 401 మార్కులతో పట్టణంలో ద్వితీయ స్థానాన్ని అదేవిధంగా జూనియర్ ఇంటర్ సీఈసీ విభాగంలో కె.సాయిరమ్య 457 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానాన్ని పొందినట్లు తెలిపారు. పల్నాడు జూనియర్ కళాశాల విద్యార్థులు 22 మది, ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు 15 మంది 400 పైగా మార్కులు సాధించారు. గ్రూపు సబ్జెక్టుల్లో వందకు వందశాతం ఫలితాలను నలుగురు విద్యార్థులు పొందారు. ఉత్తమ ఫలితాల సాధనలో కృషి చేసిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ నూతలపాటి శివభాస్కర్, మర్రి వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల డైరెక్టర్లు ఇరువంటి ఆంజనేయశాస్త్రి, షేక్ మస్తాన్‌వలి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్ ఎంపీసీలో కె.దుర్గా తిరుపతిరావు 468, ద్వితీయ ఎంపీసీ గ్రూపులో 987 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించి, పల్నాడు చరిత్రలో ఎప్పుడూ పొందని మార్కులు వచ్చాయన్నారు. కళాశాలకు, పట్టణానికి, కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రామప్ప ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

**మాచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని జమ్మలమడక రోడ్డులో ఉన్న గంగాపార్వతీ వర్ధిని సవమేత చింతల రామలింగేశ్వరస్వామి (రామప్ప) ఆలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులు శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన జూలకంటి దంపతులను వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామివార్లకు పట్టుస్త్రాలు, బంగారు గొలుసుతో కూడిన మంగళసూత్రాలను



సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆలయం వెనుక భాగంలో ఉన్న యాగశాలలో పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే జూలకంటి, ఆయన సతీమణి శోభారాణిని ఘనంగా ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలి : కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్.ఏప్రిల్12,ప్రభాతవార్త :** అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అక్షయ పాత్ర సిబ్బందికి స్పష్టం చేశారు. శనివారం నగరంలోని బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి అన్న క్యాంటీన్లలో ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు అన్నా కాంటీన్ కు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదన్నారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు.



## గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన

**గుంటూరు కార్పొరేషన్.ఏప్రిల్12,ప్రభాతవార్త :** గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలన పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన గుంటూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఇ.మారయ్య బాబు కల్పించారు.శనివారం గుంటూరు నగర పరిధిలోని పొన్నూరు రోడ్డులో హుస్సేన్ నగర్ ప్రాంతంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో గంజాయి, మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాల దుష్ప్రభావాల గురించి, గంజాయి/ మాదకద్రవ్యాల అమ్మకం, వినియోగాన్ని నిర్మూలించడానికి తీసుకోవలసిన నివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత ఆ ప్రాంతంలోని ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో , గుంటూరు1 ఎక్సైజ్ స్టేషన్ సీఐ బి.లత, ఎస్సైలు లు ఎండి కె షరీఫ్, టి. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల విజయదుందుభి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో గుంటూరు ప్రభుత్వ



బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 52శాతంతో 502మందికి గాను 261మంది, ద్వితీయ సంవత్సరంలో 75శాతంతో 401కి గాను 293మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.కళాశాల్లో పఠాన్ తస్వీయి సుల్తానా ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 998మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారన్నారు.మహ్మద్ ఆఫీస్ తబసం బైపీసీ నందు 1000మార్కులకు గాను 965మార్కులు సాధించారని,పి.దీపిక బైపీసీలో 963,సీఈసీ లో మనీషా కుమారి 952, ఎంఈసీ లో ఆ.రాజేశ్వరీ 967, హెచ్ఈసి లో దివ్య ఓలివ 895మార్కులు సాధించారన్నారు.ప్రథమ సంవత్సరంలో ఎంపిపీలో వెంకట శివలావణ్య 470 మార్కులకు గాను 456మార్కులు సాధించారని తెలిపారు.రెహనా కౌసర్ 452మార్కులు,సిఈసీలో ఎండి సానియా 471,దివ్యశ్రీ 434,బైపిసీలో ఎన్ సుష్మ 425,డి.సారిక బైపిసీలో 416,ఎండి హజారా సాజిత 408మార్కులు సాధించారని ఆమె పేర్కొన్నారు.కళాశాల నుంచి 46మంది విద్యార్థులు 90శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారన్నారు.ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది అభినందించారు.ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా పట్టుదలతో మంచి మార్కులు సాధించారని ఇందుకు కారణమైన తమ కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందిస్తున్నట్లు సునీత వెల్లడించారు.

## ఘనంగా న్యాయవాది రహీమ్ జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది సయ్యద్ అబ్దుల్ రహీమ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కక్షిదారులకు సత్వరమే న్యాయ సేవలు అందించడంతో పాటు ప్రతి ఒక్కరితో న్యాయవాది రహీమ్ స్నేహభావంతో మెలుగుతూ ఉంటారని పలువురు న్యాయవాదులు కొనియాడారు. భవిష్యత్తులో ఇదే విధంగా ఉంటూ నిండు నూరేళ్ళు జీవించాలని పలువురు ఆకాంక్షించారు. తొలుత న్యాయవాది రహీమ్ కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం పలువురు న్యాయవాదులు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్, న్యాయవాదులు చిట్టా విజయభాస్కరరెడ్డి, ఇరగంటి ఎల్లారెడ్డి, మర్రి వెంకట సుబ్బారెడ్డి, ఏపీపీ బగ్గి నరసింహారావు, దాసరి జ్ఞానరాజ్‌పాల్, అంకాళ్ళ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, చావా బాబురావు, రాజవరపు శివ నాగేశ్వరరావు, నరసింహారావు, ఎం.ఏడుకొండలు, కాశీమాల మార్క్, బాదినీడి శ్రీనివాస యాదవ్, మామిడి ప్రకాష్‌రావు, సాంబశివరావు, పిల్లి సుధీర్‌బాబు, శివ నాగేశ్వరరావు, పూర్ణ, బగ్గి పవన్‌కుమార్, న్యాయవాది గుమస్తాలు కోటిరత్నం, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందుకున్న బాపనపల్లి, బత్తుల, అవ్వారు.

**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల నుంచి 2024 2025 సంవత్సరాలకు సంబంధించి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ సభ జరిగింది. సభకు సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు. జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదగా ఉత్తమ జర్నలిస్టులుగా బాపనపల్లి శ్రీనివాసరావు,బత్తుల సాంబశివరావు, వెటరన్ జర్నలిస్టుగా అవ్వారు శ్రీనివాసరావు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు బాపనపల్లి, బత్తుల, అవ్వారును అభినందించారు.



13-4Pg5exHMNWJQE.qxd:13-4Pg5exHMNWJQE.qxd 13/04/25 10:06 PM Page 1



### చంద్రుడిపై మానవ వ్యర్థాల తొలగింపునకు ఐడియా ఇవ్వండి..

# రూ.25 కోట్ల ప్రైజ్‌మనీ పట్టుకెళ్లండి: నాసా

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** చంద్రుడిపై దాగి ఉన్న పలు విషయాలను తెలుసుకునేందుకు చాలా దేశాలు యేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. దాదాపు 50 యేళ్లుగా అమెరికా అంతరిక్ష సంస్థ నాసా (ఎన్ఎఎస్ఎ) జాబిల్లిపై తమ వ్యోమగాములను పంపుతోంది. దీంతో అక్కడ మానవ వ్యర్థాలు కుప్పగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే నాసా ఓ ఆఫర్ ప్రకటించింది. వాటిని తొలగించేలా లేదా రీసైక్లింగ్ చేసేలా వినూత్న పరిష్కారం చెబితే మూడు మిలియన్ డాలర్ల (దాదాపు 25 కోట్లు) నజరానా అందిస్తామని తెలిపింది. నాసా 1969 నుంచి 1972 మధ్య కాలంలో అపోలో మిషన్ ద్వారా వ్యోమగాములను చంద్రుడిపై పరిశోధనల కోసం పంపించింది. ఆరుసార్లు విజయవంతంగా మిషన్ల ల్యాండింగ్స్ జరిగాయి. వ్యోమగాములు పరిశోధన కోసం జాబిల్లి నుంచి కొంత నమూనా తీసుకువచ్చాయి. అయితే లూనారీ మాడ్యూల్‌లో



నిల్వ ఉంచే పరిమితిని దృష్టిలో ఉంచుకున్న వ్యోమగాములు అనవసరమైన వస్తువులను బయటకు విసిరేసి వచ్చారని నాసా తాజాగా తెలిపింది. వీటిలో మానవ వ్యర్థాలే అధిక మొత్తంలో ఉన్నట్లు వెల్లడించింది. వీటిని చిన్నచిన్న బ్యాగుల్లో ఉంచి జాబిల్లిపై పడేసి వచ్చారని తెలిసింది. ఇలా మొత్తం 96 సంచుల వ్యర్థాలు చంద్రుడిపై ఉన్నాయి. వాటిని అక్కడి నుంచి తొలగించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకున్న నాసా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. లూనారీ సైకిల్ ఛాలెంజ్ పేరిట దీన్ని ప్రారంభించింది. వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఉపాయాలు ఇవ్వాలంటూ ఆహ్వానంపలికింది. ఈ ఛాలెంజ్‌లో గెలిచిన వారికి 3మిలియన్ డాలర్లు అందజేస్తామని ప్రకటించింది. చంద్రుడిపైనే కాక అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు తాము ఉపయోగించిన వస్తువులను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగిస్తుంటారు. అక్కడ ఉండే మానవ సంబంధిత వ్యర్థాలను నిర్మూలించాలన్నా, తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నా సవాళ్లతో కూడుకున్న అంశం. ఈ కోణంలోనూ ఆలోచించిన నాసా తాజాగా ప్రకటన చేసింది. భవిష్యత్తులో చందమామపైకి మానవులను తీసుకెళ్లడం, అక్కడ వారి జీవన విధానాన్ని పెరుగుపరచడంలో ఇప్పుడు ఇచ్చే ఐడియా ఎంతో కీలకమవ్వనున్నట్లు తెలుస్తోంది.



## సుప్రీం తీర్పుపై కేరళ గవర్నర్ అసహనం

**తిరువనంతపురం, ఏప్రిల్ 12:** శాసనసభ ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి నుంచి గవర్నర్ వరకు నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిని న్యాయవ్యవస్థ మితిమీరిన జోక్యంగా ఆయన అభివర్ణించారు.మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన సభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించాలా?వద్దా? అనేది పూర్తిగా పార్లమెంట్ పరిధిలోని విషయమని, ఇది ఏ మాత్రం కోర్టుల పరిధిలోని అంశం కాదని ఆర్లేకర్ పేర్కొన్నారు."బిల్లులపై గవర్నర్ ఎంత కాలపరిమితిలోపు నిర్ణయం తీసుకోవాలి? అనేది రాజ్యాంగంలో లేదు. ఒక వేళ సుప్రీంకోర్టు ఈ కాలపరిమితిని నిర్దేశిస్తే, అది రాజ్యాంగ సవరణకు సమానం అవుతుంది. కానీ కోర్టు అలా చేయడానికి వీలులేదు. ఇది పార్లమెంట్‌కు మాత్రమే ఉన్న అధికారం.సుప్రీంకోర్టు ఆ అధికారం లేదు! సుప్రీంకోర్టు తమిళనాడు, కేరళ సమస్యలు భిన్నమైనవని ఆయన అన్నారు. ఏదేమైనా ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు పంపించకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు."రాజ్యాంగ సవరణలు న్యాయవ్యవస్థ చేస్తుంటే, శాసన సభ, పార్లమెంట్‌లు ఎందుకు? ఇలాంటి అంశాల్లో సవరణలు చేయాలంటే పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉండాలి. అలాంటిది ఇద్దరు న్యాయమూర్తులకు రాజ్యాంగాన్ని మార్చేంత అధికారం ఉంటుందా? ఇది పూర్తిగా న్యాయపరమైన అతిక్రమణ. కోర్టు తీర్పుల్లో జాప్యం ఎందుకు? బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. కానీ అది కేవలం కార్యనిర్వాహక వర్గానికి మాత్రమే పరిమితమైంది కాదు. హైకోర్టులు, సుప్రీంకోర్టులు ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయమూర్తుల వద్ద ఈ జాప్యాలకు తగిన కారణాలు ఉన్నట్లే, గవర్నర్‌లకు కూడా తగిన కారణాలు ఉంటాయి. దానిని అందరూ అంగీకరించాల్సిందే అని అర్లేకర్ అన్నారు. గవర్నర్లు బిల్లులు ఆమోదించడానికి తగిన కాలపరిమితి ఉండాలని ప్రజలు భావిస్తే, దానిని పార్లమెంట్‌లో చర్చించి, తరువాత మాత్రమే అమలు చేయాలని ఆర్లేకర్ అన్నారు.ఇది చారిత్రాత్మకం. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు చర్య తీసుకోవడానికి గడువువిధిస్తూ సుప్రీంకోర్ట్ ఆదేశించడాన్ని రాజ్యసభ ఎంపీ కబిల్ సిబల్ సమర్థించారు. సుప్రీం తీర్పు సమాఖ్యవాదానికి ఎంతో మంచిదని, చరిత్రాత్మక తీర్పు అని కొనియాడారు. సుప్రీంకోర్ట్ తాజాతీర్పుతో, డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి అది పెద్దవిజయం లభించింది. దేశంలో మొదటిసారి గవర్నర్ ఆమోదం లేకుండానే 10 బిల్లులు చట్టంగా మారాయి.

## 21న భారత్‌కు అమెరికా ఉపాధ్యక్షుడు రాక

### ఆయనతోపాటే ఎన్ఎస్ఎ మైఖేల్ వాల్జ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ ఈనెల 21న భారత్‌కు రానున్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుదేశాలపై ప్రతీకార సుంకాలు విధించి, వాణిజ్య యుద్ధం ప్రారంభించిన నేపథ్యంలో, ఈ ఇరువురు నేతలు భారత్‌కు రానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాన్స్‌కు మోదీ విందు ఏర్పాటుచేస్తారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ ఇద్దరూ వేర్వేరుగా భారత్‌లో పర్యటించనున్నట్లు అమెరికా వర్గాలు చెబుతున్నాయి. వాన్స్ తన కుటుంబంతో కలిసి ప్రైవేట్‌గా భారత్‌లో పర్యటన చేయనున్నారు. వాన్స్ భార్య చిలుకూరి ఉష తెలుగు మూలాలున్న అమెరికన్. ఆమె ప్రస్తుతం అమెరికన్ సెకండ్ లేడీగా ఉన్నారు. వారు తమ పిల్లలతో కలిసి వేసవి కాలంలో సిమ్లా, హైదరాబాద్, జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారని సమాచారం. అయితే వాన్స్‌ది ప్రైవేట్ పర్యటన అయినప్పటికీ భారత ప్రధాని నరేంద్ర మోదీ, వారిని విందుకు ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం. 21నుంచి 23 వరకూ వాల్జ్‌ది మాత్రం పూర్తిగా అధికారిక పర్యటన ఆయన ప్రధాని మోదీతో కలిసి ఇండో పసిఫిక్ భద్రతతో సహా పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. అలాగే హై టెక్నాలజీ, ఖనిజాలు, ఎగుమతులు మొదలైన రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. ఈనెల 22 నుంచి రెండు రోజుల పర్యటన కోసం వాన్స్, వాల్జ్ ఇద్దరూ సౌదీ అరేబియాకు వెళ్లనున్నారు. అయితే అంతకు ముందే వారిద్దరూ భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉంది. వాల్జ్ ఎన్ఎస్ఏ అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌లతోనూ చర్చలు జరిపే అవకాశం ఉంది. భారత్‌పై టారిఫ్‌ల భారం తగ్గిస్తారా?డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా మిగతా దేశాలన్నింటికీ 90 రోజుల పాటు టారిఫ్ రిలీఫ్ ప్రకటించారు. దీనితో అప్పటి వరకు భారీ నష్టాల్లో మునిగిపోయిన స్టాక్ మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. అయితే ఇదే సమయంలో చైనా, అగ్రరాజ్యం అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించి వాణిజ్య యుద్ధాన్ని మరింత ఉద్భృతం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ పర్యటనకు వాన్స్, వాల్జ్‌లు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. బహుశా వాణిజ్య సుంకాల విషయంలో వీరు కీలక చర్చలు జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది.



## అణుఒప్పందంపై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, అమెరికా అడుగులు



**టెహ్రాన్, ఏప్రిల్ 12:** అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలకు తాను సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో న్యూక్లియర్ డీల్‌పై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, యుఎస్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తన అణు కార్యక్రమంపై అమెరికాతో న్యాయమైన ఒప్పందం చేసుకోవడానికే ఎదురుచూస్తోందని.. ఖమేనీ సన్నిహితుడు అలీ షమ్ఖానీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. కెమెరాల ముందు మాట్లాడుతూ, అందరికీ ప్రదర్శనలు ఇవ్వడానికి బదులు టెహ్రాన్ నిజమైన, న్యాయమైన ఒప్పందాన్ని కోరుతోందని ఆయన అన్నారు. ఇందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అమెరికాతో పరోక్ష చర్చల కోసం మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఇరాన్ తమ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిని ఒమన్‌కు పంపుతున్నట్లు షమ్ఖానీ వెల్లడించారు. ఈ విషయంలో వాషింగ్టన్ అసంబద్ధమైన డిమాండ్లను, సమస్యలు లేవనెత్త కుండా అనుకూలంగా వ్యవహరిస్తే.. అగ్ర రాజ్యంతో కొత్త అణు ఒప్పందాన్ని కుదు ర్చుకునే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం టెహ్రాన్ అణు కార్యక్ర మంపై ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో ఇరాన్, అమెరికా శనివారం ఒమన్‌లో దౌత్యపరమైన చర్చ లు జరపనున్నాయి. ఈ చర్చలకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి, అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ నాయకత్వం వహించను న్నారు. ఈ నేపథ్యంలో అలీ షమ్ఖానీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ తమతో ప్రత్యక్ష చర్చలకు రావాలని అమెరికా కోరుతుండగా.. పరోక్ష చర్చలైతేనే తాము ముందుకు వస్తామని ఖమేనీ స్పష్టం చేశారు. అయితే ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సైనిక చర్యలుతీసుకోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇక ఇరాన్‌తో గతంలో అణు ఒప్పందం చేసుకున్న అమెరికా2018లో ట్రంప్ హయాంలోనే దాని నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

### బెంగాల్‌లో చెలరేగిన ఉద్రిక్తతలు

## ముగ్గురు మృతి, 110 మంది అరెస్టు

**కోల్‌కత్తా, ఏప్రిల్ 11:** వక్ఫ్ (సవరణ) చట్టంకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్‌లో మళ్లీ హింస చెలరేగింది. శుక్రవారం నుంచి కొన సాగుతున్న నిరసనలు మళ్లీ హింసాత్మకంగా మారాయి. శనివారం మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి రోడ్లను దిగ్బంధించారు. ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై నిరసనకారులు రాళ్లు రువ్వడంతో పరిస్థితి హింసాత్మకంగా మారింది. నిరసనలు ఉద్రిక్తతలకు దారితీసిన సంఘటనల్లో ఇప్పటివరకూ ముగ్గురు చనిపోయారని పోలీసులు ప్రకటించారు. ఘర్షణల్లో ఇద్దరు మృతిచెందగా కాల్పుల్లో మరొకరు మృతి చెందారని తెలిపారు. ఆందోళన కారులను అదుపు చేసేందుకు పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ హింసకు కారణమైన 110 మందికిపైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితి ఇప్పటికీ ఉద్రిక్తంగానే ఉందని, హింసాత్మక చర్యలు నెలకొంటున్న నేపథ్యంలో ముర్షిదాబాద్ జిల్లాలో పలు నిషేధాజ్ఞలు విధించామని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశామని అధికారులు తెలిపారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వ్యాప్తిచేస్తున్న వదంతులను పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఘర్షణల్లో గాయపడిన 10 మంది



పోలీ సులు ఓ యువకుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిందని, ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని, అయితే పశ్చిమబెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. మైనారిటీలు, వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. ఒకప్పుడు బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం కలిసి ఉండేవని, తర్వాత విభజన జరిగిందని అన్నారు. ఇక్కడే ఉండిపోయిన మైనారిటీలకు రక్షణ కల్పించడం మన బాధ్యతని, తాను ఉన్నంతకాలం వారిని, వారి ఆస్తులను రక్షిస్తానని చెప్పారు. కాగా, తాజాగా చోటుచేసుకున్న నిరసనలపై బెంగాల్‌లోని ప్రతిపక్ష బీజేపీ స్పందించింది. పరిస్థితిని అదుపు చేయడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విమర్శలు గుప్పించింది. దీన్ని అదుపులోకి తీసుకురావడానికి అవసరమైతే కేంద్రం సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని, సమాజంలోని ఇతర వర్గాల్లో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి దుష్టశక్తులు చేస్తున్న ప్రయత్నమని మండిపడింది.

## స్యూట్‌కేస్‌లో గర్ల్‌ఫ్రెండ్: జిందాల్ వర్సిటీ విద్యార్థి సాహసకృత్యం



**సోనిపట్(హర్యానా), ఏప్రిల్ 12:** ప్రేమించిన అమ్మాయిని కలవానుకున్న ఒక విద్యార్థి పెద్ద సాహసం చేసాడు. తన గర్ల్‌ఫ్రెండ్‌ను ఎవరికీ తెలియకుండా సూట్‌కేస్‌లో కూర్చోబెట్టి బాయ్స్ హాస్టల్‌కు తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. అయితే యాజమాన్యానికి అనుమానం వచ్చి సూట్‌కేస్ తెరవడంతో అసలు విషయం బయటపడింది. హర్యానాలోని సోనిపట్‌లో ఉన్న జిందాల్ యూని వర్సిటీకి చెందిన ఒక విద్యార్థి పెద్దసూట్‌కేస్‌తో హాస్టల్‌లోకి వచ్చాడు. అందులో ఏమున్నాయని సిబ్బంది అడిగితే దుస్తులు, వస్తువులు ఉన్నట్లు తెలిపాడు. ఆతడి తీరుపై అనుమానం వచ్చిన హాస్టల్ గార్డులు సూట్‌కేస్ తెరవాలనికోరగా నిరాకరించాడు. దీనితో వారు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి సూట్‌కేస్‌ను తెరిస్తే అందులోంచి ఒక అమ్మాయి బయటకు రావడంతో అవాక్కయ్యారు. ఈ సంఘటన మొత్తం మరో విద్యార్థి విడియోతీసి నెట్‌లో అప్‌లోడ్‌చేయడంతో వైరల్ అయింది. ఈ మధ్య సూట్‌కేసులు కూడా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయంటూ నెటిజన్లు ఛలోక్తులు విసురుతున్నారు.



## కథక్ కళాకారిణి కుముదిని కన్నుమూత

**అహ్మదాబాద్, ఏప్రిల్ 12:** ప్రముఖ కథక్ కళాకారిణి కుముదుని లఖియా 95వ ఏట కన్ను మూసారు. శనివారం ఉదయం అహ్మదాబాద్‌లో ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుముదుని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 1930లో జన్మించారు. ఈ నృత్యకళా రూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 1967లో అహ్మదాబాద్‌లో కదంబ సెంటర్‌ఫర్ డ్యాన్స్ సంస్థను స్థాపించారు. ఇందులో ఆమెచేసిన కృషికిగాను 2025లో భారత ప్రభుత్వం ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించింది. అంతకుముందే పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డునుకూడా అందుకున్నారు.

## బిజెపి తమిళనాడు చీఫ్‌గా నైనార్ నాగేంద్రన్



**చెన్నై, ఏప్రిల్ 12:** బిజెపి తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేం ద్రన్ ఎన్నికయ్యారు. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌ఛుగ్‌లు ఈ మేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నికల వెనక కేంద్రమంత్రి అమిత్‌షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి, అన్నాడిఎంకెలు జట్టు కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడి ఎంకెలో ఉన్న ఆయన తర్వాత బిజెపిలో చేరారు. 2020 జూలై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరు సెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభు త్వ పాలన, ప్రజలతో మమేకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు ఉండటంతో అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు విశ్లేషకుల అంచనా. అన్నాడిఎంకె, బిజెపిలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

## చైనాను అతలాకుతలం చేసిన దుమ్ముతుపాను

### 693 విమానసర్వీసులు రద్దు

**బీజింగ్, ఏప్రిల్ 12:** చైనాలో బలమైన గాలులతో పాటు ఇసుక తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. దేశ ప్రజలంతా భయంతో విలవిల్లాడిపోతుండగా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. ఎక్కడ ఉన్న వాళ్లంతా అక్కడే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దంటూ ప్రజలకు సూచనలు జారీ చేసింది. అలాగే వందలాది విమాన సర్వీసులను, రైళ్ల రాకపోకలను రద్దు చేసింది. అంతేకాకుండా దేశంలో జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లు సహా ఇతర ముఖ్య కార్యక్రమాలను సైతం నిలిపి వేసింది. డ్రాగన్‌దేశంలో శనివారం రోజు ఉదయం నుంచే బలమైన గాలులు వీస్తున్నాయి. దీనికి తోడు ఇసుక తుఫాను కూడా వస్తుండటంతో దేశం అంతా అల్లకల్లోలంగా మారిపోతోంది. దేశ రాజధాని బీజింగ్‌లో అయితే పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. భారీ గాలులకు అనేక చెట్లు నేలకొరిగాయి. ఎత్తైన స్తంభాలు సైతం పడిపోయాయి. మనుషులు సైతం గాలికి కొట్టుకుపోతుండడం, తీవ్రంగా ఇసుక గాల్లో కలిసి మనుషులపైకి దూసుకొస్తుండడంతో అక్కడి సర్కారు అప్రమత్తమైంది. బీజింగ్, డాక్సింగ్‌లో మధ్యాహ్నం వరకే వందలాది విమాన, రైల్వే సర్వీలును రద్దు చేసింది. ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తంగా 693 విమాన సర్వీసులను రద్దు చేసింది. అలాగే స్థానికంగా ఉన్న పార్కులను తాత్కాలికంగా మూసేశారు. అంతేకాకుండా ఫుట్‌బాల్ మ్యాచ్‌లు , ఇతర ముఖ్యమైన కార్యక్రమాలను సైతం నిలిపి వేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ గాలులు, ఇసుక తుఫాను ప్రభావం కొనసాగుతుండగా 75ఏళ్లలో ఎన్నడూ ఇంత శక్తివంతంగా గాలులు వీచలేదని సర్కారు చెబుతోంది. ముఖ్యంగా చైనా ఉత్తర, తీర ప్రాంతాల్లో ప్రమాదకర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజలు ఎక్కడ ఉన్నవారక్కడే ఉండాలని, బయటకు రావద్దని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఎలాంటి అత్యవసరం ఎదు రయినా అధికారుల సాయం తీసుకోవాలని చెప్పారు.

## పపువా న్యూగినియాలో భూకంపం: రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.2

**పోర్ట్‌మోర్స్‌బే, ఏప్రిల్ 12:** పపువా న్యూగినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.2గా నమోదైంది. శనివారం కోకోపో పట్టణానికి 115 కి.మీ. దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. దాదాపు ఒక నిమిషం పాటు భూమి కంపించిందని స్థానికంగా ఉన్న ఒక రిసార్ట్ నిర్వాహకుడు తెలిపారు. అయితే, తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. పపువా న్యూ గినియాలో భూకంపాలు సర్వసాధారణమే. అయినప్పటికీ ఈ ప్రకృతి విపత్తు కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ఇక, ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లలో 7.7 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. దీని కారణంగా ఒక్క మయన్మార్‌లోనే మూడువేల మందికిపైగా చనిపోయారు. వేల సంఖ్యలో గాయపడగా పలువురు గల్లంతయ్యారు.

## పాకిస్తాన్‌లో భూకంపం: జమ్ముకాశ్మీర్‌లోను ప్రకంపనలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 12:** పొరుగుదేశం పాకిస్థాన్ లో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. పాక్ రాజధాని ఇస్లామాబాద్ సమీపంలో శనివారం మధ్యాహ్నం 1 గంట స్థానిక కాలమానం ప్రకారం సమయంలో భూ ప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి జమ్ము కశ్మీర్‌లోనూ భూమి కంపించింది.

## చట్టంచేసిన కేంద్రాన్నే ప్రశ్నించండి

### వక్ఫ్‌చట్టం బెంగాల్‌లో అమలుచేయం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 12:** వక్ఫ్‌చట్టం అమలు పరంగా వశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి తన వైఖరిని స్పష్టంచేసారు. బెంగాల్‌లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన నేపథ్యంలో ఈస్పందన వచ్చింది. వక్ఫ్‌చట్టం మంగళవారంనుంచి అమ లులోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర మైనార్టీ వ్యవహారాలశాఖ నోటిఫికేషన్‌జారీచేసింది. దీనితో శనివారం బెంగాల్‌లోని ముర్షిదాబాద్, మాల్డా, సౌత్ 24 పరగణాలు, హుగ్లీజిల్లాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిరోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులుచేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీనితో 110 మందికిపైగా నిరసనకారులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసారు. ఈక్రమంలో మమతా ఎక్స్‌వేదికగా స్పందించారు. ప్రతిజీవితంఎంతో విలువైందని రాజకీయాలకోసం అల్లర్లకు పాల్పడవద్దని అలాంటి వారు సమాజానికే ప్రమాదకారులని అన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్దికోసం మతాన్ని దుర్వినియోగంచేసేప్రయత్నాలుచేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగిపోవద్దని పిలుపునిచ్చారు. మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్య అని శాంతిసామరాస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. మీరంతా వ్యతిరేకిస్తున్న చట్టం చేసింది మేం కాదని, కేంద్రం అని మీకు కావాల్సిన సమాధానాలు అడగాల్సింది కేంద్రాన్ని అని స్పష్టంచేసారు. ఆ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయబోం అని సీఎం స్పష్టంచేసారు.



## రద్దీరోడ్డుపై గోవుకు రొట్టెవిసిరిన వ్యక్తికి ఢిల్లీ సిఎం క్లాస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** రాజధాని ఢిల్లీముఖ్యమంత్రి రేఖా గుప్తా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించిన వాహనదారుడికి గౌరవప్రదంగా క్లాస్ తీసుకున్నారు. ఆమె వెళుతున్న మార్గంలో ఒక వ్యక్తి రద్దీగా ఉన్న రోడ్డుపై ఆవుకు ఆహారం విసిరివేయడాన్ని చూసారు. దీనితో వెంటనే కాన్వాయ్ ఆపి ఆ వ్యక్తివద్దకు వెళ్లి మాట్లాడారు. తాను ముఖ్యమంత్రినని పరిచయం చేసుకున్న ఆమె ఇంకోసారి అలాచేయవద్దనిచేతులు జోడించి రిక్వెస్ట్ చేసారు. ఇలాంటి చర్యలవల్ల మూగజీవాలతో పాటు వాహనదారులకూ ప్రమాదమేనని చెప్పారు. ఈ విడియోను ఆమె స్వయంగా తన ఎక్స్‌ఖాతాలో షేర్‌చేసారు. శనివారం ఢిల్లీ వీధుల్లో వెళుతుండగా ఒక వ్యక్తి కారులోనుంచి ఆవుకు రొట్టెముక్క విసరడంచూసా. వెంటనే కారు ఆపి ఆయనవద్దకువెళ్లా. ఇలాంటివిఇంకోసారి చేయెుద్దనిచెప్పా. రొట్టె కేవలం ఆహారం మాత్రమే కాదు.మన సంస్కృతి సాంప్రదాయాలు విశ్వాసాలకు ప్రతీక. ఇలా రద్దీగా ఉన్న రోడ్లపైకి ఆహారాన్ని విసిరివేయడంవల్ల ముప్పు వాటిల్లుతుంది. వాహనదారులు,రోడ్లపైనడిచేవారికికూడాప్రమాదమే. ఆహారాన్ని ఇలా అగౌరవపరచకూడదని, జంతువులకు ఆహారం పెట్టాలనుకుంటే గోశాలల వంటిప్రాంతాలకువెళ్లండి అదే మన విలువలు, బాధ్యతలను చాటిచెబుతుంది. ఢిల్లీ వాసులందరికీ నా అభ్యర్థన ఒక్కటే.రోడ్లపై ఆహారానిన విసరొద్దు. మూగజీవులను ప్రేమించండి. మన సంస్కృతిని గౌరవించండి రహదారి భద్రతను పాటించండి అని సిఎం రేఖాగుప్తా రాసుకొచ్చారు. నగరంలోని హైదర్‌పూర్ ఫ్లై ఓవర్‌పై శనివారం ఈసంఘటన జరిగింది.ఇ సుమారు 15 నిమిషాలపాటు సీఎం తన కాన్వాయ్‌ను నిలిపేసి వాహనదారులతో మాట్లాడారు.

13- 4pg6exHMNWJQE.qxd:13- 4pg6exHMNWJQE.qxd 13/04/25 12:34 AM Page 1



# రైతులకు శాపంగా మారుతున్న సోలార్ ఉత్పత్తి కేంద్రాలు



## ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకుడు వి.రాంభూపాల్

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)** సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా మారనున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా...వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నాడు సదస్సు జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో ఆదానికి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. ఒకవేళ కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. రాజస్థాన్‌లో ఈ రకంగా ఏర్పాటైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపై పరిశీలన జరుపగా ఉష్ణోగ్రతల్లో తేడాలున్నాయని తెలిసిందని వివరించారు. ఇక్కడా అటువంటి వాతావరణ మార్పులొస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పవని తెలిపారు. ఇవి చాలావన్నట్టు పంప్డ్ స్టోరేజీ పద్ధతుల్లో నీటి వసతివున్న చోట ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అతి తక్కువగా నీటి వసి ఉన్న అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతుండటం గమనార్హమన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లను వీటికి వినియోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఇప్పటికే ఏర్పాటైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లభించిన దాఖలాలుల కూడా లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్.ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, , సువర్ణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా గిరిప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శనివారం చైత్రమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను అధికారులు అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

- సింహవాహనంపై ఆదిదంపతులు:

సకల లోకాలనేలే ఆదిదంపతులు శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు సింహవాహనంపై నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. దుష్టసంహారం కోసం శ్రీ అమ్మవారి వాహనమై, సకలమృగాలకు రాజైన సింహవాహన సేవను సాయం సంధ్యాకాలంలో నిర్వహించారు. ముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రత్యేకపూజలనంతరం చూడముచ్చటగా సిద్ధం చేసిన వాహనంపై మంత్రయుక్తంగా వేంచేపు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను రావణవాహనం ప్రారంభమై కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగం చౌక్, మెయిన్‌బజార్ ల మీదుగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో సాగుతుండగా అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

- నేడు పూర్ణాహుతి :

ఏప్రిల్ 13 ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల చైత్రమాస బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అనంతరం ధాన్యకోటోత్సవం, వసంతోత్సవం, అవభృథోత్సవం (పవిత్ర కృష్ణానదిలో), మూకబలి, ధ్వజావరోహణం జరుగుతాయన్నారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లు ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్ళి పవిత్ర కృష్ణానదిలో నదీవిహారం చేస్తారన్నారు.

- పలువురు భక్తుల విరాళాలు :

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎం శ్రీనివాసరావు తమ కుటుంబీకులతో కలిసి రు.1లక్ష 1వెయ్యి, 116లను ను విరాళంగా శనివారం ఆలయాధికారులకు అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన కె విష్ణు వర్ధన దేవి రు1లక్ష విరాళం, హైదరాబాద్‌కు చెందిన వి శ్రీనివాస్ 1లక్ష 1వెయి, 116ల విరాళం అందించారు.

## రాజంపేట నియోజవర్గ నేతలతో సిఎం భేటీ

### జగన్మోహన్ రాజును అభినందించిన చంద్రబాబు



**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవా ర్త** ఉమ్మడి కడప జిల్లా పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రాజంపేట నియోజకవర్గ పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న అనంతరం ఇక్కడే విశ్రాంతి తీసుకున్నారు. ఉదయం టిటిడి అతిథి గృహంలో పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చెమట్టి జగన్మోహన్ రాజు సీఎంను కలిశారు. రాజంపేట నియోజకవర్గం లో పార్టీ పరిస్థితులను వివరించారు. అనంతరం ఈ ఆర్గమని ముఖ్య నాయకులు కలిసి ఎందుకు వేచి ఉన్నారని సీఎం వివరించడంతో ఆయన ఒకే అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, ఎద్దుల విజయసాగర్, రాజంపేట మండల గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు టీ.లక్ష్మీనారాయణ ఇంకా పలువురు నాయకులు కలిశారు. పలు సమస్యలను సీఎంకు వివరించారు. పరిపాలనా పరమైన సమస్యల పరిష్కారానికి అక్కడే ఉన్న కడప కలెక్టర్ శ్రీధర్ కు పరిశీలించాలని ఆదేశించారు.

## అపచారం వెనుక నిర్లక్ష్యమెవరిదీ?

- వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో భద్రత సిబ్బంది లోపం
- భక్తుల నిశిత తనిఖీల్లో డొల్లతనం,పాదరక్షలతో ఆలయ మహద్వారంవద్దకే

### -13మంది భద్రత సిబ్బంది సస్పెన్షన్

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** 'ఎద్దు ఈనిందంటే గాట్లో కట్టేయండి"అనే రీతిలో ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుమల ఆలయంలో భద్రత విభాగం పనితీరు తయారైంది. మూడంచెల్లో అత్యంత జాగ్రత్తతో భక్తులను నిరంతరం నిశితంగా తనిఖీలు చేసి పంపుతున్నామనే భుజాలు ఎగరేసే భద్రత సిబ్బంది అప్పుడప్పుడు నిర్లక్ష్యంగా ఉంటుండటంతో అపచారాలు, పొరబాట్లు జరిగిపోతుంటాయి. ఇప్పటికే పలుమార్లు భక్తులు రకరకాలుగా టిటిడి నిబంధనలు ఉల్లంఘించి ఆలయంలోనికి నిషేధ వస్తువులతో చుట్టేస్తుండటం జరిగిపోతోంది. గత రెండేళ్ళక్రిందట తెలంగాణ భక్తుడు ఏకంగా సెల్‌ఫోన్‌తో ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభం,బంగారువాకిలి, ఆనందనిలయం పూర్తిగా వీడియోతీసి పెద్ద సంచలనం రేకెత్తించిన ఘటన విదితమే. ఆ భక్తుడు చిత్రీకరించిన ఆనందనిలయాన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసేవరకు గానీ గుర్తించలేకపోయారు. మరీ ఏకంగా 2023లో ఆలయం పరిసరాల్లో డ్రోన్ కెమెరా షూటింగ్ కలకలం రేపింది. ఇలా వరుసగా తప్పిదాలు చోటుచేసుకుంటున్నా టిటిడి నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉందా?అనే అనుమానాలు భక్తులు వ్యక్తంచేస్తున్నారు. మూడునెలల క్రిందట ఏకంగా మద్యం సీసాలతో, మాంసాహార భోజనాలతో తిరుమలకు చేరుకుని భుజించడం తెలిసిందే. నెలన్నరక్రిందట ఓ భక్తుడు ఏకంగా సెల్‌ఫోన్‌తో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లో తనిఖీలు దాటుకుని ఆలయంలోపల పడికావలి వరకు రావడం, అక్కడ సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం ,చివరకు మీడియా సమాచారంతో పట్టుకోవడం విదితమే. ఇలా వరుసగా భద్రత లోపాలు తెలుస్తున్నా విమానాశ్రయం తరహా తనిఖీలు చేస్తున్నా తప్పించుకుని రావడంలో నిర్లక్ష్యం ఎవరిదనేది పసిగట్టలేకపోతుండటం అడుగడుగునా చోటుచేసుకున్న నిర్లక్ష్యమేగా తెలుస్తోంది. ఇంకా టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో తిరుపతి,తిరుమలలోనే ఏళ్లతరబడి తిష్టవేసిన సిబ్బంది ఉండటం, హోంగార్డులు సెక్యూరిటీ గార్డులుగా నియమితులై ఇష్టానురీతిలో వ్యవహరిస్తుండటం వీటన్నిటికీ ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. భక్తులు చేతికి ఎలక్ట్రానిక్ గడియారం ధరించి ఉన్నా తీసేసే భద్రత సిబ్బంది తాజాగా ఎంతో పవిత్రమైన శనివారం రోజు మహారాష్ట్రకు చెందిన ముగ్గురు భక్తులు శ్రీవాణి బ్రేక్‌లో ఏకంగా పాదరక్షలు ధరించి వచ్చారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య మృతికి చింతిస్తున్నా..

### - ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్యకన్నుమూశారని తెలిసి చింతించానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు."ఎక్స్" వేదికగాను రామయ్య మరణానికి సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య గారు పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య గారు, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య గారికి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు.

రామయ్య గారు స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడంతోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాము.

వనజీవి రామయ్య గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## నిద్రావస్థలో టిటిడి భద్రత సిబ్బంది

### - కాంగ్రెస్ నేత చిట్టిబాబు

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ భద్రతలో టిటిడి విజిలెన్స్ విభాగం నిద్రావస్థలో ఉందని, అనేక తప్పిదాలు జరిగిపోతున్నాయని తిరుపతి సిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలిపారు. భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సింది పోయి నామమాత్రంగా విధులు నిర్వహిస్తుండటంతో పాదరక్షలతో ఆలయంలోనికి చేరుకునేందుకు భక్తులు రావడం నిదర్శనమన్నారు.పాదరక్షలతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుండి ఆలయ మహద్వారం వరకు వచ్చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుచోట్ల తనిఖీల్లో పాదరక్షలు గుర్తించకపోవడం వెనుక నిర్లక్ష్యం అని మండిపడ్డారు. ఖద్దరు చొక్కాలతో నాయకుల్లా కనిపిస్తే వారివైపు కన్నెత్తికూడా చూడకుండా సిబ్బంది ఉండటం తేటతెల్లమైందన్నారు. పాదరక్షలతో వచ్చిన భక్తులు వారు చేసిన తప్పులుతెలిసేలా తిరిగి వెనక్కు పంపకుండా ఆలయంలోనికి అనుమతించడం దేనికి కారణమన్నారు. తప్పుచేసిన భక్తులకు పవిత్రతకు భంగం కలిగించామనే పశ్చాత్తాపం కలిగించాలన్నారు. ఈ తప్పిదాలకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని చిట్టిబాబు డిమాండ్ చేశారు. భద్రత అధికారులు దారుణంగా విఫలమయ్యారని అన్నారు.

### నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన రచయిత విశ్వమోహన్

**విజయవాడ ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన నిజాయితీ గల రచయిత కొమ్మిరెడ్డి విశ్వమోహన్‌రెడ్డి అని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. జనసాహితి సంస్థ ఆధ్వర్యంలో విశ్వమోహన్‌రెడ్డి రచనలు, జీవిత విశేషాలపై జ్వాలాశిఖ విశ్వమోహన్ పేరున ప్రచురించిన పుస్తకాన్ని జనసాహితి ప్రధాన కార్యదర్శి అరుణ, శివప్రసాద్ ఆవిష్కరించారు.

## విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం నిర్వహణ ప్రైవేటుకు :ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల పొడవైన నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతి వనంను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో జిల్లా యంత్రాంగం నిర్వహించాలని యోచిస్తోంది.త్వరలో దీనిలో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. అంబేద్కర్ స్మృతి వనం అభివృద్ధికి త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నట్లు ఆయన చెప్పారు.అత్యంత పర్యాటక ఆకర్షణీయంగా అంబేద్కర్ స్మృతి వనం రూపొందుతుందన్నారు.ఇప్పటికే పర్యాటకుల నుంచి మంచి స్పందన ఉందన్నారు. ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం, నదీ తీరం, కాలువ గట్లుతో పాటు ఇతర పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా, కృష్ణానదిలో బోట్ హౌస్, తేలియాడే రెస్టారెంట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో వ్యవసాయం, ఉద్యానవన ప్రదర్శనలు, సముద్ర ఆహార ఉత్సవాన్ని నిర్వహిస్తామని శ్రీ లక్ష్మీశ శుక్రవారం మీడియాకు తెలిపారు.

అంబేద్కర్ స్మృతి వనంలో థియేటర్, వాణిజ్య సముదాయం, పుస్తక దుకాణాలు, ఆడిటోరియం, ఫుడ్ కోర్టు మరియు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని లక్ష్మీశ తెలిపారు.

## కాపవరంలో విద్యుత్ షాక్ తో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 12( ప్రభాతవార్త):** రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కాపవరం గ్రామ సమీపంలోఉన్న సూర్య మహాలక్ష్మి రైస్ మిల్లు లో శనివారంఉదయం ధాన్యం లోడ్ చేసే కన్వర్టర్ బెల్ట్ తీసుకెళ్తుండుగా ప్రమాదవశాత్తు 11కేవి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. జాజుల వెంకన్న , ఆకుల నాని , బర్తి సత్యనారాయణ మృతి చెందినట్లు వెల్లడించారు.ఈ విషయం తెలియగానే ఎమ్మెల్యే బలరామకృష్ణ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని తెలియజేస్తూ , మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా ఆ కుటుంబాలకు అన్ని విధాల భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరఫునుంచి మృతుడు కుటుంబానికి ఒక్కొక్కరికి రూ 5లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, అలానే రైస్ మిల్ యాజమాన్యం ద్వారా బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికిరూ 15 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పెద్దల సమక్షంలో నిర్ణయించడం జరిగింది.

## భూమన నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి, ట్రస్ట్ బోర్డు మెంబర్ గా రాజీనామా చేస్తా

### టిటిడి గోశాలపై అసత్య ప్రచారం - మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు



**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)** తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన టి టి డీ గోశాలలో ఆవులు చనిపోయినట్లు వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, గోశాల లో 100 ఆవులు చనిపోయినట్లు టీటీడి మాజీ చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి, ట్రస్ట్ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తానని మడకశిర ఎమ్మెల్యే , టీటీడీ సభ్యుడు ఎమ్మెస్ రాజు సవాల్ విసిరారు. భూమున కరుణాకర్ రెడ్డి గోశాలకు వస్తే ఏ విధంగా గోశాలలో ఆవులు గురించి ఎలాంటి శ్రద్ధ తీసుకునేది, జియో ట్యాగ్ గురించి, జనన మరణ రికార్డుల గురించి తెలియజేస్తామన్నారు. శనివారం అనంతపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక భక్తులు ఉన్న టీటీడీ ని అప్రదిష్ట పాలు చేసే విధంగా భూమన అసత్య ప్రచారం చేశారు అని వెల్లడించారు. వైసీపీ హయాంలో టిటిడి చైర్మన్గా ఉన్న భువన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి హయాంలో కొట్లాది రూపాయల దర్శనం టికెట్లను అమ్ముకున్నారని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆదాయ వనరుగా చేసుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అప్రదర్శన పాలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు, టీటీడీ ట్రస్ట్ చైర్మన్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి భక్తుల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భువన కరుణాకర్ రెడ్డి ప్రస్తుతం టీటీడీ గోశాలపై గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎక్కడో చనిపోయిన గోవులను... టీటీడీ గోశాలలో చనిపోయినట్లు తప్పుడు ప్రచారం చేశారని, ఆ ఫోటోలు చూస్తే అర్థం చేసుకోవచ్చు అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి చూపించిన ఫోటోలు టీటీడీ గోశాలలో ఉన్న గోవులు ఫోటోలు కావు అన్నారు. పరిశుభ్ర వాతవరణంలో టీటీడీ గోశాలలో ఆవులు ఉన్నాయి అని ఆయన వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో ఉన్న ఆవులకు జియో టాగ్ లేవని భూమన కరుణాకర్ రెడ్డి చెబుతున్నాడని,గోవులకు జీయో ట్యాగ్ ఉందో లేదు భుమన వస్తే చూపిస్తాం అన్నారు.మూడు నెలలో 20 నుంచి 25 గోవులు మాత్రమే చనిపోయాయి. వృద్ధాప్యము, అనారోగ్యము, ప్రసవం తదితర కారణాల వల్ల ఆవులు చనిపోయి ఉంటాయని ఆయన తెలిపారు. ఒంటి మిట్ట సీతారాముల కళ్యాణోత్సవాన్ని డైవర్ట్ చేసేందుకే భూమన కరుణాకర్ రెడ్డి ఈ విధంగా ఆరోపణలు చేశారు అని ఎమ్మెస్ రాజు దుయ్యబట్టారు. తిరుమల కొండపై గతంలో భూమన కరుణాకరరెడ్డి అనేక ఆరోపణలు చేశారు అని,భూమనకు వేంకటేశ్వర స్వామి పై భక్తి లేదు అని ఆయన ఆరోపించారు. చిత్తూరు వైసీపీ నాయకులకు ఎర్ర చందనం, టీటీడీ ఆదాయ వనరులుగా గతంలో ఉపయోగించుకున్నారని,టీటీడీ పై వైసిపి నాయకులు నిత్యం కుట్రలు చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

## కూతురును కడతేర్చిన తల్లి అరెస్ట్ : డిఎస్పీ బి.ప్రసాద్

### సిఐ, ఎస్ఐ సహా సిబ్బందికి ఎస్పీ అభినందనలు

**చంద్రగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మాట వినని కుమార్తెకు మరణశిక్ష విధించిన తల్లి ఉదంతం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నరశింగాపురంలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం డిఎస్పీ బేతపూడి ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ రామచంద్రాపురం మండలం, నెత్తకుప్పంకు చెందిన అజయ్, నరశింగాపురం, గాండ్లవీధికి చెందిన చింతగుంట సుజాత పెద్ద కుమార్తె చింతగుంట నిఖిత (16) బాలిక ఇద్దరూ ప్రేమించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చడంతో తల్లి ఫిర్యాదు మేరకు గతంలో నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. అయితే గత కొద్ది రోజుల క్రితం నిందితుడు బెయిల్‌పై విడుదల కావడంతో నిఖిత అతడిని కలుస్తున్నట్లు అనుమానించిన సుజాత తన ఇంట్లో బాలికను కొట్టి, ఊపిరి అందకుండా చేసి హత్య చేసినట్లు తెలిపారు. బాలిక మృతి చెందడంపై గ్రామంలో పలురకాలుగా అనుమానాలు వ్యక్తం కావడంతో విఆర్‌ఓ ఎం.అశోక్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ పర్యవేక్షణలో సిఐ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ అనిత, సిబ్బంది గోపి, పురంధర్, మునిరత్నం, రవిప్రకాష్ (సిసిఎస్) దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బాలిక మృతిపై గత మూడు రోజులుగా దర్యాప్తు తీవ్రతరం కావడంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుసుకున్న నిందితురాలు సుజాత చంద్రగిరికి చెందిన టిడిపి నాయకుడు సక్కుర్ ధనంజయ రెడ్డిని సంప్రదించి తన కుమార్తె అన్యకులస్థుడిని ప్రేమించినట్లు వివరించింది. దీంతో తాను ఎంత వారించినా తన మాట వినకపోవడంతో ఆవేశాన్ని అదుపుచేసుకోలేక తన కుమార్తెను తానే ఊపిరి అందకుండా చేసి చంపేసినట్లు తెలియజేసింది. దీనిపై పోలీసులకు సమాచారం అందజేసి నిందితురాలిని అప్పగించడంతో పూర్తి స్థాయిలో విచారణ జరిపినట్లు తెలిపారు.

తన కుమార్తె మరణాన్ని సహజ మరణంగా చిత్రీకరించేందుకు యత్నించి విఫలమైన సుజాత ఎట్టకేలకు నేరం అంగీకరించి పోలీసులకు లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతానికి ఎన్నికల సంస్కరణలు అవసరం-సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్



**విజయవాడ, చిఏప్రిల్ చి 12, ప్రభాత చివార్త ప్రతినిధి:** దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతానికి ఎన్నికల సంస్కరణలు అవసరమని ప్రముఖ అభ్యుదయ వాది, ఉద్ఘాటించారు. శనివారం విజయవాడలోని సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు చెన్నుపాటి దివాకర్ బాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో "భారతదేశంలో భాగస్వామ్య ప్రజాస్వామ్యం బలోపేతం కోసం ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత" అనే అంశంపై ప్రశాంత్ భూషణ్ ఉపన్యాసించారు. భారత రాజ్యాంగానికి పునాది ప్రజాస్వామ్యమని, కానీ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం మన దేశ రాజ్యాంగ లక్ష్యాల సాధనలో వెనుకబడిందని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు వారిని ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాకుండా వారి వ్యక్తిగత ఆశక్తుల కోసం మాత్రమే పనిచేస్తు చిన్నారని విమర్శించారు. ఎన్నికల్లో పోలయిన ఓట్లలో ఒకరికి 49 శాతం ఓట్లు వచ్చి ఇంకొకరికి 51 శాతం ఓట్లు వస్తే ఆ 49 శాతం ప్రజల ఓట్లు పొందిన వ్యక్తికి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యమూ లేదన్నారు. ధనం, అధికారం అనే చట్రంలో ఇరుక్కొని ఓటేస్తున్నారు.

## సిఎం చంద్రబాబు పేరుపై నకిలీ సిఫారస్ లేఖలు సృష్టించిన కోఆపరేటివ్ ఉద్యోగిపై క్రిమినల్ కేసు నమోదు

**గుత్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** తాను చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చినట్లుగా సిఫారస్ లేఖలను ఉన్నతాధికారులకు అందించి ఓ కో ఆపరేటివ్ ఉద్యోగి రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను బురిడీ కొట్టించి పోలీసుల పాలు అయిన సంఘటన వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు కేంద్రంగా గుత్తి సబ్ డివిజన్‌లో సీనియర్ ఇన్స్పెక్టర్‌గా సి.సతీష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన పరిధిలో గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, తదితర మండలాల్లోని కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, సొసైటీలను ఆయన పర్యవేక్షిస్తారు. ఆయన తన విధులకు గైర్హాజరు అవుతూ లాభాలు వస్తాయంటూ ఉద్యోగులను నమ్మించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన ఆయా శాఖల్లో పలువురు ఉద్యోగులను షేర్ మార్కెట్ పట్ల ఆకర్షితులను చేసి లాభాలు వస్తాయంటూ నమ్మబలికాడు. నమ్మిన పలువురు ఉద్యోగులు లక్షలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టి మోసపోయారు. ఒకవేళ ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి నిరాకరిస్తే, వారిపై జిల్లా అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసేవాడు. విసిగి వేసారి పైన ఉద్యోగులు పలువురు అతనిపై రాష్ట్రస్థాయిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైఎస్‌ఆర్సీపి కుట్ర

### - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వైఎస్ జగన్‌మోహనరెడ్డి డైరెక్షన్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రకు పాల్పడుతోందని, తప్పుడు ప్రచారాలతో టిటిడి గో మరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్యానికి రంగులు అద్దుతున్నారని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. శనివారం జగ్గయ్యపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అదో నల్లరాయి దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామి వారిపై అనేక విమర్శలు, నిందలు వేసిన కరుణాకర్‌రెడ్డిని జగన్‌రెడ్డి టిటిడి చైర్మన్‌గా గతంలో నియమించారని ఆరోపించారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఏనాడైనా జగన్‌రెడ్డి సతీసమేతంగా శ్రీస్వామివారిని దర్శించుకున్నారా, టిటిడి సంప్రదాయాలను పాటించి రిజిష్టర్‌లో సంతకం చేశారా అంటూ ప్రశ్నించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలో సంఘ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నెలలో రు.6200 కోట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల బకాయిలు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా చెల్లించాల్సిన పిఆర్‌సి ఎరియర్స్, డిఏ, ఎస్ఎల్ఎస్, పెన్షనరీ బెనిఫిట్స్ రు.20వేల కోట్లను చెల్లించాలన్నారు. 12వ పిఆర్‌సి కమీషన్ వెంటనే నియమించి ఆర్నెలల్లో నివేదిక తెప్పించి, వేతన సవరణ పూర్తి చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి ఇంటీరియం రిలీఫ్‌ను ఇవ్వాలన్నారు. సంవత్సరంలోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సిపిఎస్ సమస్యపై ఉద్యోగులతో చర్చించి ఓపిఎస్ పునరుద్దరించాలన్నారు. గ్రామవార్డు సచివాలయాలకు జరుగుతున్న రేషనైలేజేషన్ లో గుర్తింపు సంఘాలతో చర్చించి శాశ్వత పరిష్కారం కల్పించాలన్నారు.

## ఇంటర్ ఫలితాలలో తిరుమల విద్యాసంస్థల ప్రభంజనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాలలోరాజమహేంద్రవరంలోని తమ తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. జూనియర్ ఇంటర్ ఎమ్.పి.సి. విభాగంలో 470కి 467 మార్కులు 5 మంది విద్యార్థులు సాధించారని, 464 పైన 650 మంది, 460 పైన 1903 మంది, 450 పైన 3816 మంది సాధించారని మరియు బై.పి. సి. విభాగంలో 440కి 436 మార్కులు 12 మంది విద్యార్థులు సాధించారని, 430 పైన 221 మంది, 400 పైగా మార్కులు 641 మంది సాధించారని ఆయన తెలియజేశారు. సీనియర్ ఇంటర్ ఎమ్.పి.సి. మరియు బై.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను 8మందికి 991 మార్కులు, 82 మంది విద్యార్థులకు 989 మార్కులు పైన, 470 మంది విద్యార్థులకు 985 మార్కులు పైన, 2269 మంది విద్యార్థులకు 970 మార్కులు పైన, 3669 మంది విద్యార్థులకు 950 మార్కులు పైన సాధించారని మరియు 99,30 ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలియజేశారు.

### వైకాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహాకమిటీ ఏర్పాటు
### - మొత్తం 33 మంది సలహా కమిటీ సభ్యులుగా ఉంటారు

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి రాజకీయ సలహామండలి(పొలిటికల్ అడ్వైజరీ కమిటీ)ని పూర్తి స్థాయిలో పునర్వ్యవస్థీకరించింది.పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పీఏసీ కన్వీనరుగా వ్యవమరిస్తారు.పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు.పార్టీ దిగువ పేర్కొన్న నాయకులను పీఏసీ మెంబర్లుగా నియమించడారు.ఆ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.తమ్మినేని సీతారామ్,పీడిక రాజన్నదొర, బెల్లాన చంద్రశేఖర్, గొల్లబాబురావు.ఎంపీ, బూడి ముత్యాలనాయుడు, పిల్లి చంద్రబోస్ ఎంపీ, పినిపే విశ్వరూప్,తోట త్రిమూర్తు ,ఎమ్మెల్సీ, ముద్రగడ పద్మనాభం, పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు), చెరుకువాడ రంగనాధరాజు.కొడాలి వెంకటేశ్వరరావు(నాని),వెల్లంపల్లి శ్రీనివాస్ ఉన్నారు.



విద్యార్థులకు అవార్డులను అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## విద్యతో ఏదైనా సాధించవచ్చు
### కళాశాల స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**చౌటుప్పల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్య సించినట్లైతే ఎంతటి అసాధ్యానైనా సుసాధ్యం చేసి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటు ప్పల్ మండలం దండుమల్కాపురంలోని అశోకా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్నాతకోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీజీడీఎం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఎ.హైందవి(2022), ఎస్.శివానీ(2023), పి.హైమావతి (2024), రికితా నితిస్కులకర్ణి(2024)లు ఎఐడిఎస్ విభాగాల్లో బంగారు పతకాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. లీడర్ అనే పదంతో అబ్యాసం, నీతి, అనుకూలత, దృఢ సంకల్పం, సహానుభూతి, బాధ్యత అనే బావజాలంతో సుందర్ పిచ్చై, ఇంద్రానూయి, నారాయణమూర్తి లాంటి నాయకులను ఈ సందర్భంగా ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల న్నారు. విద్యార్థుల కృషి, గురువుల మద్దతు, కుటుంబ సభ్యుల ప్రేమతో కలిసి సాధించిన విజయమని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సు పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అశోక్, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గులాబి జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష

### 27న బిఆర్ఎస్ రజతోత్సవ సభ
### ఢిల్లీ పార్టీలు రెండు ఒక్కటే
### ఒక్కటి చెప్పులు మోసే పార్టీ.. మరొకటి సంచులు మోసేది

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఢిల్లీ పార్టీలు రెండు ఒక్కటే, అందులో ఒకటి సంచులు మోసే పార్టీ మరొక్కటి చెప్పులు మోసే పార్టీ అని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సంచలన వాఖ్యలు చేశారు. ఆ రెండు పార్టీల వల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందన్నారు.. శనివారం కరీంనగర్ లో ఆయన పర్యటించారు.మొదటగా కరీంనగర్ నగరంలోని బొమ్మకల్లో గల చల్మెడ ఆనందరావు ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గులాబి జెండనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.. అందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.. ఈ సభ తర్వాత అనేక కార్యక్రమాలు రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పార్టీ అధ్యక్షుడినీ ఎన్నిక ఉంటుందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో ఉన్న అన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ప్రతి నియోజక వర్గం నుంచి ఎంపిక చేసిన వంద మందికి శిక్షణ ఇస్తామన్నారు..క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సభ్యత్వాల నమోదు కార్యక్రమం డిజిటల్ పద్ధతిలో ఉంటుందన్నారు... విజయవంతంగా 24 సంవత్సరాలు నుంచి కొనసాగుతున్న పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు. ప్రాంతీయ పార్టీకి మంచి గుర్తింపు వచ్చింది..సభ పర్మిషన్ కోసం అప్లై చేశాము, తప్పకుండా పర్మిషన్ వస్తుందన్నారు.60 లక్షల సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అని తెలిపారు.లక్షలాదిగా సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివస్తారనీ అందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు...

గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో హంగామా చేసిన ఢిల్లి పార్టీలు ఇప్పుడు జట్టు కట్టాయా అని ప్రశ్నించారు.. గతంలో ఉన్న దర్యాప్తు సంస్థలు ఏం అయ్యాయి అని అడిగారు..

ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్,సతీష్ బాబు,పుట్ట మధు, రసమయి బాలకిషన్, రవి శంకర్, జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావు, చల్మెడ కళాశాల చైర్మన్ లక్ష్మీ నరసింహారావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## జైలు నుంచి విడుదలైన హెచ్‌సియు విద్యార్థి నవీన్ ఎర్రం

### స్వాగతం పలికిన విద్యార్థులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కంచ గచ్చిబౌలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకోవడంతో పాటు విద్యార్థులతో కలిసి ఉద్యమించిన కేసులో అరెస్టయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నవీన్ ఎర్రం శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. గత 12 రోజుల పాటు జైలులో ఉన్న నవీన్‌కు ఏప్రిల్ 10వ తేదీన హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శనివారం ఉదయం నవీన్‌ను విడుదల చేశారు. ఈమేరకు జైలు నుంచి విడుదలైన నవీన్‌కు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు స్వాగతం పలికారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నవీన్‌కు స్వాగతం పలికిన అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి యూనివర్సిటీకి వెళ్లిన విద్యార్థులు సాయంత్రం ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించారు. వర్సిటీ ప్రధాన గేటు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని విద్యార్థులు మొదట ప్రకటించినా, రాత్రి వరకు సమావేశం నిర్వహించలేదు. నవీన్ ఎర్రం విడుదలపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు వర్సిటీ భూముల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

శేరిలింగంపల్లి మండల పరిధిలోని కంచె గచిబౌలి సర్వే నెంబరు 25లో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధం కావడం, ఇందులో భాగంగా జెసిబిలతో పనులు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఆందోళన చేపట్టిన విద్యార్థులు ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకున్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ చదువుతున్న నవీన్ ఎర్రం సైతం విద్యార్థుల ఆందోళనలో ముందుండి పాల్గొన్నారు. మార్చి 30వ తేదీన టిజిఐఐసి ఆధ్వర్యంలో కంచ గచ్చిబౌలి భూముల్లో చేపడుతున్న పనులను నవీన్ ఆధ్వర్యంలో అడ్డుకోవడంతో పాటు జెసిబి పనులకు అడ్డుతగిలారు.

ఈ విషయమై గచ్చిబౌలి పోలీసులు నవీన్‌తో పాటు పలువురు విద్యార్థుల మీద కేసు నమోదు చేయడంతో ఇద్దరు విద్యార్థులు జైలుకు వెళ్లారు. మిగిలిన విద్యార్థులు విడుదల కాగా, నవీన్ మాత్రం గత 12 రోజులుగా జైలులోనే ఉన్నాడు. కాగా హైకోర్టు నవీన్‌కు బెయిలు మంజూరు చేస్తూ ఏప్రిల్ 10వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ద్రువపత్రాల పరిశీలన అనంతరం శనివారం తెల్లవారు జామున



వర్సిటీ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నవీన్ ఎర్రం

నవీన్ జైలు నుంచి విడుదలయ్యాడు.

నవీన్ విడుదలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం హర్షం వ్యక్తం చేసింది. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు.

## ఎపి ఇంటర్ ఫలితాల్లో నారాయణ రికార్డ్!
### జూనియర్ ఎంపిసిలో స్టేట్‌ఫస్ట్ మార్క్ సాధించింది ఒక్కరే



**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్-2025 ఫలితాల్లో నారాయణ రికార్డుల మోత మోగిం చింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపుల్లో స్టేట్ టాప్ మార్కులతో అదరగొట్టింది. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకి గాను స్టేట్ ఫస్ట్ మార్క్ 468తో ఒకరు, 467 మార్కులు పైన 8 మంది, 466 మార్కుల పైన 55 మంది సాధించగా 465 మార్కులు ఆపైన 293 మంది, 460 మార్కులు ఆపైన 2761 మందితో ఏ ఇతర విద్యాసంస్థ సాధించలేని అత్యున్నత ఫలితాలు నారాయణ సొంతం చేసుకుంది. అలాగే జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకుగాను నలుగురు విద్యార్థులు 436 మార్కులు, 27 మంది 435 మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు గాను ముగ్గురు విద్యార్థులు 992 మార్కులు, 39 మంది 990 మార్కులు, 93 మంది 989 మార్కులు, 181 మంది 988 మార్కులు, 278 మంది 987 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో టాప్ మార్కు 992 కాగా అన్ని విభాగంలో అత్యధిక మార్కులలో 22 ఫలితాలు నారాయణ విద్యార్థులే సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూరనారాయణ, పి శరణి నారాయణ పేర్కొన్నారు. ఏ విధంగా చూసినా ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇటువంటి ఫలితాలు సాధించలేదని వారు పేర్కొన్నారు.




హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## మల్లికార్జునస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నంద

**కొమురవెల్లి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని హై కోర్టు న్యాయమూర్తి సురేపల్లి నంద శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రంలో ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షులు శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్‌కు చివరి సిఎం రేవంత్‌రెడ్డియే
### తెలంగాణలో ప్రజాదరణ కోల్పోయిన సర్కారు
### చేసింది చెప్పేందుకే గావ్ చలో.. బస్తీ చలో : మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** పదేళ్లుగా కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించేందుకు గావ్ చలో..బస్తీ చలో..అనే కార్యక్రమం చేపట్టామని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 16,31,32వ వార్డులో శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవి ష్కరించి మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతో పథకాలు అమలుచేస్తూ తామే చేస్తున్నట్లు రాష్ట్ర సర్కారు గొప్పలు చెప్పుకుంటుందన్నారు.పేదలకు అందించే రేషన్ బియ్యం, గ్యాస్‌సబ్సిడి, మం దులు ఇలా ప్రతి దాంట్లో కేంద్ర ప్రభుత్వ వాట ఉందన్నారు. దేశాన్ని ప్రపంచానికే ఆదర్శంగా నిలుపడానికి కృషిచేస్తున్న ప్రధాని మోడీకి అండగా నిలువాలన్నారు. రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎం పిలు, 8మంది ఎమ్మెల్యేలే, మరో ముగ్గురు ఎమ్మె ల్సీలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాదరణ పూర్తి కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు చిట్టచివరి సిఎం రేవంత్‌రెడ్డియేనని తెలిపారు.

## ఎపి ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్కులు



**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన ఇంటర్మీడి యేట్-2025 ఫలితాల్లో.... జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 467 మార్కులతో ఇద్దరికి స్టేట్ టాప్ మార్క్, బైపిసిలో 437 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్, సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 992 మార్కులతో ముగ్గురికి స్టేట్ ఫస్ట్ మార్క్, బైపిసిలో 992 మార్కులతో స్టేట్ టాప్ మార్క్ శ్రీచైతన్య విద్యార్థులే. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకుగాను బుక్కె యశ్వంత్ నాయక్ 467 స్టేట్ టాప్ మార్క్, ముద్రు వినుత్న 467 స్టేట్ టాప్ మార్కుతో పాటు 466 మార్కులకు గాను చల్లా లేఖన 437 స్టేట్ ఫస్ట్ మార్క్‌తోపాటు 436 మార్కులు ఆపైన 16 మంది, 435 ఆపైన 109 మంది, 430 ఆపైన 834 మంది, శ్రీచైతన్య విద్యార్థులే. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకుగానూ ఎంపిసిలో కంచన మానస, గంగవరం లహరి, కురందాసు శ్రీజ 992 మార్కులతో ముగ్గురికి స్టేట్ ఫస్ట్ మార్క్ సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో షేక్ తబస్సుమ్ 992 మార్కులతో స్టేట్ టాప్ మార్క్ సాధించింది. సీనియర్ ఇంటర్‌లో 992 మార్కులు ఆపైన నలుగురు, 991 మార్కులు ఆపైన 17 మంది, 990 మార్కులు ఆపైన 45 మంది, 985 మార్కులు ఆపైన 625 మంది, 980 మార్కులు ఆపైన 1800 మంది, సీనియర్ ఇంటర్‌లో 900 మార్కులు ఆపైన 24331 మంది శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు.

ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ.. శ్రీచైతన్య సృష్టించిన పటిష్టమైన ప్రోగ్రాములు, సరైన ప్రణాళిక, అగ్రశ్రేణి ఆధ్యాపకుల శిక్షణతో, ఇంటర్మీడియేట్‌లో సబ్జెక్ట్స్‌పై మా విద్యార్థులకు కాన్సెప్టువలా పట్టు సాధించడంతో రేపు రాబోయే జేఇఇ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్‌లలో అత్యధిక ర్యాంకులు మా విద్యార్థులు సాధిస్తారనే నమ్మకం ఏర్పడిందని అన్నారు. రాబోయే రిజల్స్ అన్నీ శ్రీచైతన్యవే అనే నమ్మకం మాకుందని అన్నారు. అదేవిధంగా 2023వ సంవత్సరం ఐఐటి-జేఇఇ, నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నంబర్ వన్ హ్యాట్రిక్ ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్ బ్రేక్ చేసి తమ సత్తా చాటుకున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, మా విద్యాసంస్థపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను, దోహదపడిన ఆధ్యాపక. అద్యాపకేతర బృందాన్ని, శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ బొప్పన అభినందించారు.



శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో ప్రతిభావంతులకు ఉగాది అవార్డులు ప్రదానం చేస్తున్న మండలి బుద్ధప్రసాద్

## దేశ సేవలో త్యాగాలు చేసిన తెలుగువారికి తగిన గుర్తింపు రాలేదు
### ఎపి శాసనసభ సభ్యుడు మండలి బుద్దప్రసాద్
### వేడుకగా 53 మంది ప్రతిభావంతులకు ఉగాది అవార్డులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** దేశ సేవలో త్యాగాలు చేసిన తెలుగువారికి తగిన గుర్తింపు రాలేదని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు మండలి బుద్దప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. వంశీ ఇంటర్నేషనల్ నిర్వహణలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై భిన్న రంగాలకు చెందిన పన్నెండు దేశాలనుంచి హాజరైన భిన్న రంగాలకు చెందిన ప్రతిభావంతులకు ఉగాది అవార్డ్స్ ప్రదానోత్సవం గొప్ప వేడుక గా నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ రామరాజు నిర్వహణలో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సభ్యుడు మండలి బుధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారు తమ వారి గొప్పతనం గుర్తించరు అన్నారు స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగాలు చేసిన వారు ఎక్కువగా తెలుగువారే నని చెప్పారు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను స్మరించుకునే వారే నేడు లేరని అవేదన వ్యక్తం చేశారు వంశీ సంస్థ విదేశాలలో వున్న మహోన్నతులు ఇన వివిధ రంగాల ప్రముఖులు ఏభై మూడు మందినీ సత్కరించి తెలుగుజాతి ప్రతిష్ఠ చాటారుని పేర్కొన్నారు. విఖ్యాత వైద్యుడు డాక్టర్ కాకర్ల సుబ్బారావు పేరిట కిమ్స్ డైరెక్టర్ బొల్లినేని కృష్ణయ్య ఏర్పరచిన అవార్డు ను ప్రఖ్యాత న్యూరోలజిస్ట్ డాక్టర్ మోహన్ దాసు కు పింగళి వెంకయ్య అవార్డు ను పూర్వ ప్రధాని పి. వి సోదరుడు మనోహర రావు కు, నటుడు చంద్ర మోహన్ అవార్డు ను నటి కవిత తో పాటు ఇతర దేశాల తెలుగు ప్రముఖులకు బహుకరించారు. డాక్టర్ మోహన్ దాస్ తమ స్పందన తెలుపుతూ నిమ్స్ అభివృద్ధిలో కాకర్ల సుబ్బారావు విజన్ మరువలేమన్నారు.వైద్య రంగం లో అయన చేసిన కృషి విశేషం అని కొని యడారు అయన తనకు గురువు మార్గదర్శి అని అయన పేరిట అవార్డ్ అందుకోవటం గర్వంగావుందన్నారు. వేదికపై తెలుగువిశ్వ విద్యా లయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు, దర్శకుడు రేలంగి నరసిం హారావు. బొల్లినేని కృష్ణయ్య తదితరులు పాల్గొనగా వంశీరామరాజు కార్య క్రమం నిర్వహించారు.

# గుంట భూమి కబ్జాచేసినా గులాంగిరి చేస్తా.. లేకపోతే నువ్వుచేస్తావా!?



శనివారం జనగామలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఎమ్మెల్యే కడియం సవాల్
### అనుచిత పోస్టులు పెట్టేవారిని ఎవరినీ వదలను

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పదేపదే పార్టీ ఫిరాయింపులు, భూముల కబ్జాల విషయమై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నాడని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపణలు, విమర్శలను ఈసందర్భంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అంటున్నాడని, ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల విషయం కోర్టులో ఉందని, సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బీఆర్ఎస్‌లో చేరారని ఈవిషయం పల్లాకు తెలియదా అని ప్రశ్నించారు. వేరేపార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అన్నారు. మీకు ఒకచట్టం వేరేవారికి మరొక చట్టమా, పార్టీ ఫిరాంపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి అసలు లేనేలేదన్నారు. కాగా, డాక్టర్ కడియం కావ్యకు బీ-ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారని, ఇది నిజమని నిరుపిస్తే తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా అని సవాల్‌చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిదివందల కోట్లు కాదు కదా ఎనిమిది పైసలు కూడా తేలేదు అంటున్నారని, మళ్లీ మరుసటి రోజే ఇవన్నీ మేము గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడని అంటున్నారని ఇంతకన్నా సిగ్గుచేటు మాటలు ఇంకా ఏమైనా ఉంటాయా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎనిమిదివందలకోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచానని, ఆ పనులకు సంబంధించిన జీవోలు అవి ఎప్పుడు వచ్చాయో తేదీలతో సహా ముందున్నాయన్నారు. దేవునూరు అటవీశాఖ నోటిఫికేషన్‌లో లేని పట్టా భూములను రైతులకు చెందాలని కలెక్టర్‌ను కోరానని తెలిపారు. దీంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కడియం శ్రీహరి అతడి కుటుంబ సభ్యులు దేవునూరు గుట్టలలో రెండువేల ఎకరాలను ఆక్రమించుకున్నాడని, మరొకరోజు బినామీ పేర్లతో యాభై ఎకరాలు పట్టా చేయించుకున్నాడని ఆరోపణలు చేయడం వారి సిగ్గుచేటు తనానికి నిదర్శనం అన్నారు. దీంతో దేవునూరు ఆటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాచేసినా..“ నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా..” లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాం గిరి చేయాలి” అంటూ సవాల్ చేశారు. ఈ సవాల్‌పై ఇంతవరకు కూడా స్పందించలేదని, తెలంగాణ చీము నెత్తురు ఉంటే నా సవాల్‌ను స్వీకరించాలని కడియం అన్నారు. అదీగాక బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్న పల్లా.. ఏదైనా కుక్క కుక్కే కదా అని విమర్శించారు. ఇప్పుడు ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చికుక్కలను తయారు చేశాడని, ఆ పిచ్చికుక్కలతో సోషల్ మీడియాలో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడన్నారు. నా తల్లిపై పోస్టులు పెడుతున్నారని, మీకు తల్లి ఉంది కదా కన్నతల్లిపై కనీసం గౌరవం ఉండాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. తనపై అనుచిత పోస్టులు పెట్టేవారిని ఎవరినీ కూడా వదిలిపెట్టనన్నారు. నేను ఒక్క రూపాయి కాంట్రాక్టు కేసీఆర్ వద్ద తీసుకున్నట్లు నిరూపించాలని, పల్లా నువ్వు అధికారాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నావని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడుదామని, నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తానని, ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నేను నీలాగా హైదరాబాద్‌లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చిపోను అని, ఇప్పటికైనా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవని నిన్ను వదిలేస్తానని కడియం దుయ్యబట్టారు. సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన భారత్ పోరు

## బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ధ్రువ్-తనీషా జోడీ పరాజయం




**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత్ పోరాటం ముగిసింది. మిక్స్డ్ డబుల్స్ విభాగంలో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట పరాజయం పాలవడంతో భారత్ ప్రయాణానికి తెరపడింది. దీంతో భారత టైటిల్ ఆశలు మోస్తున్న ఈ మిక్స్‌డ్ డబుల్స్ ద్వయం పోరాటం క్వార్టర్స్‌లోనే పతకం లేకుండానే భారత షట్లర్లు ఇంటిదారిపట్టారు. చైనాలో జరిగిన క్వార్టర్స్ పోరులో కపిల క్రాస్టో జోడీ 20-22, 13-21తో ఐదో సీడ్, హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మన్-సె యింగ్ సుయెట్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది. తొలి గేమ్‌లో పోరాడి ఓడిన భారత జంట, రెండో గేమ్‌లో చేతులెత్తేసి ప్రత్యర్థులకు పోటీ కూడా ఇవ్వలేక మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఇక పీవీ సింధు, లక్ష్య సేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ వంటి స్టార్ ప్లేయర్లు ఓటమి పాలై ఇప్పటికే ఇంటిదారిపట్టారు. ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్ తరపున 2023లో చివరిసారిగా రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మెన్స్ డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. కాగా, ఈ టోర్నీ చరిత్రలో భారత్ రెండు స్వర్ణాలు సహా 16 కాంస్య పతకాలతో మొత్తం 18 మెడల్స్ సాధించింది.

# దుమ్మురేపిన అల్కరాజ్

## మాంటే కార్లో మాస్టర్స్ సెమీస్ బెర్తు ఖరారు



**న్యూఢిల్లీ:** మాంటే కార్లో మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లో కార్లోస్ అల్కరాజ్ దుమ్మురేపుతున్నాడు. టాప్ గేర్‌లో ఆడుతున్న ఈ యువకెరటం అలవోకగా పురుషుల సింగిల్స్ సెమీస్ ఫైనల్లో అడుగుపెట్టాడు. మొనాకో వేదికగా క్లే కోర్టులో జరిగిన క్వార్టర్స్‌లో అల్కరాజ్ ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ ఫిల్స్‌ను చిత్తుగా ఓడించాడు. తొలి సెట్ కోల్పోయినా ఆ తర్వాత పుంజుకొన్న ఈ టాప్ సీడ్ ప్లేయర్ 46, 75, 63తో ప్రత్యర్థిని మట్టికరిపించాడు. ఆరంభంలో వెనకబడినా.. ఆత్మవిశ్వాంసతో ఆడి మ్యాచ్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉందని చెప్పాడీ స్పెయిన్ కుర్రాడు. సెమీస్‌లో తమ దేశానికే చెందిన అతడు అలెజండ్రో డేవిడొవిచ్‌తో తలపడనున్నాడు. 'నేను ఆత్మవిశ్వాసంతో ఉండాలని అనుకున్నా. ప్రత్యర్థి దూకుడుగా ఆడుతుండగా నా వంతు కోసం వేచి చూశాను. ఫిల్స్ కొన్ని తప్పిదాలు చేయడం నాకు కలిసొచ్చింది. వాటిని నేను వీలైనన్ని పాయింట్లుగా మలచుకోవాలనున్నాను. సెకండ్ సెట్‌లో బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నా. మూడో సెట్‌లోనూన అదే జోరు కొనసాగించి సెమీస్ బెర్తు ఖాయం చేసుకున్నాను' అని మ్యాచ్ అనంతరం కార్లోస్ తెలిపాడు.

### మహిళల వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్‌లో..

# అదరగొట్టిన వెస్టిండీస్

## ఐర్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో వెస్టిండీస్ తొలి విజయం నమోదు చేసింది. లాహోర్‌లో జరిగిన ఈ పోరులో విండీస్ 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తు చేసింది. మొదటి మ్యాచ్‌లో స్కాట్లాండ్ చేతిలో ఓడిన వెస్టిండీస్ రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై గెలుపు సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 33 ఓవర్లకు కుదించగా, మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు 6 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ హేలీ మాథ్యూస్ 18 బంతుల్లో 23 పరుగులు, 5 ఫోర్లు చేసి జట్టుకు మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, చినెల్లి హెన్రీ 36 బంతుల్లో 46 పరుగులు, 2 ఫోర్లు ఒక సిక్స్, స్టెఫానీ టేలర్ 56 బంతుల్లో 46 పరుగులు, 5 ఫోర్లు, జైదా జేమ్స్ 36 పరుగులతో రాణించారు. ఐర్లాండ్ బౌలర్లఓ జేన్ మాగుర్ 3 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 32.2 ఓవర్లలో 175 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ అమీ హంటర్ 46బంతుల్లో 48 పరుగులు, 8 ఫోర్లతో ధాటిగా ఆడగా, మిగిలిన వాళ్లు పెద్దగా రన్స్ చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో వీరోచిత శతకంతో పాటు, బౌలింగ్‌లో 4 వికెట్లుతో విజృంభించినా జట్టును గెలిపించుకోలేకపోయిన హేలీ మాథ్యూస్, తాజా పోరులోనూ 4 వికెట్లతో సత్తా చాటింది. ఇతర విండీస్ బౌలర్లలో ఆలియా, కరిష్మా చెరో 2 వికెట్లు తీశారు. తదుపరి మ్యాచ్‌లో వెస్టిండీస్ ఈ నెల 14న ఆతిథ్య పాకిస్థాన్‌తో పోటీ తలపడనుంది.



### ప్రపంచకప్ ఆర్చరీలో..

### జ్యోతి-రిషబ్ జోడీ

# ఫైనల్‌కు..

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్1లో భారత ఆర్చర్లు సత్తా చాటుతున్నారు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన మహిళల కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో వెన్నం జ్యోతి సురేఖ, రిషభ్ యాదవ్ జోడీ 159-155తో ఎల్లిసన్, జెవ్సినిక్ (స్లోవేనియా)ను ఓడించి ఫైనల్ చేరింది. తొలి రౌండ్‌లో స్పెయిన్‌ను క్వార్టర్స్‌లో డెన్మార్క్‌ను చిత్తుచేసి ఫైనల్ చేరిన భారత జట్టు, టైటిల్ పోరులో చైనీస్ తైపీతో తలపడనుంది. కానీ రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ క్వార్టర్స్‌లో అన్షిక ధీరజ్ ద్వయం 26తో ఎలియాపాబ్లో (స్పెయిన్) చేతిలో ఓడింది. ఇక పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో బొమ్మదేవర ధీరజ్‌తో కూడిన భారత్ జట్టు స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది. పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్ సెమీ ఫైనల్లో ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, అతాను దాస్‌లతో కూడిన భారత్ జట్టు 6-2 (54-54, 55-54,56-56, 56-53) సెట్ పాయింట్ల తేడాతే పాబ్లో అచా, ఆండ్రెస్ టెమినో, జేవియర్ మెరీడాలతో కూడిన స్పెయిన్ జట్టును ఓడించింది. ఈ నెల 13న జరిగే ఫైనల్లో చైనా జట్టుతో భారత్ తలపడనుంది.

### టీమిండియాలో ప్లేస్ కోసం..

# అన్‌క్యాప్డ్ ప్లేయర్ల బిగ్‌ఫైట్




## ఖర్చీఫ్ వేసిన ఐదుగురు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 ప్రస్తుతం ఉత్కంఠగా సాగుతోంది. ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. కొన్ని జట్లు ప్లే ఆఫ్స్ కోసం తమ సత్తా చాటుతున్నాయి. మరికొన్ని జట్లు చెత్త ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో చివర్లో నిలిచాయి. ఈ ఐపీఎల్‌లో కొంతమంది యువ ఆటగాళ్లు అద్భుతమైన ఆటతో సత్తా చాటుతున్నారు. మరోపక్క ఈ ఐపీఎల్ తర్వాత, టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. అదే సమయంలో, సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీ20 టీం ఇండియా దృష్టి 2026లో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌పై ఉండనుంది. దీని కోసం సెలెక్టర్లు చాలా మంది ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుత ఐపీఎల్‌లో ఆడుతున్న పలువురు ప్లేయర్లు భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు పోటీపడుతున్నారు. ఈ లిస్టులో టాప్ 5 ప్లేయర్ల మధ్య పోటీ నెలకొంది. ఈ జాబితాలో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడే ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా పేరు కూడా ఉంది. వైభవ్ ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు వికెట్లు పడగొట్టగా, గత సీజన్‌లో అతను 10 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో అరోరా పేరు కూడా ముందుంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడే విప్రజ్ నిగమ్ తన బౌలింగ్, బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. తన ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లోనే విప్రజ్ లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 39 పరుగుల ఇన్నింగ్స్‌తో విజయం సాధించాడు. ఒక వికెట్ కూడా తీసుకున్నాడు.

ఆ తర్వాత మూడవ మ్యాచ్‌లో కూడా అతను రెండు వికెట్లు పడగొట్టాడు. లెగ్ బ్రేక్ బౌలర్ మాత్రమే కాదండోయ్. తుఫాన్ బ్యాటింగ్ చేసే సత్తా విప్రరాజ్‌కు ఉంది. దీంతో భవిష్యత్తులో టీం ఇండియాలో కూడా స్థానం సంపాదించుకోవడంపై దృష్టిసారించాడు. ఇక ముంబై ఇండియన్స్ తరపున తన ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లో ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్ నాలుగు వికెట్లు పడగొట్టి అద్భుతాలు చేశాడు.

అశ్విని ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు పడగొట్టాడు. అతను కూడా ఈ సీజన్‌లో సందడి చేయడం ద్వారా టీమ్ ఇండియాలో తనదైన ముద్ర వేయగలడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నుంచి ఆడుతున్న మిస్టరీ స్పిన్నర్ దిగ్వేష్ రాఠి తన బౌలింగ్ తో అందరినీ ఆకట్టుకున్నాడు. దిగ్వి ఐదు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కూడా ఎనిమిది కంటే తక్కువగా ఉంది. ఇక టీమ్ ఇండియాలో చోటు సంపాదించడానికి, పంజాబ్ కింగ్స్ తరపున ఆడే తుఫాను ఓపెనర్ ప్రియాంష్ ఆర్య పేరు కూడా చర్చలోకి వచ్చింది. చెన్నైపై ప్రియాంష్ 39 బంతుల్లో సెంచరీ సాధించాడు. 42 బంతుల్లో ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో 103 పరుగులు చేశాడు. దీనివల్ల ఈ ఆటగాడిని భవిష్యత్తులో టీం ఇండియాలో ప్లేస్ కోసం పోటీపడుతున్నాడు.

# భారీగా పెరిగిన ఇళ్ల సేల్స్

**ముంబై, ఏప్రిల్ 12:** గతంలో ఇల్లు కొనాలంటే బడ్జెట్‌ను ప్రధానంగా పరిగణలోకి తీసుకునే వారు. కానీ ఇప్పుడు ఎంత ఖరీదైన ఇళ్లయితే అంత గొప్ప. కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగానే డెవలపర్లు కూడా ప్రీమియం, అల్ట్రా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నారు. ఏటేటా అందుబాటు గృహాల విక్రయాలు తగ్గుతే, అల్ట్రా లగ్జరీ ఇళ్ల అమ్మకాలు పెరుగుతుండడమే ఇందుకు ఉదాహరణ. ఏటేటా రూ.50 లక్షలలోపు ధర ఉండే అఫర్డబుల్ గృహాల విక్రయాలు తగ్గుతున్నాయి. వీటి స్థానంలో రూ.50 కోట్ల కంటే ఎక్కువ ధర ఉండే అల్ట్రా లగ్జరీ యూనిట్ల అమ్మకాలు శరవేగంగా పెరుగుతున్నాయి. 2025 జనవరి-మార్చి తొలి త్రైమాసికంలో అమ్ముడైన ఇళ్లలో అందుబాటు గృహాలు 21,010గా ఉన్నాయి కానీ, గతేడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే ఈ విభాగంలో సేల్స్ 9శాతం మేర తగ్గాయి. అదే 2025 మొదటి త్రైమాసికంలో 169 అల్ట్రా లగ్జరీ యూనిట్లు అమ్ముడుపోగా, గతేడాది గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే ఏకంగా 483 శాతం వృద్ధి నమోదైంది. అలాగే రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర ఉండే ఇళ్లు 26,832 సేల్ కాగా, 2024 తొలి త్రైమాసికంతో పోలిస్తే 6శాతం తక్కువ. ఇక రూ.కోటి నుంచి రూ.2 కోట్ల ధర ఉండే యూనిట్లు 2శాతం వృద్ధిరేటుతో 22,230 అమ్ముడు పోయాయి. రూ.2-5 కోట్ల ధర ఉండే ఇళ్లు 28శాతం వృద్ధితో 13,735 సేల్ అయ్యాయి. అలాగే రూ.5-10 కోట్లు ధర ఉండే గృహాలు 82శాతం పెరుగుదలతో 3,448 సేల్ అయ్యాయి.



రూ.10-20 కోట్లు ఖరీదు చేసే యూనిట్లు 114 శాతం వృద్ధి రేటుతో 658 అమ్ముడయ్యాయి. అలాగే రూ.20-50 కోట్ల ధర ఉండే ప్రీమియం ఇళ్లు 124 శాతం వృద్ధితో 92 యూనిట్లు అమ్ముడు పోయాయి.

# వాణిజ్యం

# బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ కన్నుమూత

**ముంబై, ఏప్రిల్ 12:** బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ మాధుర్ బజాజ్ (73)మృతి చెందారు. వృద్ధాప్య కారణాల వల్ల అస్వస్థతతో ఇటీవల దక్షిణ ముంబైలో ఉన్న బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేరారు. చికిత్స పొందుతుండగానే శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కారణంగా గతేడాది జనవరిలో బజాజ్ ఆటో వైస్ చైర్మన్ పదవికి మాధుర్ రాజీనామా చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పారిశ్రామికవేత్త, రాజ కీయ నాయకుడు జమ్నాలాల్ బజాజ్ మనవడు మాధుర్ బజాజ్. విదేశాల్లోనవిద్యనభ్యసిం చిన ఆయన గ్రూప్‌లోని పలు కంపెనీలకు డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్‌తో పాటు సిఐఐ, ఇతర పారిశ్రామిక సంస్థలకు అధ్యక్షుడిగా పనిచేశారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తంచేశారు. సంస్థను ఉన్నత శిఖ రాలకు తీసుకెళ్లడం తో పాటు భారత వృద్ధిలో భాగస్వామ్యం అయ్యారంటూ బజాజ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ స్నేహితుడు కన్నుమూశారని విచారం వ్యక్తం చేస్తూ భారత్ ఫోర్జ్ సిఎండి బాబా కళ్యాణి సంతాపం తెలిపారు.



కాన్ఫెడ రేషన్ ఆఫన ఇండియన్ ఇండస్ట్రీ చైర్మన్‌గా, చాంబర్ ఆఫ్ మరాఠ్వాడా ఇండస్ట్రీస్ అండ్ అగ్రికల్చర్ అధ్యక్షుడిగా, సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్‌నసతో భాగస్వామిగా ఆయన ఎంతో సేవలందించారని బాబా కళ్యాణి తెలిపారు.

# 'జిఎం' నుంచి 200 మందికి ఉద్వాసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** ఈ సంవత్సరంలో కూడా ఉద్యోగులను బయటకు పంపడం సర్వ సాధారణం అయిపోయింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలు కూడా లెక్కలకు మించిన ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి అమెరికన్ ఆటోమొబైల్ కంపెనీ జనరల్ మోటార్స్ (జిఎం) చేరింది. జనరల్ మోటార్స్ కంపెనీ ఆల్ ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీ జీరో ప్లాంట్ నుంచి 200 మంది ఉద్యోగులను తాత్కాలి కంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే వీరిని మళ్లీ ఎప్పుడు ఉద్యోగాల్లోకి తీసుకుంటారు అనే విషయాన్ని సంస్థ వెల్లడించలేదు. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తి సర్దుబాటులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఉద్యోగుల తొలగింపుకు, టారిఫ్‌ల ప్రభావం కాదని సంస్థ స్పష్టం చేసింది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, ఫ్యాక్టరీ జీరోలో దాదాపు 4,500 మంది ఉద్యోగులు ఉన్నాయి. ఈ యూనిట్‌లో సంస్థ హై ప్రొఫైల్ ఎలక్ట్రిక్ వాహనాల మోడళ్లను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో చేవ్రొలెట్ సిల్వరాడో, జిఎంసి సియెర్రా ఎలక్ట్రిక్ వాహనాలు, హమ్మర్ ఎలక్ట్రిక్ వాహనాలు పికప్ వంటి వాటితో పాటురాబోయేకాడిలాక్ ఎస్కలేడ్ఐక్యూ ఉన్నాయి.




# ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్ల ఆదాయాలు భేష్

**ముంబై, ఏప్రిల్ 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానాశ్రయాల ఆపరేటర్ల ఆదాయాలు 18-20 శాతం మేర వృద్ధి చెందనున్నాయి. ప్యాసింజర్ల ట్రాఫిక్ పెరుగుతుండడం, టారిఫ్‌ల పెంపుతో పాటు ఏరోనాటికల్‌యేతర ఆదాయాలు మెరుగుపడుతుండడం తదితర అంశాలు ఇందుకు దోహదపడనున్నాయి. రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీనిప్రకారం, గత ఆర్థిక సంవత్సరం నమోదైన 10శాతం వృద్ధిని బట్టి చూస్తే, ఈ ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ల ట్రాఫిక్ సుమారు 7-9 శాతం పెరిగి 44కోట్లకు చేరనుంది. గత ఆర్థిక సంవత్సరం ఈ సంఖ్య 41.2-41.5 కోట్ల స్థాయిలో నమోదైంది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) నిర్వహణలో ఉన్నవి, అలాగే పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) మోడల్ కింద నిర్వహించే ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు సహా వివిధ విమానాశ్రయాల శాంపిల్ సెట్ ఆధారంగా ఇంట్రా ఈ నివేదికను రూపొందించింది. కొత్తగా భోగాపురం, పరందూర్, నవీ ముంబై, జేవర్ వంటి విమానాశ్రయాలు వస్తుండడంతో రాబోయే 4-5 యేళ్లలో రూ.లక్ష కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొత్త ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడడం, అంతర్జా తీయంగా టూరిజం పుంజుకోవడం లాంటి అంశాల దన్నుతో దేశీయ రూట్లలో ప్రయాణించే ప్యాసింజర్ల రద్దీని మించి ఇంటర్నేషనల్ ట్రాఫిక్ ఉంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే ధోరణి కొనసాగవచ్చు. అంతర్జాతీయ ట్రాఫిక్ 7-11శాతం, దేశీయ ట్రాఫిక్ 6-8శాతం పెరగొచ్చని కూడా ఇక్రా తెలిపింది.



# ఎలక్ట్రిక్ స్కూటర్ ఏథర్‌లో సాంకేతిక లోపాలు..

**ముంబై, ఏప్రిల్ 12:** ఏథర్ ఎనర్జీ ఈవీ కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఏథర్ రిజ్టా. ఈ స్కూటర్ విలక్షణమైన డిజైన్ పట్టణ వినియోగదారులను ఆకర్షించడంతో అమ్మకాల్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ స్కూటర్‌ను వాడిన వినియోగదారులు పనితీరు, నిర్మాణ నాణ్యతకు సంబంధించిన అనేక లోపాలను వెల్లడిస్తున్నారు. ఈ స్కూటర్ నిజంగా బ్రాండ్ నిర్దేశించిన అంచనాలను అందుకుంటుందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ స్కూటర్ 2.9 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఓసారి ఛార్జీ చేస్తే దాదాపు 90కి.మీ మైలేజ్ అందిస్తుందని ఏథర్ చెబుతున్నప్పటికీ చాలా మంది వినియోగదారులు రోజువారీ వినియోగంలో 60కి.మీ.లు మాత్రమే పొందుతున్నట్లు నివేదిస్తున్నారు. అలాగే ఈ స్కూటర్‌లో ప్రధాన సమస్య బెల్ట్ డ్రైవ్ శబ్దం. దాదాపు నిశ్శబ్దంగా పనిచేసే ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్ల మాదిరిగా కాకుండా రిజ్టాకు సంబంధించిన బెల్ట్ డ్రివెన్ మెకానిజం ముఖ్యంగా అధిక వేగంతో గుర్తించదగిన హమ్‌ను విడుదల చేస్తుంది. అలాగే ఏథర్ రిజ్టా స్కూటర్ రైడ్ కంఫర్ట్, సస్పెన్షన్‌విమర్శలను కూడా ఎదుర్కొంటుంది. రిజ్టా సాఫీగా ఉన్న రోడ్లపై తగినంతగా పని చేస్తుండగా, గుంతలు, స్పీడ్ బ్రేకర్ల సస్పెన్షన్ ఇబ్బంది పడుతుందని రైడర్లు చెబుతున్నారు. డిజైన్ పరంగా ఈ స్కూటర్ హెడ్‌లైట్ పొజిషనింగ్‌పై ప్రతికూల అభిప్రాయాన్ని తెలుపుతున్నారు. హెడ్‌ల్యాంప్ హ్యాండిల్‌బార్‌పై కాకుండా బాడీపై అమర్చబడినందున రాత్రి సమయంలో మలుపుల సమయంలో రైడర్లకు అసౌకర్యంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అదనపు ఫిర్యాదుల కోసం హ్యాండిల్ బార్ దృఢత్వం, ఎర్గోనామిక్స్ ఉన్నాయి. కొంతమంది వినియోగదారులు పొడిగించిన రైడ్‌ల సమయంలో భుజం అసౌకర్యాన్ని నివేదిస్తున్నారు. కొంతమంది రైడర్లు డాష్‌బోర్డ్ స్క్రీన్ ఫ్రీజింగ్ లేదా రైడ్ మధ్యలో పునఃప్రారంభించడం వంటి సాఫ్ట్‌వేర్ లోపాలను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ఉన్నప్పటికీ ఏథర్ రిజ్టాను స్మార్ట్ ఫీచర్లు, విశాలమైన సీటింగ్‌తో నిండిన కుటుంబస్నేహపూర్వక 'ఇవి'గా మార్కెట్ చేస్తూనే ఉంది. అయితే ఈ నివేదికలు సత్వర అప్‌డేట్‌లు ఇస్తే అమ్మకాల్లో రికార్డు సృష్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు.



# యుపిఐ సేవల్లో అంతరాయం

**ముంబై, ఏప్రిల్ 12:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐలో మరోసారి అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఈ సేవలకు ఆటంకం ఏర్పడింది. ఎవరికైనా చెల్లింపులు చేస్తుంటే జరగడం లేదంటూ సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది పోస్టులు పెడుతున్నారు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి దాదాపు వెయ్యి మందికి పైగా యూపీఐ సేవల్లో అంతరాయం గురించి ఫిర్యాదు చేశారు. శనివారం ఒక్కరోజే కాదు.. యూపీఐ సేవల్లో ఇటీవల తరచూ ఈ అవాంతరం ఎదురవుతోంది. దీనికి కారణమేంటన్నది తెలియరాలేదు. మార్చి 26న ఇదే పరిస్థితి నెలకొనగా, సాంకేతిక కారణంతో ఈ పరిస్థితి తలెత్తిందని ఎన్‌పీసీఐ అప్పట్లో వివరణ ఇచ్చింది. ఏప్రిల్ 2న కూడా యూపీఐ చెల్లింపులు కొంతసేపు నిలిచి పోయాయి. రోజుల వ్యవధిలో తాజాగా మరోసారి ఈ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సేవల్లో ఆటంకం ఏర్పడింది. దీనిపై ఎన్‌పీసీఐ అధికారికంగా స్పందించ లేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14